# బైబిలు అధ్యయన విధానము

***1 పేతురు 2:1-3:*** *"ప్రభువు దయాళుడని మీరు రుచిచూచియున్న యెడల సమస్తమైన దుష్టత్వమును, సమస్తమైన కపటమును, వేషధారణను, అసూయను, సమస్త దూషణ మాటలను మాని, క్రొత్తగా జన్మించిన శిశువును పోలినవారై నిర్మలమైన వాక్యమను పాలవలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము ఆ పాలను అపేక్షించుడి"*

**రెవ. డా॥ జెర్రీ స్మోయర్**

© 2016

***తెలుగు అనువాదము: రెవ. డా. దేవ కుమార్ సర్వేపల్లి***

ప్రచురణ - 2016
5000 ప్రతులు
© సర్వ హక్కులు రచయితవే

**వెల : రూ॥లు 65/-**

ప్రతులకు సంప్రదించండి :
**బేతేలు ప్రేయర్ ఫెలోషిప్**
ఇ.నెం. 8-2-293/129
రోడ్ నెం. 14, వెంకటేశ్వర నగర్, బంజారాహిల్స్
హైదరాబాద్-500 034.
తెలంగాణ, ఇండియా
ఫోన్ : 9866543468

ముద్రణ
స్మార్ట్ డిజిటల్ గ్రాఫిక్స్
హైదరాబాద్, తెలంగాణ, ఇండియా

# విషయ సూచిక

పేజీ సంఖ్య

పరిచయం - 5

పీఠిక - 6

బైబిలు అధ్యయన సారాంశం - 7

బైబిలు అధ్యయనం - పరిచయం 11

బైబిల్ దేవుని వాక్యం అని మనకు ఎలాగు తెలుసు? - 15

బైబిల్‌ను నేర్చుకొనుటలో ప్రాధాన్యత - 24

బైబిలు అధ్యయనానికి మూడు మెట్లు - 27

**మొదటి మెట్టు - పరిశీలన** - 29

1. ప్రార్థన - 29
2. మొత్తాన్ని పరిశీలనగా చూడుము - 31
3. ప్రశ్నలను వ్రాసుకొనుము - 33
4. భాగాలను చూడుము - 37
5. వివరాలను చూడుము - 39

**రెండవ మెట్టు - వివరణ** 43

1. నీ పనిని వ్యవస్థీకృతం చేయుము, భద్రపరచుకొనుము 44

2. సందర్భోచితంగా సమస్తాన్ని ఉంచుము 45

ఎ) లేఖన భాగం సందర్భం 46

బి) భౌగోళిక సందర్భం 48

సి) చారిత్రక సందర్భం 50

డి) సాంస్కృతిక సందర్భం 51

3) ముఖ్య తలంపు 52

4) వాఙ్మయం యొక్క రకాలు 54

ఎ) చరిత్ర 55

బి) బోధ 58
సి) పద్యకావ్యం 58
డి) ఉపమానాలు 63
ఈ) ప్రవచనం 65
ఎఫ్) సామెతలు 66


5. వివరణ యొక్క ప్రాథమిక సూత్రాలు 68
ఎ) నిర్మాణం, వ్యాకరణం 68
బి) సాధారణ అక్షరార్థ వివరణ 71
1) ఇంగిత జ్ఞానాన్ని వాడుట 71
2) మాటలను సాధారణఅర్థంతో చూడాలి 73
3) సందర్భాన్ని బట్టి అర్థాన్ని గ్రహించుట 73
సి) వాక్యాలంకారం 75
డి) సాదృశ్యాలు 78
ఈ) అంకెలు (సంఖ్యలు) 87

6. ఇతర వనరులు 92

7. లోతైన అధ్యయనాలు 93
ఎ) పద అధ్యయనం 93
బి) శీర్షిక అధ్యయనం 99
సి) పాత్రల అధ్యయనం 100

**3వ మెట్టు - అన్వయము** 102
1) మంచి అన్వయాలను అభివృద్ధి చేసుకొనుట 104
2) అన్వయపు రకాలు 106
3) విధేయత చూపుటకే నేర్చుకొనుట 107
4) వాక్యాన్ని కంఠస్థం చేయుట 108

ముగింపు 110



# పరిచయం

ప్రభువునదు ప్రియ సహోదరులారా, మన ప్రభువైన యేసుక్రీస్తు నామంలో మీకు శుభములు తెలియజేస్తున్నాను. ఇంత వరకు రెవ. డా. జెర్రీ స్మోయర్‌గారు ఎన్నో గ్రంథాలను వ్రాసారు. కాపరుల ఆధ్యాత్మిక అవసరాలను మాత్రమేగాక సామాన్య విశ్వాసికి కూడా ఎంతో ఉపయోగపడే ఆచరణీయమైన వారి ఆధ్యాత్మిక గ్రంథాలను ఇంతకు ముందు మేము ప్రచురించిన విషయం తెలుగు క్రైస్తవ లోకానికి విధితమే!

దేవుని వాక్యాన్ని ఏ విధంగా అధ్యయనం చేయాలో తెలియజెప్పే గ్రంథం **"బైబిలు అధ్యయన విధానము"** ఇందులో మూడు ముఖ్యమైన విషయాలను అనగా, పరిశీలన,వివరణ మరియు అన్వయంలను ఎంతో చక్కగా వివరించారు. అనుదిన బైబిలు పఠనానికి ఈ పద్ధతి ఎంతో ఉ పయోగ పడుతుందనే ఉద్దేశంతోను, క్రీస్తు సారూప్యంలోనికి మార్చబడే లక్ష్యంతో ఈ గ్రంథాన్ని తెలుగులోకి అనువదించి ముద్రించడం జరిగింది. ఇప్పుడిది మీకు అందుబాటులో ఉంది గనుక బైబిలు పఠనాన్ని బైబిలు అధ్యనంగా చేయుటకు ఇది సువర్ణవకాశము. దేవుడు రచయితను, పాఠకులను, శ్రోతలను దీవించి ఆశీర్వదించును గాక!

**రెవ. పోలిశెట్టి కరుణాకర్ మోసెస్**

***సంఘ కాపరి, బేతేల్ ప్రార్థన సహవాసం,***

***బంజారాహిల్స్, హైదరాబాద్***



# పీఠిక

రెవ.డా. జెర్రీస్మోయర్ గారు అలుపెరగని దైవ సేవకుడు, భళా నమ్మకమైన క్రీస్తు దాసుడు. తెలుగు క్రైస్తవ లోకానికి ఆయన అందిస్తున్న అమూల్యమైన కానుక దేవుని వాక్యాన్ని ఏ విధంగా అధ్యయనం చేయాలో వివరించే అతి శ్రేష్ఠమైన గ్రంథం **"బైబిలు అధ్యయన విధానం"**

పరిశుద్ధ గ్రంథమైన బైబిలును కేవలం చదివితే మనకు జ్ఞానము దొరుకుతుంది గాని అధ్యయనం చేస్తే ఆ లేఖన భాగంలో నిక్షిప్తమైవున్న జీవార్థాన్ని మనం గ్రహించగలం. బైబిలు ఈ విధంగా బోధిస్తుంది – "జ్ఞానమునకు చెవియొగ్గి హృదయపూర్వకముగా వివేచననభ్యసించిన యెడల, తెలివికై మొఱ్ఱపెట్టిన యెడల, వివేచనకై మనవి చేసిన యెడల, వెండిని వెదికినట్లు దానిని వెదకినయెడల దాచబడిన ధనమును వెదికినట్లు దానిని వెదకిన యెడల యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట యెట్టిదో నీవు గ్రహించెదవు, దేవుని గూర్చిన విజ్ఞానము నీకు లభించును" (సామెతలు 2:2–5).

మన శారీరక ఆరోగ్యం, పుష్ఠికోసం ఆహారాన్ని నమిలి మ్రింగితే ఏ విధంగా మనకు మేలు కలుగుతుందో అదే విధంగా ఆధ్యాత్మిక ఆరోగ్యం, పుష్ఠికోసం దేవుని వాక్యాన్ని అధ్యయనం చేయుట ఆవశ్యకం అనే సత్యాన్ని రెవ.డా. జెర్రీగారు ఈ గ్రంథంలో నొక్కి చెప్పారు. ఇందులో చెప్పబడిన విధానాన్ని అనుసరించి బైబిలు అధ్యయనం చేస్తే ఆధ్యాత్మిక ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. తన మాటలను మన కోసం గ్రంథస్థం చేయించి మనకు అందు బాటులో వుంచిన దేవుని కృపకు నిత్యం మనం వందనాలు చెల్లించ బద్ధులం!

**రెవ. డా॥ దేవకుమార్ సర్వేపల్లి**

ప్రొఫెసర్ ఆఫ్ థియోలజీ

**ఎమ్మాస్ థియోలోజికల్ కాలేజి**

ఆశ్రయపురం, కందుకూర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ ఇండియా

# బైబిలు అధ్యయన సారాంశం

ఈ గ్రంథాన్ని చదివాక, పనిని పూర్తి చేశాక, బైబిలును ఏ విధంగా అధ్యయనం చేయాలో తెలుసుకుంటావు. ఈ గ్రంథాన్ని అధ్యయనాన్ని సారాంశంగా ఇక్కడ ఇస్తున్నాను. ఒకొక్క మెట్టును జ్ఞాపకం చేసికొని వాడుకొనుటకు ఇది ఉపకరిస్తుంది.

**మొదటి మెట్టు – పరిశీలన**

1. ప్రార్థించుము
2. లేఖన భాగాన్ని మౌనంగా మరియు గట్టిగా అనేక సార్లు పఠించుము, వివిధ రకాలైన అనువాదాలను చూడుము.
3. ప్రశ్నలను వ్రాసుకొనుము – నీతో పాటు రచయిత కూర్చొని వుంటే నీవు అతనిని ఏమి అడుగాలనుకుంటావు? ఎవరు?, ఏమిటి?, ఎక్కడ?, ఎలాగు? అని అడుగుము, జవాబిచ్చుటకు ప్రయత్నం చేయకూడదు.
4. లేఖన భాగాలను చూడుము – లేఖన భాగాన్ని సంక్షిప్త పరచుము
5. వివరాలను చూడుము – మొట్టమొదటి సారి నీవు చూస్తుంటే జాగ్రత్తగా లేఖన భాగాన్ని పరిశీలించి చూడుము, నీ స్వంత మాటలతో ఆ లేఖన భాగాన్ని తిరిగి వ్రాయము.

పోలికలు, విరుద్ధ భావనలు, నొక్కి చెప్పిన విషయాలను, హేతుసంబంధాన్ని, సామాన్య విషయాలను భావ పురోభివృద్ధిని గమనించుము.

**2వ మెట్టు : వివరణ**

1. నీకు సౌలభ్యంగా ఉండేలా నీ పని విధానాన్ని ఏర్పాటు చేసుకొనుము, నీ పని భారాన్ని తగ్గించుకొనుము.
2. సమస్తాన్ని సందర్భ సహితంగా ఉంచుము.

   ఎ) లేఖన భాగం సంధర్భం – లేఖన భాగం ముందు, తరువాత ఏమి

ఉందో చూడుము

బి) భౌగోళిక సందర్భం – ఈ సంఘటన ఎక్కడ జరిగింది, ఆ స్థలం యొక్క ప్రాముఖ్యత?

సి) చారిత్రక సందర్భం – ఎవరు, ఏమిటి, ఎందుకు, ఎప్పుడు, ఎక్కడ, ఏలా, అనే ప్రశ్నలకు జవాబిమ్ము.

డి) సాంస్కృతిక సందర్భం – ఈ లేఖన భాగాన్ని అర్థం చేసుకొనుటకు సహాయపడే విధంగా అప్పటి జీవన విధానం ఎలాగుండేది?

3. ముఖ్య తలంపు

ఈ లేఖన భాగంలో రచయిత తెలియజెప్పాలని ప్రయత్నించే ముఖ్య తలంపు ఏమిటి? ఈ లేఖన భాగంలోని ముఖ్య తలంపు ఏమిటని శ్రోతలు భావించారు?

4. వాఙ్మయ రకాలు

ఎ) చరిత్ర – ఎవరు, ఏమిటి, ఎందుకు, ఎప్పుడు,ఎక్కడ?

బి) బోధ – ముఖ్య తలంపును సంక్షిప్తంగా వివరించుట

సి) పద్య కావ్యం – లయ, 1 పంక్తికి, రెండవ పంక్తికి గల సంబంధం, లేఖన భాగం ముఖ్య తలంపు, సాదృశ్యరూపకం

డి) ఉపమానాలు – చరిత్ర ప్రశ్నలు, ఆ రోజుల్లో సంస్కృతి, ఒక ముఖ్య ఆలోచన

ఈ) ప్రవచనం : రచయిత భావన ఏమిటి? పాఠకుల గ్రహింపు ఏమిటి? గుర్తులు, సంస్కృతులను తెలుసుకొనుము

ఎఫ్) సామెతలు : సత్యాన్ని బోధించే క్లుప్త సామెతలు, సూత్రాలు వాగ్దానాలను కాదు.

**5) వివరణ మౌళిక సూత్రాలు**

ఎ) నిర్మాణం, వ్యాకరణం – క్రియ పదాలు, వాక్యభాగాలు, వ్యాకరణం

బి) సాధారణ, అక్షరార్థ, సామాన్య వివరణ – రచయిత భావించినట్లు, పాఠకులు గ్రహించినట్లు

సి) భాషా విశేషాలు – ప్రశ్నలు, సాదృశ్య రూపకాలు, వ్యక్తీకరణ, సమాంతర వివరణ, సమదృష్టి వివరణలు

డి) రకాలు – సంఘటన, వ్యక్తి, అధ్యాత్మిక సత్యాన్ని చెప్పే వస్తువు.

ఈ) సత్యాలు – రచయిత భావించినట్లు, పాఠకుడు గ్రహించినట్లు

6. ఇతర వనరులు – గ్రంథాలు, ఇంటర్‌నెట్, నీ స్వంత అహారాన్ని నెమరువేయుము!

7. లోతైన అధ్యయనాలు – వాక్యం, అంశాలు, పాత్రల అధ్యయనం.

1) వాక్యం, లేదా వ్యక్తి లేదా ఆలోచనకు సంబంధించిన బైబిలు రెఫరెన్స్‌లన్నింటి పట్టికను వ్రాయుము

2) ప్రతి భాగం దాని గురించి ఏమి చెబుతుందో క్లుప్త సారాంశాన్ని వ్రాయుము

3) అదే విషయాన్ని చెప్పే ఇతర వచనాలను గుర్తించుము

4) మాటను లేదా ఆలోచనను ఎంత స్పష్టంగా అయితే అంత స్పష్టంగా నిర్మించుము

5) నీవు నేర్చుకున్న దానిని సారాంశంగా వ్రాయుము

## 3వ మెట్టు – అన్వయము

అయితే ఏమిటి? నేనే విధంగా స్పందించాలి? నేను నేర్చుకున్నదానికి నేనేలా స్పందించాలి?

1. మంచి అన్వయాన్ని అభివృద్ధి చేసుకొనుట

బైబిలు మన కోసం వ్రాయబడింది గాని మన గురించి కాదు.

వివరణ ఒక్కటే – రచయిత భావించింది, పాఠకులు గ్రహించింది. అయితే అన్వయాలు అనేకం

అన్వయం వివరణలో ఆమోదించబడాలి, మొత్తం బైబిలుతో, నిర్దిష్టంగా, కొలువగలదై ఉండాలి.

2. అన్వయపు రకాలు

విధేయత చూపుటకు ఆజ్ఞ ఏదైన ఉందా? ఒకవేళ ఉంటే అది నేడు నాకు ఏ విధంగా అన్వయించబడుతుంది?

అనుసరించుటకు ఏదైనా మాదిరి ఉందా? ఉంటే, అదేమిటి? అది నేడు నాకు ఏ విధంగా అన్వయించబడుతుంది?

స్వీకరించ దగిన సవాలు ఏదైనా ఉందా? ఒకవేళ ఉంటే, అదేమిటి? అది నేడు నాకు ఏ విధంగా అన్వయించబడుతుంది?

దూరంగా ఉండాల్సిన పాపం ఏదైనా ఉందా? ఉంటే అదేమిటి? అది నేడు నాకు ఏ విధంగా అన్వయించబడుతుంది?

నేర్చుకోవలసిన బోధ ఏదైనా ఉందా? ఉంటే, అది నేడు నాకు ఏ విధంగా అన్వయించబడుతుంది?

తీసుకోవలసిన చర్య ఏదైనా ఉందా? ఉంటే, అది నేడు నాకు ఏ విధంగా అన్వయించబడుతుంది?

ప్రార్థించాల్సిన విషయం ఏదైనా ఉందా? ఉంటే, అది నేడు నాకు ఏ విధంగా అన్వయించబడుతుంది?

పొందుకోవలసిన వాగ్దానం ఏదైనా ఉందా ? ఉంటే, అది నేడు నాకు ఏ విధంగా అన్వయించబడుతుంది?

3. విధేయత చూపుటకు నేర్చుకొనుట – నీవు నేర్చుకున్నది మొట్టమొదట నీ జీవితంలో అన్వయించుకొనుట

4. నీకు ప్రాముఖ్యమనిపించిన వచనాన్ని కంఠస్థం చేయుట

# ముందు మాట

నీకు సమీప బంధువైన ఒక శక్తివంతమైన, ప్రసిద్ధికెక్కిన రాజు నిన్ను తన యావదాస్తికి వారసునిగా ప్రకటిస్తూ వ్రాసి ఇచ్చిన వీలునామా ఇది అని ఓ అధికార పత్రాన్ని నీ చేతికిస్తే, ఆ అధికార పత్రాన్ని తీసుకొని ఒక మూలలో పడవేస్తావా? లేదా దానిలో ఏముందో అని వివరంగా చదువుకొని భద్రంగా పెట్టుకుంటావా?

అది ఎంత వరకు వాస్తవం? నిజంగా ఎవరు వ్రాసారు? అని క్షుణ్ణంగా తెలుసుకున్న తరువాత అందులో వున్న విషయాలను పరిశీలించి, దాని ద్వారా నీవు పొందబోయే మేళ్లను తెలుసుకొని సాధ్యమైనంత వరకు సౌఖర్యవంతమైన జీవనానికి ఉపయోగించుకొనుటకు ప్రయత్నం చేస్తావు కదా! అలాగు చేయకుండా అజాగ్రత్తగా ఆ అధికార పత్రాన్ని ఒక మూలకు విసిరేస్తే, నీకంటే దౌర్భాగ్యుడు ఉండడు గదా!

రాజులకు రాజు, నీ పరలోకపు తండ్రి నీకు ప్రేమ పూర్వకంగా వ్రాసిన ఉత్తరం బైబిలు; నిత్యత్వంలోను, ఇప్పటి జీవితానికి సరిపోయే అపరిమితమైన ఆశీర్వాదాలు అందులో ఉన్నాయి. విజయవంతమైన జీవితాన్ని ఏ విధంగా జీవించాలో తెలియజెప్పే దేవుని వాక్యం అది – నిత్యుడగు తండ్రి తన బిడ్డలముగా మన సరైన స్థానం గురించి, ఆశీర్యాదాలు, ప్రయోజనాలను తెలియజేప్పే దేవుని వాక్యమది. ఇందులోవున్న వాటినన్నింటి గురించి తెలుసుకోలేక పోవడం మూర్ఖత్వమౌతుంది.

అయినా, చాలా మంది క్రైస్తవులు బైబిలును చదువరు, అధ్యయనం చేయరు. దానిని గ్రహించువారు, పొందబోయే జ్ఞాన సర్వస్వం, కృప, సమాధానం, మహిమను గురించి వారికి అనగాహన లేదా? పరలోకపు తండ్రి వారి కోసమే

వ్రాసిన ప్రత్యేకమైన పత్రం అది అని వారికి తెలియదా! నీ విషయంలో కూడా ఇదే నిజమైతే, తన వాక్యం ద్వారా తన బిడ్డలకు అందించే సంపన్నమైన ప్రయోజనాలను వెదికి పొందుటకు ఈ గ్రంథం సహాయపడుతుంది.

నీవు కాపరివి అయితే, "నా గొఱ్ఱెలను మేపుము" (యోహాను 21:17) అనే ప్రభువు పనిని నెరవేర్చుటకు తన వాక్యంలో ఏముందో తెలుసుకొనుటకు చాలా ప్రాముఖ్యమైన అంశం. "భళా, నమ్మకమైన మంచి దాసుడా' (మత్తయి 25:21, 2తిమోతి 4:7) అని దేవుడు నీ గురించి చెప్పాలంటే ఇదే నీవు పాటించాల్సిన విధానం.

పౌలు తిమోతితో ఇలాగు అంటున్నాడు – "దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కర లేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనబరచుకొనుటకు జాగ్రత్తపడుము" (2 తిమో 2:15). బైబిలు అన్వయం జాగ్రత్తగా చేయాల్సి ఉంటుంది. సమయాన్ని కేటాయించుచు, దృష్టిని నిలిపి తెలివితో అధ్యయనం చేయాలి. లక్ష్యం ఏమిటంటే సత్యవాక్యమును సరిగా ఉదేశించుటకే.

బైబిలు అధ్యయనం శ్రమతో కూడిన పని. నీవు ఎంతగా కష్టపడితే అంత ప్రయోజనం పొందుతావు. బంగారం, వజ్రాల కోసం వెదికే వారు పై పై భాగంలో త్రవ్వి వెదికితే దొరుకుతాయా? దొరకవు గదా! ఎంతో లోతుగా త్రవ్వి వెదకాల్సి ఉంటుంది. నేను నేర్చుకున్న విషయాలను మీకు తెలియజేసి నా అనుభవాన్ని మీతో పంచుకోవాలని, గత 60 సంవత్సరాలుగా నేను బైబిలు అధ్యయనం చేస్తున్నాను, ఆ సంగతులను మీకు నేర్పించాలనే ఉద్దేశంతో ఈ చిన్న గ్రంథాన్ని వ్రాశాను. ఎవరికి వారే బైబిలు అధ్యయనం చేయాలన్నదే నా అభిలాష.

కొంత మంది కాపరులు ఇతరులు వ్రాసిన సందేశాలను, పాఠాలను వాడుతుంటారు. వారికి వారే బైబిలును అధ్యయనం చేయకుండా, అలా చేయడం

ద్వారా సమయం వృధాకాకుండా పోతుందేమో గాని ఫలితాలు అంత మంచిగా ఉండవు. ఆహారం భుజించినట్లుగా బైబిలు అధ్యయనానికి సమయం కావాలి. నీ కొరకు మరొకరు ఆహారాన్ని నమిలితే ఎలాగుంటుంది? అలాగు చేయుటకు మనం ఇష్టపడం కదా? అలాగే ఆధ్యాత్మిక ఆహారం విషయంలో కూడా మనం ఆలాగు చేయకూడదు. ఈ గ్రంథంలో పేర్కొనిన సూత్రాలను చక్కగా అనుసరిస్తే నీకు నీవే ఆధ్యాత్మిక ఆహారాన్ని నమిలి మ్రింగేయగలవు. అలాగే నీవు ఎవరికి బోధిస్తున్నావో వారు కూడా పోషించబడతారు.

# బైబిలు అధ్యయనం
# పరిచయం

***1 పేతురు 2:1-3:* "ప్రభువు దయాళుడని మీరు రుచిచూచియున్న యెడల సమస్తమైన దుష్టత్వమును, సమస్తమైన కపటమును, వేషధారణను, అసూయను, సమస్త దూషణ మాటలను మాని, క్రొత్తగా జన్మించిన శిశువును పోలినవారై నిర్మలమైన వాక్యమను పాలవలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము ఆ పాలను అపేక్షించుడి"**

ఎదిగే ప్రతిజీవి భుజించాల్సి ఉంటుంది. మొక్కలు తింటాయి, జంతువులు తింటాయి. జీవించుటకు ప్రజలు భుజిస్తారు. గొఱ్ఱెలు తింటాయి, పందులు తింటాయి. అయితే అవన్నియు ఒకే ఆహారాన్ని భుజించవు! వాటి స్వభావాలు వేరువేరుగా ఉంటాయి గనుక ఆహారాలు కూడా వేరుగా ఉంటాయి. యేసు యొద్దకు రాక ముందు పందివలె ఆకలిని కలిగి ఉంటిమి, లోకం అందించే చెత్త చెదారాన్ని తినే వాళ్లం. అయితే రక్షింపబడ్డాక ఇప్పుడు గొఱ్ఱెల ఆకలిని కలిగి ఉన్నాం - ఏవైతే సురక్షితమో, ఆరోగ్యకరమో, అలాంటి పోషకాహారాన్ని ఆధ్యాత్మికంగా జీవించుటకు, ఎదుగుటకు అవసరమైన పోషకాలను పొందేందుకు దేవుడు తన లిఖిత వాక్యాన్ని అనగా బైబిలును మనకు సమకూర్చాడు (1కొరింథీ 3:1-3 1 పేతురు 2:2-3). భౌతికాహారం లేకపోతే మన శరీరాలు బలహీనమౌతాయి, రోగ గ్రస్తమవుతాయి, అలాగే ఆధ్యాత్మికాహారం లేక పోతే ప్రజలు ఆధ్యాత్మికంగా బలహీనులైపోతారు (యిర్మీయా15:18).

తాము ఎవరికి పరిచర్య చేస్తున్నారో వారు ఎదుగుటకు, కాపరులు స్వయంగా ఎదుగుటకు ఆధ్యాత్మికాహారం అవసరం. "ఎజ్రా యెహోవా ధర్మ శాస్త్రమును పరిశోధించి దాని చొప్పున నడుచుటకును, ఇశ్రాయేలీయులకు దాని కట్టడలను విధులను నేర్పుటకును దృఢ నిశ్చయము చేసికొనెను" (ఎజ్రా 7:10) అని బైబిలు చెబుతుంది. మొదటిగా ఎజ్రా అధ్యయనం చేయుటకు, తన జీవితానికి

అన్వయించుకొనుటకు దృఢ నిశ్చయము చేసుకున్నాడు. అప్పుడే ఇతరులకు నేర్పించగలడు. మనం పరిచర్య చేస్తుండగా ఆయన వాక్యాన్ని అధ్యయనం చేయుటకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని దేవుడు మనలను కోరుతున్నాడు. ఈ గ్రంథాన్ని వాడుతూ ఆయన వాక్యాన్ని అధ్యయనం చేయునట్లుగా దేవుడు నిన్ను అత్యధికంగా దీవించును గాక!

## బైబిలు దేవుని వాక్యమని మనకు ఎలాగు తెలుస్తుంది?

పరిచయంలో, ఒక రాజు నీ పేరట వీలునామా వ్రాసి, ఆ అధికార పత్రాన్ని నీకు అందిస్తే నీవు ఏమి చేస్తావు అని ప్రశ్న వేశాను. మొట్టమొదట అది ఎంత వరకు వాస్తవమో పరీక్షించాలి. అలాగే బైబిలు కూడా దేవుని యొద్ద నుండి వచ్చిందనే వాస్తవాన్ని గ్రహించాలి. దానిని ఎందుకు అధ్యయనం చేయాలి, అనుసరించాలి?

దేవుడున్నాడని మనకు తెలుసు ఆయన ఉన్నాడు గనుక ఆయన మానవునికి తన్ను తాను తెలియ జేసుకుంటాడు. అలాగాకపోతే అదృశ్యుడైన దేవుని గురించి మానవునికి ఏమీ తెలియదు. కాబట్టి, బయలుపరచుటకు దేవుని యొద్ద సత్యం ఉంటే, మానవుడు లెక్క అప్పజెప్పాల్సివస్తే, ఒకవేళ దేవుడు మానవునితో సంబంధాన్ని కలిగి ఉండాల్సి వస్తే మానవునికి **దేవుడు తన గురించి బయలు పరచుకోవడం అత్యవసరం.** ఆయన చొరవ చూపాలి. సృష్టిలో దేవుడు తనను గురించి కొంత తెలియపరచుకున్నాడు గాని అది కేవలం పైపైన మాత్రమే. అంతేగాక **దేవుడు మనవునికి తెలియపరచకునే అవకాశం కూడా ఉంది**. ఆయన నిజంగా దేవుడైతే, ఆయన సత్యాన్ని మనకు తెలియజేస్తూ ఉండి, మన కొరకు ఆ సత్యాన్ని లిఖితరూపకంగా అందుబాటులో ఉంచడం ఆయనకు కష్టమైన పనేమి కాదు. ఆ విధంగా, మానవునికి దేవుని ప్రత్యక్షత సాధ్యము మరియు అత్యవసరం అని మనం అంగీకరిస్తాము. అయితే మరే ఇతర గ్రంథం కాకుండా బైబిలే ఆ పత్యక్షత అని ఎలాగు చెప్పగలము?

మొదటిగా, కేవలం గ్రంథం తన గురించి చెప్పే దానినే నమ్మకూడదు.

బైబిలు దేవుని వాక్యం అని చెబుతుంది గాని ఎవరైనా ఒక గ్రంథాన్ని వ్రాసి ఇది దేవుని నుండి వచ్చిందని చెప్పగలరు. బైబిలు అవతల మనకు ఋజువులు కావాలి. కేవలం దేవుడు మాత్రమే వ్రాయగల విశేష గ్రంథమని చెప్పుకొని ఋజువును ఈ క్రింద ఇస్తున్నాను

1. బైబిలు **దేవుని గురించి చెప్పేదే గాని మానవుని గురించి కాదు.** మానవుడు గ్రంథాన్ని వ్రాస్తే కేవలం తనను గురించే ఎక్కువగా చెప్పుకుంటాడు. బైబిలులో దేవుడే సార్వభౌమాధికారాన్ని కలిగి ఉన్నాడు (1 దిన 29:11, యెష. 43:7). దేవుని చిత్తానికి విధేయత చూపుతే మానవుని ఉన్నతమైన పిలుపు. మనం చేసే దంతా ఆయన మహిమార్థమే (ప్రకటన 4:11) ఇతర "పవిత్ర" గ్రంథాలు మానవుని మీదే దృష్టిని నిలుపుతాయి, మానవుని కేంద్రంగా చేసుకుని వ్రాయబడినవే గాని దైవ కేంద్రితం కావు.

2. **దేవుడొక్కడేనని, అనేకమంది కాదని** బైబిలు నొక్కి చెబుతుంది. కొంతమంది ఏమంటారంటే మానవుడు అనేక దేవతలను ఆరాధించి చివరికి ఏ దేవుని ఎంచుకున్నాడని చెప్పరు. అయితే బైబిలు మొదటి నుండి కూడా దేవుడొక్కడే అని బోధిస్తుంది. ఒకవేళ మానవుడే బైబిలును రచిస్తూ ఉంటే అప్పుడు అనేక మందిలో ఒకనిని ఎంచుకునేవాడు. ఆ కాలంలో యూదులు బంగారు దూడను మరియు ఇతర దేవతలను ఆరాధించారు అనే వాస్తవం కూడా, పరిగణలోకి తీసుకొని వారి కోసం  దేవుడు మొదటి ఆజ్ఞను ఇచ్చాడు. దేవుడు అద్వితీయుడు అని చెబుతూ (నిర్గమ 20:1-6) వారి బహు దేవతలను నమ్మినప్పిటికినీ, దేవుడొక్కడే అని కచ్చితంగా చెప్పాడు. ఇస్లాం మతం కూడా ఏక దేవుని యందే నమ్మకం ఉంచుతుంది. అయితే వారు కూడా అబ్రాహాము నుండి వచ్చినవారే, అబ్రాహాము కథ కూడా మన బైబిలో చదువుతాం.

3. **త్రిత్వ సిద్ధాంతం** కూడా బైబిలు మానవునికే వ్రాయబడలేదని నిరూపిస్తుంది. తాను అర్థంచేసుకోలేని దానిని ప్రకృతి సంబంధమైన మానవుడు

వ్రాయగలడా? ముగ్గురు వేరు వేరు వ్యక్తులు ఒక సారాన్ని ఏవిధంగా కలిగి ఉండగలరనే విషయాన్ని పరిమితమైన మేథస్సు గలవారు గ్రహించజాలరు.

4. ఒక వేళ మానవుడు బైబిలును వ్రాస్తే, **లోకం శూన్యంనుండి సృష్టించబడిందని** వ్రాయగలడా? (హెబ్రీ 11:3). మానవునికి తెలియని దానిని అతడు వ్రాయలేడు. పరిణామ సిద్ధాంతం నేడు వాదిస్తున్నట్లుగా ఏదో ఒక వివరణతో మానవుడు వ్రాసేవాడు.

5. ఒకవేళ మానవుడే బైబిలును వ్రాస్తే అతని **మౌలిక స్వభావమే చెడ్డది, పాపభూయిష్టమైన**దని చెప్పగలడా (రోమా 3:23)? తాను చేయవలసిందేమి లేదని పాప పరిష్కారానికై దేవుడు ఏర్పాటు చేసిన ఔషదాన్ని అంగీకరించబడదేమోనని మానవుడు చెప్పగలడా (ఎఫెసీ 2:8–9)?, ప్రతి మతం కూడా మానవుడు కల్పించుకున్నదే లేదా "పవిత్ర గ్రంథం" కూడా మానవుడు వ్రాసిందే, పాపాన్ని తొలగించుకొనుటకు మానవుడు ఏదో ఒకటి చేయాలి అని చెప్పేవే, అయితే బైబిలు అలా చెప్పదు.

6. **బైబిలు ప్రత్యక్షత** మానవుని ఆలోచనకు, అతని రచన కౌశల్యానికి మించినది. తనకు తట్టని విషయాన్ని, తన అనుభవంలోనికి రాని విషయాన్ని మానవుడు ఎలాగు వ్రాయగలడు? అయినా బైబిలు యాంత్రికంగా పరలోకం గురించి నరకం గురించి, నిత్యత్వం గురించి ఎలాంటి సంకోచం లేకుండా మాట్లాడుతుంది (1 కొరింథీ 2:9–12, 2 కొరింథీ 5:8; లూకా 16:19–31; ప్రకటన 19:20–21).

7. ఒక వేళ మానవుడే బైబిలు వ్రాస్తే, **నైతికత** వ్యక్తి గతమమైనదిగాను, సాపేక్షిక నిర్ణయాలుగాను ఉండేవి గాని కచ్చితమైనదిగా ఉండేదికాదు (న్యాయాధి 17:6). మానవుడు ఉగ్రత పుత్రుడు కాబట్టి (ఎఫెసీ 2:3), అతని స్వభావాన్ని బట్టి, అతని నైతికత కూడా అవినీతి మాత్రమే, గందరగోళ పరిస్థితిని కలిగిస్తుంది (బైబిలు లేకుండా నేడున్న పరిస్థితి ప్రకారం) ఒక ఉదాహరణ : బైబిలు మానవునికి

నేర్పించేది వస్తువులను వాడుకోవాలి (1 కొరింథీ 7:31), ప్రజలను ప్రేమించాలి (రోమా 12:10). అయితే మానవుని నీతి అందుకు విరుద్ధంగా - వస్తువులను ప్రేమించుట, ప్రజలను వాడుకొనుట.

8. **44 మంది రచయితలు, 1500 సం॥ల కాలంలో** ఒకరినొకరు తెలియకుండా, భిన్నమైన నేపథ్యాన్ని, సాంస్కృతులను కలిగి 66 గ్రంథాలను ఏక తాత్పర్యంతో వ్రాయగలగడం మానవరీత్యా అసాధ్యం. 66 గ్రంథాల వెనుక ఒకే ఒక రచయిత ఉండాల్సిన అవసరం ఉంది.

9. బైబిలులో **నేరవేర్చబడిన ప్రవచనాలను** గమనిస్తే కేవలం ఒక మనిషి చేత వ్రాయబడినట్లుగా అనిపించదు. ఈ క్రింది ప్రవచనాలు నెరవేర్చడాన్ని బట్టి పండితులు గణాంకాలను ఇచ్చారు.

తూరుకు విరుద్ధంగా 7 - యెహె 26:3-4, 7-8, 12,14,21

సమరయకు విరుద్ధంగా 5 -హోషేయా 13:16, మీకా 1:6

గాజా, అష్కెలోనుకు విరుద్ధంగా 5 -ఆమోసు 1:8, యిర్మీ 47:5, జెఫ 2:4-7

మోయాబు, అమ్మోనుకు విరుద్ధంగా 3 -యెహె 25:3-4, యిర్మీ48:47, 49:6

ఏదోముకు విరుద్ధంగా 9 -యెష34:6-15,యిర్మీ 49:17-18,యెహె 25:13-14, 35:5-7

బబులోనుకు విరుద్ధంగా 8- యెష13:19-22,యిర్మీ51:26,43

యెరూషలేముకు విరుద్ధంగా 9- యెష31:38-40

పాలస్తీనాకు విరుద్ధంగా 7- లేవీ 26:31-33, యెహె 36:33-35

పెట్రా, ఏదోముకు విరుద్ధంగా 9- యెష34:6-17,యెహె25:13-14,35:5-7

తేబ్స్, మెంఫీస్‌కు విరుద్ధంగా 4- యెహె 30:13-15

నీనెవెకు విరుద్ధంగా 4- నహూ1:8,10;2:6;3:10,13,19

ఈ 11 ప్రవచనాలు నెరవేరుట అనే వాస్తవం  ఊహకందనిది. ఈ సంఖ్య వెండి నాణెలు అయితే అవి పది సూర్యగోళాలను నింపుతాయి. మరో రీతిగా చెప్పుకుందాం;2 ట్రిలియన్ల గెలాక్సీలు ఉన్నాయి, ప్రతి గెలాక్సిలో 100 మిలియన్ల నక్షత్రాలు ఉన్నాయి...

10. బైబిలు మానవ రచయితల సహజ సామర్థ్యానికి మించినది - **భాషాపాండిత్యం** విలువలో సాటిలేనిది. వారి సామర్థ్యానికి మించినది. పామరులైన వారు అలాంటి అద్భుతమైన రచనలను ఎలా చేయగల్గినారు! ఆ కాలంలో వ్రాయబడిన (యూదులు - తాల్‌మాడె)  అపోక్రిఫా (క్రైస్తవులు), ఖురాన్ (ఇస్లామిక్) రచనలకంటే మేథాపరంగాను, నైతికపరంగాను ఉన్నతమైన విలువలు కలిగిన గ్రంథం బైబిలు. బైబిలో వ్రాయబడిన మాటలు సజీవమైనవి, సమకాలీనమైనవి, కాబట్టి బైబిలు విశిష్ఠమైనది, బైబిలులోని ఒక చిన్న లేఖన భాగాన్ని లోతుగా అధ్యయనం చేయుటకే కొంత మంది బైబిలు పండితులకు జీవితకాలం పట్టింది. అదే సమయంలో చిన్న పిల్లలు సహితం చదివి అర్థం చేసుకోగలరు, చిన్న చిన్న పదాలతో అంత గొప్ప సత్యాలు వ్యక్తం చేయబడినది. "నేను నీలో, నీవు నాలో" (యోహాను 14:20). బైబిలు కథలు విసుగు పుట్టించవు లేదా తొందర పెట్టవు, తికమక పరచవు. కథా నాయకులు పాపాలను కప్పిపెట్టవు లేదా అదే పనిగా వాటినే నొక్కి చెప్పవు. వ్యక్తిగత రచయితలు విలువలు, అభిప్రాయల మీద దృష్టిని కేంద్రీకరించక వారు చెప్పే విషయం మీదే దృష్టిని నిలుపుతారు.

11. మానవునిచే బైబిలు వ్రాయబడ లేదనటకు మరో ఋజువు - **నిత్యం నిలిచిఉండే తాజాతనము.** 150 ఏండ్ల క్రితం వాల్తేరు అన్నాడు - "వంద సంవత్సరాల కాలంలో బైబిలు మచ్చుకైన కనిపించదు". అతడు అన్నట్లుగా బైబిలు లేకుండా పోలేదు. వాస్తవానికి అతని ఇల్లే బైబిలు హౌజ్‌గా మారిపోయింది. బైబిలు ఎప్పుడు ముసలిదైపోదు - పాతగిల్లిపోదు. లోకంలో మరే గ్రంథం బైబిలు

పఠించేలా చేయగలుగునట్లు, నిరంతరం పఠించునట్లు చేయలేదు. ఇతర గ్రంథాలు వచ్చాయి పోయాయి గాని బైబిలు వెయ్యి ఏండ్లుగా తాజాగా, ఉండిపోయింది. సమకాలీన పరిస్థితులకు అర్థం పడతూనే ఉంది.

12. ఒకవేళ మనిషే బైబిలును వ్రాస్తే,ఆధ్యాత్మిక లక్ష్యాలను చేరుకొనుటకు **ప్రేమ మరియు దేవుని శక్తి మీద ఆధారపడమని** చెబుతుందా? తమ విశ్వాసాలను విస్తరించుకొనుటకు మానవులు రాజకీయ బలాన్ని వాడుకున్నారని ఇస్లాం మత చరిత్ర, నాజీయిజం, సింన్టోయిజం, క్రైస్తవ దండయాత్రలు తెలియజేస్తున్నాయి. బలవంతం చేయకుండ తమ విశ్వాసాన్ని ఇతరుతో పంచుకోవాలని బైబిలు ఆజ్ఞాపిస్తుంది. అయితే బలవంతం చేయకుండ ఉండటం మానవ నైజం కాదు!

13. మానవ రచయితలచే వ్రాయబడిన **విజ్ఞానశాస్త్ర గ్రంథాలు** నిరంతరం మారుతూనే ఉంటాయి. అయితే బైబిలు విజ్ఞాన శాస్త్రపరంగా తిరుగులేనిది. మానవుడు కనుగొనక ముందే, వెయ్యేండ్లకు ముందే బైబిలు అనేకమైన శాస్త్ర సత్యాలను కచ్చితంగా పేర్కొన్నది. వారు వ్రాస్తున్న దానికి విరుద్ధంగా ప్రతి రచయితే నమ్మనప్పటికీ. ఉదా: ప్రాణం రక్తంతో ఉందని బైబిలు చెబుతుంది (లేవీ 17:11). అయితే నేటి వరకు వ్యాధులను నయం చేయుటకు రక్తాన్ని కారనిచ్చేవారు. భౌతిక ప్రపంచం దేవుని వాక్కు చరిత్ర నిర్మితమైనదని బైబిలు చెబుతూ ఉంది, భౌతిక ఉనికి దానికి లేదు (హెబ్రీ 11:3, కొలొ. 1:16-17). ఇలాంటి విషయాన్ని ఏ మానవ రచయిత ఊహించలేదు, బైబిలు ఎల్లప్పుడు చెప్పిందేమిటంటే భూమి గుండ్రంగా ఉంది అని (యెష 40:22), భూమి భ్రమిస్తూ ఉంటుందని (యోబు 38:12-14), గురుత్వాకర్షణ శక్తి కల్గి ఉంటుందని (యోబు 26:7), సౌరవ్యవస్థ మొత్తం విశ్వవంలో తిరుగుతూ ఉంటుందని (కీర్త. 19:6). భూమి కంటే చంద్రుడే ఎన్నోరేట్లు పెద్దదని మానవుడు నమ్మడు గాని బైబిలు ఏమి చెబుతుందంటే చంద్రుని కంటే భూమియే పెద్దది. అణుశక్తి, దాని ఫలితాలను గురించి వివరణకూడా 2 పేతురు 3:10-12లో మనం కనుకొనునగలము థర్మోడైనమిక్ సూత్రాలు కూడా

బైబిలులో కలవు  (ఆది 2:1–2), హెబ్రీ. 4:3,10; కీర్తనలు 102:25–27, హెబ్రీ 1:10–12, రోమా 8:20–22). ఇంకా వందలాది ఇతర ఉదాహారణలు గలవు.

14. బైబిలును మనకోసం దాచి ఉంచడంలో దేవుడు చూపించిన శ్రద్ధను ప్రాచీన చేతివ్రాత ప్రతుల సంఖ్య కచ్చితంగా మనకు తెలియజేస్తుంది. సీజర్ “గాల్లిక్ వార్స్” గురించిన కేవలం 9 చేతి వ్రాత ప్రతులు మాత్రమే ఉన్నవి, అందులో పాతవి అసలు దాని తరువాత 900 సంవత్సరాల కాలం నాటివి – “హీరోడోటస్ చరిత్రకు సంబంధించి 8చేవ్రాత ప్రతులు మాత్రమే ఉన్నవి, అవి కూడ అది జరిగిన 1300 సంవత్సరాల తరువాతవి. అయితే పాత నిబంధనకు సంబంధించి మన దగ్గర 1700 చేతి వ్రాతలు, అందులో అతి పాతది – అసలు ప్రతి తరువాత 100 ఏండ్ల నాటిది. వీటి మధ్యలో వున్న వ్యత్యాసం యొక్క శాతం చాలా తక్కువ. ప్రతి 2000 వేల పదాలకు ఒకటి చొప్పున వ్యత్యాసాన్ని చూడగలం. క్రొత్త నిబంధన ఋజువు మరింత గొప్పది – 13,000 ప్రతులు అసలు ప్రతి తరువాత కేవలం 10 సంవత్సరాల వ్యవధి మాత్రమే. వ్యత్యాసం శాతం 200,000 పదాలకు ఒక వ్యత్యాసం మాత్రమే. అనేక భాషలలో మూల చేతి వ్రాత ప్రతులు వెలువడినది. వందలాది మంది రచయితలు వారి రచనలలో నొక్కి వక్కానించినవి అనేకం. ఈ మధ్య కాలంలో వెగులోకి వచ్చిన మృత సముద్రపు లేఖనాల చరిత్రలు పరీక్షిస్తే పాత నిబంధన ప్రతులు వేయ్యేండ్ల క్రితం నాటివని తేలింది. అప్పటి ప్రతికి, ఇప్పుడు మనం వాడుతున్న ప్రతికి ఎలాంటి తేడా లేదు.

15. బైబిలులో ఎలాంటి చారిత్రక విరుద్ధమైన విషయాలు లేవని తేలింది. ప్రఖ్యాతి గాంచిన విలయం యఫ్ ఆల్బ్రైట్ అనే పురావస్తు శాస్త్రజ్ఞుడు ఇలా అన్నాడు  – పురావస్తు పరిశోధనల ద్వారా బైబిలులోని చారిత్రక విషయాలు ఋజువు పరచబడుచున్నవి, అవి ఎన్నడు బైబిలులో చెప్పబడిన సత్యాలకు విరుద్ధంగా లేవు. హిత్తీయుల విషయంలో బైబిలు తప్పుడు సమాచారాన్ని ఇచ్చిందని

అనేక మంది పండితులు భావించారు, ఎందుకంటే అంత గొప్ప నాగరికతకు సంబంధించి ఎలాంటి ఆధారాలు దొరకలేదు గాని ఈ మధ్యకాలంలో, వారిని గురించిన ఆనవాళ్లు లభ్యమౌతూ ఉన్నవి. గనుక మరో సారి బైబిలు కచ్చితమని ఋజువు పరచబడుతుంది.

16. 2000 సంవత్సరాల తరువాత **ఇశ్రాయేలు జాతి** సంరక్షింపబడి ఒక దేశంగా ఆరంభించడం బైబిలు అంతటిలో అతి గొప్ప ఋజువు. తమకంటూ ఒక భూభాగం లేకుండా, 2000 సంవత్సరాలు ఒక జాతి జీవించి మనుగడ కాపాడుకోగల్గడం ఎన్నడు జరుగలేదు, అది అసంభవం. వారు తమ సంస్కృతిని కాపాడుకోగల్గారు. అమ్మోనీయులు ఎక్కడ? ఫిలిష్తీయులు, హిత్తీయులు ఎక్కడ? అంత మాత్రమేగాక, యూదులు కూడా తమ మాతృభూమికి తిరిగి వచ్చారు, నిజంగా సామాజిక అద్భుతం!

17. **పరిశుద్ధాత్మ అంతరంగ సాక్ష్యం** – ఆయన ప్రజలు అంతరంగంలో బైబిలు సత్యం అని ఈ సాక్ష్యం నిశ్చయతనిస్తుంది. బైబిలు నిజంగా దైవ గ్రంథమని పరిశుద్ధాత్మడు సమాధానాన్ని, నిశ్చయతనిస్తాడు.

18. **యేసు జీవితం, పునరుత్థానం** బైబిలు సత్యమని నిరూపిస్తుంది. ఆయన జీవితం, పునరుత్థానం నిజమైతే, బైబిలు కూడా సత్యమే. ఒక వేళ అవి సత్యం కాకపోతే బైబిలు సత్యం కాదు. యేసు దైవత్వాన్ని గురించిన వ్యాసంలో ఈ విషయాన్ని చర్చించుదాం.

బైబిలు దైవప్రేరితమని నిస్సందేహంగా పైవాటిలో ఏ ఒక్కటి సరిపోయే నిరూపణ కాక పోయిన వాటన్నింటిని కలుపుకుంటే నిరూపించబడుతుంది. ఇంత గొప్ప ఋజువులు ఉన్నప్పటికీ, బైబిలు దైవ వాక్యం కాదని ఎందుకు అనేకులు ఒప్పుకొనుట లేదు ఈ ప్రశ్నకు జవాబును ఒక చిన్న కథ ద్వారా వివరిస్తాను – అనేక సంవత్సరాల క్రితం ఒక ధనవంతుడు ఇంగ్లాండు దేశాన్ని సందర్శించి ఒక మైక్రోస్కోప్‌ను (సూక్ష్మదర్శిని) కొనుకున్నాడు స్ఫటికాలను, పుష్పపు రేకులను

సూక్ష్మదర్శినితో పరిశీలనగా చూసి మురిసిపోయాడు. కంటికి కనబడకుండా సూక్ష్మ రూపంలో వున్న ప్రపంచాన్ని చూసి తరించిపోయాడు. ఒకరోజు రాత్రి భోజనం కోసం సిద్ధపరచబడిన ఆహారాన్ని, తన కిష్టమైన భోజనాన్ని పరీక్షించి చూశాడు – సూక్ష్మదర్శిని సహాయంతో – దృశ్యాన్ని చూసి విస్తూ పోతాడు. ఆహార పదార్థంలో వున్న సూక్ష్మ క్రిములు ప్రాకుతూ ఉండడం చూసి ఏమి చేయలో తెలియలేదు. తను ఇష్టపడిన ఆహారం ఒక ప్రక్క, ఏమిచేయాలో తోచక చివరికి సూక్ష్మదర్శిని నేలకేసి కొట్టాడు, తాను కోరుకున్న ఆహారాన్ని తినేశాడు. అదే మాదిరి మానవునిలో వున్న పాపాన్ని బైబిలు చూపించినప్పుడు బైబిలునే చించివేయాలనుకుంటాడు. రాయి క్రింద వున్న పురుగు రాయి దొర్లించబడినప్పటికీ వెలుగులోకి రాక అడుగు భాగంలోకి జొరబడినట్లు మానవుడు దేవుని వెలుగుల్లోంచి చీకటిలోకి తప్పించుకొని తిరుగుతూ ఉన్నాడు?

బైబిలు దేవుని వాక్యంగా మానవుడు చూచుటకు ఇష్టపడడు, అలాగు ఒప్పుకుంటే దానికి విధేయుడు కావాల్సి ఉంటుంది. అందుకు బదులుగా వారు పాపంలోనే తమ జీవితాలను గడపాలనుకుంటున్నారు.

ఇప్పుడు, బైబిలు నిజంగా దేవుని వాక్యం అని మనకు తెలిసింది. దానిని అధ్యయనం ఎందుకు చేయాలో, దాని ప్రాధాన్యతను చూద్దాం.

# బైబిలును నేర్చుకొనుటలోని ప్రాముఖ్యత

బైబిలు దైవ ప్రేరిత వాక్యం కాబట్టి, అధ్యయనం చేయుట, నేర్చుకొనుట ఎంతో ముఖ్యం. దేవుని దీవెనలు పొందుట ఎలాగో అది చూపిస్తుంది, అధ్యాత్మికంగా మనలను పోషిస్తుంది, యేసు మనలను ఏ విధంగా జీవించాలని కోరుతున్నాడో ఆ విధంగా జీవించుటకు, ఎదుగుటకు సహాయపడుతుంది – "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2 తిమోతి. 3:16).

మనం నేర్చుకోవలసిన దేవుని పూర్ణమైన సత్యాన్ని బైబిలు మనకు బోధస్తుంది, అంతేగాక నీతివంతమైన జీవనాన్ని నడుపుటకు కావలసిన నడిపింపు నంతా మనకు అనుగ్రహిస్తుంది. ఆయనను ఘనపరిచే పరిశుద్ధమైన జీవితాన్ని జీవించుటకు మనకు నేర్పిస్తుంది. మన జీవితాలలో వున్న తప్పులను సరిదిద్దుతూ ఉంటుంది.

బైబిలు దేవుడు ఎవరో, ఆయన మన నిమిత్తం ఏమి చేశాడో వివరిస్తుంది (యిర్మీయా 9:23-24). అంతేగాక లోకం, సృష్టిని గురించి (ఆది 1:1, కీర్త 19:1), మనలను గురించి, మనం ఎక్కడి నుండి వచ్చామో, ఎందుకు మనం ఇక్కడ ఉన్నామో (ఆది. 1:26-27, 1 కొరింథీ 10:31) మనకు తెలియజేస్తుంది. మన చుట్టూవున్న లోకం పాపభూయిష్టమైనదని, ధర్మం తప్పి నడుస్తుందని తెలియజేస్తుంది (రోమా 3:23,8:7). అన్నింటికంటె మించి లోకంలోవున్న సమస్యలకు పరిష్కారాన్నిస్తుంది (తీతు. 2:14).

బైబిలు యథార్థమైనది (కీర్త 19:7), పొరపాట్లు లేనిది (సామెతలు 30:5-6)), పరిపూర్ణమైనది (ప్రకటన 22:18-19), అధికారంతో కూడినది

(కీర్తన 119:160), ప్రతి అవసరాన్ని తీర్చగలది (2 తిమో 3:15). మనకు ఏది కావాలో దానిని సమకూర్చేది (యెష 55:11). మరియు నిత్యమైనది – నిత్యత్వం నుండి నిత్యత్వం వరకు నిలిచివుంటుంది (యోషయా 40:8).

ఎవరైతే నేర్చుకుని అనుసరిస్తారో వారిలో మంచితనాన్ని పుట్టిస్తుంది (యాకోబు 1:22–25, కీర్తనలు 119:9–11, 2 తిమో. 3:16–17, యోహాను 17:17). వెలుగువలె మార్గదర్శినిగా నడిపిస్తుంది (కీర్తనలు 119:105) లేదా దిక్సూచిగా పని చేస్తుంది (సామెతలు 3:5–6, యోహా 14:6). ఆధ్యాత్మికంగా ఎదగడానికి అది మనకు సహాయం చేస్తుంది (1పేతురు 2:2, కీర్తనలు 119:103–104, హెబ్రీ. 5:13–14). మనం బైబిలును అధ్యయనం చేస్తూ ఉండగా విశ్వాసంలో మనం ఎదుగుతాం (రోమా 10:17). నమ్మకత్వంలో (కీర్తనల 1:1–3), ప్రార్థనలో (యోహా. 15:7), ఆశీర్వాదంలో (లూకా 11:28), శక్తిలో (హెబ్రీ 4:12, ఎఫెసీ 6:17), సమాధానంలో (119:165) మరియు ఆనందంలో (యిర్మియా 15:16) ఎదుగుతాం. సాతాను మీద దయ్యాలమీద విజయం సాధించుటకు సహాయపడుతుంది (2 కొరింథీ 10:4–5, ఎఫెసీ 6:11–17) మరియు శోధనలను జయించుటలో సహాయపడుతుంది (మత్త 4:1–11, హెబ్రీ 2:18, 4:15).

కాబట్టి బైబిలును పఠించమని దేవుడు మనకు ఆజ్ఞాపిస్తున్నాడు (కొల 3:16, ద్వితి 31:17, ప్రక. 1:3, యెష 34:16, లూకా 4:16, ఎఫెసీ 3:4, 1 థెస్స 5:27, 2 తిమో 4:13). దానికి విధేయులం కావాలని కూడా చెబుతున్నాడు (కీర్త 119:9, 1 తిమో 4:16), ఇతరులకు అందించాలి (మత్త 28:19–20), దానిని అపేక్షించాలి (1 పేతు 2:2), ప్రకటించాలి (2 తిమో 4:2), గ్రహించాలి (2 తిమో 2:15). దాని ప్రకారం జీవించాలి (మత్త 4:4), దాని కోసం చనిపోవాలి (ప్రక 1:9, 6:9, 20:4), దానిని మన జీవితానికి అన్ని రంగాలలో అన్వయించుకోవాలి (2 తిమో 3:16–17).

దేవుని బిడ్డ బైబిలును తన మెథస్సుతో తెలుసుకోవాలి, హృదయంలో నెమరు వేసుకోవాలి, జీవితంలో దానిని చూపించాలి, లోకానికి కనుబరచాలి (ద్వితి 4:1-10), 12:32, యెహోషువ 1:8, కీర్తన 33:11-12, సామెతలు 30:5-6, మార్కు 4:24, లూకా 8:12, యోహా. 12:48-50, రోమా 8:7, 1 కొరింథీ 2:14, హెబ్రీ 1:1-3, 2:1-4, ప్రకటన 1:1-3, 20:12, 22:18,19).

కొన్నిరోజుల క్రితం ఒక వ్యక్తి కటిక దరిద్రంలో చనిపోయాడని ఒక కథను చదివాను. వాస్తవానికి సరైన పోషణ లేకపోవడంచే, తలదాచుకునే గృహం లేక అతడు చనిపోయాడు. అతని దగ్గర వస్తువులతో పాటు ఒక బైబిలు కూడా ఉంది గాని దానిని ఎన్నడు అతడు తెరచిన పాపాన పోలేదు, దానిలో ఎన్నో వేలు రుపాయల నోట్లు దాచబడి ఉండెను. ఆ బైబిలును అతని తల్లిదండ్రులు అతనికి వదలి వెళ్లారు. అయితే దానిని అతడు ఎన్నడు తెరచి చూడలేదు. మనం కూడా తరచుగా ఇలాంటి వ్యక్తిలాగానే ఉంటాం. మన ఆత్మలు ఆత్మీయ ఆహారం లేక క్షామంతో పీడింపబడుచుండగా మనకు కావలసినవన్నియు బైబిలు పేజీలలో నిక్షిప్తమై ఉన్నవి. మనం వాటిని పొందుకొని వాడుకోవాలి.

# బైబిలు అధ్యయనానికి మూడు మెట్లు

నేను భారత దేశాన్ని దర్శించాలనుకున్న ప్రతిసారి ఏమేమి కావాలో ఒక పట్టిక వ్రాసికొని వాటిని సేకరిస్తాను. పెద్ద వాటిని ముందు బ్యాగులో పెట్టి దాని చుట్టు చిన్న చిన్న వస్తువులను వేస్తాను. చివరికి అ బ్యాగును జీప్ లాగి మూసేస్తాను. ఇప్పుడు నేను ప్రయాణానికి సిద్ధం. ఒక ప్రాజెక్ట్ కొరకు పనిచేసే ప్రతిచోట, పనిని ముగించుటకు దానిని చిన్న చిన్న భాగాలుగా విడగొడతాం. మొదట చేయవలసిందేమిటి? తరువాత? దాని తరువాత? ఆ పనిని పూర్తి చేయుటకు చేయాల్సిన చివరి అంశం ఏమిటి. మధ్యలో మనం ప్రారంభించకూడదు. క్రమం పాటిస్తూ పనిని పూర్తి చేయాల్సి ఉంటుంది. బైబిలు అధ్యయనం విషయంలో కూడా ఇదే విధానాన్ని పాటించాలి.

లోతైన బైబిలు అధ్యయనానికి మూడు మెట్లు గలవు, క్రమానుసారంగా మనం వాటిని పాటించాలి:

**1) పరిశీలన : అదేమి చెబుతుంది?** ఈ మెట్టులో ముగింపుకు మనంతట మనమే రాకూడదు. జాగ్రత్తగా పరిశీలన చేసి, చెప్పే విషయాలను గ్రహిస్తాము.

**2) వివరణ : దీని అర్థం ఏమి?** ఈ మెట్టులో మనం పరిశీలనగా చూసిన దానిని అర్థం చేసుకొనుటకు ప్రయత్నిస్తాం. మనం పరిశీలించిన దానిని వివరిస్తాము.

**3) అన్వయము : ఇది ఏవిధంగా అన్వయిస్తుంది?** ఈ మెట్టులో ఇప్పుడు ఆ వాక్య భాగంలో ఏముందో చూసి, దాని అర్థాన్ని గ్రహించాక అది జీవితానికి ఏ విధంగా అన్వయించబడుతుంది అని ఆలోచిస్తాం.

ఒక డాక్టరును సంప్రదించుటకు వెళ్లినప్పుడు అతడు కూడా ఈ మెట్లనే పాటిస్తాడు.

- ఆయన జాగ్రత్తగా పరిశీలన చేస్తాడు, సమాచారాన్నంతటిని సేకరిస్తాడు. ప్రశ్నలను అడుగుతాడు, నీ ఉష్ణోగ్రత ఎంత ఉందో తన థర్మామీటర్‌తో కొలిచి వ్రాసుకుంటాడు. రక్త పరీక్షలు, ఎక్స్‌రేలు ల్లాంటి పరీక్షలు చేస్తాడు, చేయిపట్టుకొని చూస్తాడు.

- తను సేకరించిన సమాచారాన్ని బట్టి వ్యాధి నిర్ధారణ చేయుటకు తగిన కారణాల కోసం చూస్తాడు.

- రోగి త్వరగా కోలుకొనుటకు తన దగ్గరున్న సమాచారాన్ని బట్టి వ్యాధి నిర్ధారణ చేసి, చికిత్స అందజేస్తాడు.

మొదటి పరిశీలన, తరువాత, వివరణ, ఆ తరువాతే అన్వయం, ఇది క్రమాన్ని పాటించాలి. నీవు ఒక డాక్టర్ దగ్గరకు వెళ్తే నీవేమనుకుంటావు, నీకు బాగా లేదని అతనికి చెబుతావు, అప్పుడు డాక్టర్ నీకు మందులు వ్రాసి ఇచ్చి వాడమని చెబుతాడు. లేదా నీకు ఆపరేషన్ చేయాలని చెబుతాడు. అయితే అతడు నిన్ను పరీక్షించలేదు, ప్రశ్నించలేదు, అలాంటి డాక్టర్‌ను నీవు నమ్ముతావా? నమ్మవు గదా! డాక్టర్ మొదట పరిశీలించి చూస్తాడు, ప్రశ్నిస్తాడు, పరీక్షలు చేస్తాడు అప్పుడు మందులు వ్రాసిస్తాడు. అదే విధంగా బైబిలు అధ్యయనంలో కూడా ఈ మూడు మెట్లు చాలా ప్రాముఖ్యమైనవి.

అలాగే, ఒక నేరాన్ని శోధించే నేరపరిశోధకుడు మొదట స్పష్టంగా లేని నేరాన్ని ఋజువు చేసే అంశాలకై వెదుకుతాడు. శాస్త్రవేత్త కూడా ఇలాగే చేస్తాడు. ఈ ఇద్దరు విషయంలో కూడా అన్వయం సరిగ్గా ఉండాలంటే పరిశీలన, వివరణ పద్ధతులను చక్కగా పాటించాల్సి ఉంటుంది. పరిశీలన దశలో ఎంత కచ్చితంగా ఉంటే ముగింపు కూడా అంత కచ్చితంగా ఉంటుంది. తరచుగా పరిశీలన మెట్టును దాటవేసి వివరణకోసం వెదుకుతాము తరువాత అన్వయానికి పూనుకుంటాం. ఇలాంటి తొందరపాటు తనం వలన పైపై అర్థాన్ని మాత్రమే పొంది లోతైన సత్యాన్ని పోగొట్టుకుంటాం. బైబిలు అధ్యయనంలో పొందాల్సింది పొందలేక పోతాము.

# మొదటి మెట్టు : పరిశీలన

బైబిలు అధ్యయనంలో మొదటి మెట్టు – పరిశీలన, జాగ్రత్తగా చదివిన లేఖన భాగంలో పేర్కొనిన అంశాలకై వెదకుట. ఇది ఆహారాన్ని నెమరువేసినట్లు. ఆహారాన్ని ఎంత బాగా నమిలి మ్రింగితే అంత తేలికగా జీర్ణమౌతుంది. జీర్ణం అవుట బైబిలు అధ్యయనంలో రెండవ మెట్టు. జీర్ణం అయ్యాక పోషకాలను శరీరం పీల్చుకొని వాడుకుంటుంది. అది మూడవ మెట్టు –అన్వయము.

పరిశీలన అనగా కేవలం గమనించడం కాదు. సాధారణంగా పట్టించుకోని విషయాలకై జాగ్రత్తగా వెదుకుట. సరైన రోగ నిర్ధారణ చేసి చక్కటి చికిత్సనందించే విధంగా డాక్టర్ పరిశీలలనే నైపుణ్యాన్ని పొందేలా శిక్షణ ఇవ్వబడుతుంది. నేరపరిశోధకుడు నేరాన్ని ఋజువు పరిచే విషయాలకై పరిశీలనగా గమనిస్తాడు. చూస్తున్నాం అంటే గమనిస్తున్నాం అని అర్థం కాదు. యేసు తన దినాలలో మతనాయకుల గురించి చెబుతూ – "కన్నులుండియు వారు చూడరు, చెవులు ఉండియు వినరు" (మార్కు 8:18). బైబిలోని కొన్ని భాగాలను తరచుగా చూస్తూ ఉంటాం అంతా మనకు తెలుసుననుకుంటాం. లోతైన విషయాలను చూచుటకు, సవివరంగా గమనించుటకు మనం నేర్చుకోలేము, అందువలన అలాంటి వాటిని తరచుగా మనం కోల్పోతున్నాం. వజ్రాలు భూఉపరితలంలో ఉండవు, వాటిని కనుగొనాలంటే లోతుగా త్రవ్వాలి. లోతుగా త్రవ్వి వెదికే వారికే అవి లభ్యమౌతాయి. అలాగే బైబిలు అధ్యయనం విషయంలో కూడాను. బైబిలు అధ్యయనాన్ని నేను మూడు భాగాలుగా విడగొట్టాను: పరిశీలన, వివరణ, అన్వయం. మొదట మనం పరిశీలన గురించి నేర్చుకుంటాం, ఈ పరిశీలనను కూడా చిన్నచిన్న మెట్లుగా విడగొడతాం. పరిశీలన చక్కగా ఎలాగు చేయగలము? ఈ క్రింది మెట్లను అనుసరించుము :

## 1. ప్రార్థన

బైబిలు అధ్యయనాన్ని ఏ విధంగా ఆరంభించాలి అని ప్రజలు అడుగుతూ

ఉంటారు. ఇది మంచి ప్రశ్నే గాని జవాబు ఆశ్చర్యపరుస్తుంది. మన హృదయాలను సిద్ధపరచుకొనుటతో మనం వాస్తవంగా ఆరంభిస్తాము. జీవితంలో అనేక విషయాలకు సిద్ధపాటు అవసరం. కసరత్తు చేయముందు కండరాలను సడలించుకోవాలి లేకపోతే గాయాలపాలైయ్యే అవకాశం ఉంది. నీ ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనుకుంటే, అందుకు కావలసిన పరికరాలను ముందుగా సమకూర్చుకోవాలి. అలాగే ఎక్కడికైన విహారయాత్రకు వెళ్లాలనుకుంటే అందుకు సంబంధించిన ఏర్పాట్లును చేసుకోవాలి. “నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణహృదయముతో యెహోవా యందు నమ్మకముంచు” అని బైబిలు చెబుతుంది (సామె. 3:5).

నీ జీవితంలో ఏదైనా పాపం ఉంటే దానిని ఒప్పుకోవాలి, ఆయన ఆత్మతో నింపమని అడగాలి (1 యోహాను 1:9).

1) నడపింపుకై ప్రార్థించుము (1 యోహాను 1:9)

2) సత్యం కోసం ప్రార్థించుము (యోహాను 8:32)

3) అంతర్ దృష్టికై ప్రార్థించుము (1 కొరింథి 2:10

4) అన్వయం కొరకు ప్రార్థించుము (యాకోబు 1:22-25)

**చిన్న ప్రార్థన :** “పరలోకపు తండ్రీ, నీ వాక్యం యొద్దకు నేను వస్తూ ఉండగా, నీ పరిశుద్ధాత్మ నడిపింపుకై నేను అడుగుచూ ఉన్నాను. నీ సత్యాలకై నా కన్నులను తెరువుము, నీ వాక్యంలోని సత్యాలను గ్రహించే అంతర్ దృష్టినిమ్ము, నేడు నేను నేర్చుకున్న విషయాలను నా జీవితానికి అన్వయించుకునేలా సహాయం చేయుము”.

ప్రార్థన కేవలం మొదటి మెట్టు కాదు మనం అధ్యయనం చేస్తుండగా, నిత్యం చేసేది ఇది. మనం వాక్యాన్ని పఠించిన అనంతరం, దాని నిమిత్తం దేవునికి వందనాలు చెల్లించాలి. జ్ఞానము, అంతర్ దృష్టిని నిరంతరం

అనుగ్రహించుమని ప్రార్థించాలి. నేర్చుకున్న వాటిని జ్ఞాపకం చేసికొని జీవితంలో అన్వయించుకునేలా సహాయం చేయుమని ప్రార్థించాలి.  అవి నీతో పాటే నిలిచి వుండేలా చదివిన వాక్య భాగం నీ మనస్సుల్లోకి హృదములోకి ఇంకిపోవునట్లుగా చేయుమని ప్రార్థించాలి. నీవు అడుగుతూ ఉంటే దేవుడు నీకు బోధిస్తాడు  (యిర్మీయా 33:3, యాకోబు 1:5).

## 2. మొత్తాన్ని పరిశీలనగా చూడుము

నీవు భోజనానికి కూర్చున్నప్పుడు పళ్లెములో వడ్డించిన ఆహార పదార్థాలన్నింటిని ఒక్కసారి మొత్తంగా పరిశీలించి ఏవేవి వడ్డించారో చూస్తావు గదా! అలాగే నీవు దేవుని వాక్యాన్ని భుజించాలనుకున్నప్పుడు చేయాలి. లేఖన భాగాన్ని మొత్తాన్ని చూడుము. చిన్న భాగమైతే అనేకసార్లు ఈ విధంగా చేయుము. ఆరంభంలో 10–15 వచనాలలో మొదలు పెట్టుము. చిన్న భాగాలతో మొదలుపెడితే మంచిది.

ఇంకేమి చేయక నీవు ఎన్నుకున్న లేఖన భాగాన్ని పదె పదే చదువుము. సాధ్యమైతే అనేక రోజులు ఇలాగే చేయుము. సమయం తీసుకోవచ్చును, ముందుకు సాగాలనే ఆతృత ఉండవచ్చును గాని ఇది కీలకమైన పునాది. నీకిష్టమైన చిత్రం వంక అదే పనిగా చూస్తున్నట్లుగా ఉంటుంది. లేదా నీ కిష్టమైనపాటను వింటున్నట్లుగా ఉంటుంది. ప్రతిసారి ఒక క్రొత్త విషయాన్ని గమనిస్తున్నట్లుగా అనిపిస్తుంది – మొదటి సారి మనకు గోచరం కానివి తరువాత గ్రహించ గలుగుతాం.

నేను దూరంగా ఉన్నప్పుడు, నా భార్య నుండి ఉత్తరం వస్తే, నేను మొదట ఉత్తరాన్ని చదివేస్తాను. అధ్యయనం చేయను, విశ్లేషించను. పదే పదే చదువుతూ అస్వాదిస్తాను అది నాలో ఇంకిపోయేలా. తరువాత, నా భార్య  వ్రాసిన వాటిని వివరంగా చూస్తాను. బైబిలు అధ్యయనాన్ని కూడా ఇదే విధంగా చేయాలి. బైబిలు సూచనల చేతి పుస్తకం కాదు, ఆజ్ఞల పట్టిక కాదు లేదా సిద్ధాంత గ్రంథం కాదు. ఇది మనకోసం దేవుడు వ్రాసిన ప్రేమ లేఖ. లోకంలో ఎవ్వరూ ప్రేమించలేని విధంగా మనలను అమితంగా ప్రేమించే దేవుడు వ్రాసిన లేఖ.

దానిని అధ్యయనం చేయుటకు ముందు లేఖన భాగాన్ని పదేపదే చదవాలి. ధ్యానించాలి (కీర్తన 119:97, 1థెస్స 5:17-18). ఒక్కసారి మొత్తం భాగాన్ని చదవాలి, వివిధ రకాల అనువాదాలు ఉంటే చదువుము. నీవు వినేలా గట్టిగ చదువుము నీవు కండ్లు మూసికొని, వింటూ ఉంటే మరొకరు చదివి వినిపించేలా చేసుకొనుము. ప్రార్థనపూర్వకంగా లేఖన భాగాన్ని చదువుము. నీ కిష్టమైన చిత్రాన్ని చూస్తున్నప్పుడు గాని, పాటను వింటున్నప్పుడు గాని నూతనంగా అనుభూతి చెందుచున్నట్లు లేఖన భాగాన్ని పఠించుము. ఇలాగు చేయడం కాలయాపనగా అనిపించ వచ్చును. అయితే ఇది ఎంతో ప్రయోజనకరమైనది.  ఈ మెట్టు, తరువాత మెట్లు నీ బైబిలు అధ్యయనంలో చాలా ప్రాముఖ్యమైనది. నీవు ఆహారాన్ని ఎంత బాగా నమిలితే అంత బాగా అది నీ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బైబిలు అధ్యయనం విషయంలో కూడా ఇది నిజం.

**అభ్యాసము :** బైబిలు అధ్యయనం ఎలా చేయాలో దాని గురించి చదువుట వలన నీకు ప్రయోజనం ఉండదు. నీవు నేర్చుకున్న దాన్ని ఆచరణలో పెట్టాలి వంట చేయడం, కారు నడపడం, కుట్టుపని చేయడం కేవలం పాఠాల ద్వారా తెలుసుకోవడం ద్వారా చేయలేము. వాటిని  అభ్యాసం చేయుట ద్వారా నేర్చుకుంటాము. కాబట్టి నీ బైబిలు అధ్యయాన్ని ఇప్పుడు మొదలుపెట్టుము. అది నీకు కఠినమనిపించినప్పటికి కూడా బైబిల్ అధ్యయనం ఎలా చేయాలో చెప్పే ఈ పుస్తకాన్ని చదువుట ద్వారా బైబిల్ అధ్యాయాన్ని నేర్చుకోలేవు. అభ్యాసం చేయుట ద్వారా నేర్చుకోనగలవు.

ఈ రోజు కీర్తన 1అధ్యాయాన్ని అనేక పర్యాయములు చదువుము. రేపు కూడా అనేక పర్యాయములు చదువుము. నీ కుటుంబానికి బిగ్గరగా చదివి వినిపించుము. నీకు నీవే గట్టిగా చదువుము. వ్రాయుటకు లేదా పరిశోధనకు ఇది సమయం కాదు. కేవలం పదే పదే చదువుము.

## 3. ప్రశ్నలను వ్రాసుకొనుము:

లేఖన భాగాన్ని అనేక సార్లు చదువుట ద్వారా స్పష్టమైన అవగాహన కలుగును గనుక తరువాత పరిశీలన మెట్టును ఎక్కాలి. ప్రశ్నలను అడుగుట ద్వారా దీనిని ప్రారంభించాలి. నీవు లేఖన భాగాన్ని పఠిస్తూఉండగా బహుశా కొన్ని మాటలు పదాల అర్థం ఏ భావనతో వ్రాశాడో, అది ఎందుకు మనకోసం వ్రాయబడిందో లాంటి ప్రశ్నలు తలెత్తుతుంటాయి. పేపర్, పెన్ను తీసుకొని నీ మదిలో తలెత్తే ప్రశ్నలనన్నింటిని వ్రాసి పెట్టుకొనుము. అది ఎంత తేలిక అనిపించినా, కఠినమనిపించినా ఫర్వాలేదు. నీవు ఇంతకు ముందు నుండే బైబిల్ అధ్యయనం చేస్తూ ఉంటే ప్రశ్నలను వ్రాసుకోవలసిన అవసరం లేదు. అయితే అప్పటి వరకు ప్రతి ప్రశ్నను ఒక్కొక్కటిగా వ్రాసుకొనుట మంచిది.

ఎన్ని ప్రశ్నలైతే అన్నింటిని వ్రాసి పెట్టుకొనుము. ఇప్పుడే వాటికి జవాబులు వ్రాసికొనుటకు ప్రయత్నించకుము. జవాబు తేలికే అని అనిపించినప్పటికీ, నీవు ముందుకు కొనసాగుతు ఉంటే అనేక ప్రశ్నలకు జవాబులు వాటంతట అవే దొరుకుతాయి. అయితే నీవు ప్రశ్నించకపోతే, నీవు గమనించినప్పుడు జవాబులను గుర్తించలేవు వాటిని పోగొట్టుకుంటావు. కాబట్టి లేఖన భాగాన్ని మరికొన్నిసార్లు నీవు పఠిస్తూఉండగా, క్షుణ్ణంగా, సృజనాత్మకంగా ఓపికతో ప్రశ్నలను వ్రాసుకొనుటకు జాగ్రత్త పడుము.

ఉదహారణకు, నీవు పౌలు వ్రాసిన ఒక విషయాన్ని గమనిస్తు ఉంటే, ఈ వచనం గురించి ఆతనిని ఏమి అడగాలనుకుంటున్నావో ఆలోచించుము. సరైన ప్రశ్నలను అడుగుట ద్వారా సరైన నిపుణత అభివృద్ధి చేసుకొనుటలోని ప్రాధాన్యతను నేను నొక్కి చెప్పలేను. ఒక డాక్టర్ రోగిలో వున్న లోపాన్ని గుర్తించక ముందు చికిత్స చేయలేడు. అందుకు గాను రోగిని అనేక ప్రశ్నలు అడగాల్సి ఉంది. కొన్ని ప్రశ్నలు రోగినుండి జవాబులు దొరుకుకతాయి. కొన్నింటికి రక్త పరీక్ష, ఎక్స్-రేల ద్వారా దొరుకుతాయి. అలాగే నేరాన్ని పరిశోధించే నేర

పరిశోధకుని విషయంలో కూడా ఇదే నిజం. అతడు కొన్ని ప్రశ్నలను గట్టిగాను, మరికొన్ని ప్రశ్నలను లోలోపల అడుగుతాడు. నీకు సహాయపడు నిమిత్తం కొన్ని ప్రశ్నలను క్రింద ఇస్తున్నాను.

**నిర్వచనం:** పదం లేక, పదజాలము యొక్క అర్థం ఏమిటి? ఉదా: కీర్తన 1లో "దుష్టుల ఆలోచన చొప్పున నడువక" అంటే ఏమిటి?

**కారణం:** కారణం–ప్రభావం పదజాలంతో అలోచించుము. "న్యాయ విమర్శలో దుష్టులు ఎందుకు నిలువ లేరు?" (కీర్తన 1:5). కారణం ఏమిటి?

**ప్రక్రియ:** అది ఎలాగు జరిగింది? చెట్లు తగిన కాలంలో పండ్లను ఇచ్చును అని మనకు తెలుసు (కీర్త 1:3). అయితే వారు ఫలించునట్లుగా క్రైస్తవ జీవితంయొక్క ప్రక్రియ ఏమిటి?

**వివరణ:** వ్యక్తి, స్థలం, ఆలోచన, గుణలక్షణాలు మొదలగు వివరాలను సేకరించుము. కీర్తనలు 1లో విశ్వాసి ఏ విధంగా వర్ణించ బడ్డాడు? అవిశ్వాసి ఏ విధంగా వర్ణించబడ్డాడు? ఇలాంటి వర్ణనలు ఎందుకు వాడబడ్డాయి? వారిని గురించి ఇదేమి చెబుతుంది?

**సరిపోల్చుట:** ప్రజలు, వస్తువులు, సంఘటనలు లేఖన వచనంలోని వింత విషయాల పట్లవున్న పోలికలను, వ్యతిరేకతలను గమనించుము, ఉదా: అవిశ్వాసి పొట్టుతో ఎందుకు పోల్చబడ్డాడు? (కీర్త 1:4). రెండింటికి పోలిక ఏమిటి?

**వర్గీకరణ:** ఆలోచనలను, సంఘటనలు, గుణలక్షణాలను, వర్ణించక విభజించాము. కీర్తన 1లో, ఏ రెండు రకాలైన ప్రజలు వర్ణించబడ్డారు? నేను నా కారును మెకానిక్ దగ్గరకు తీసుకొని పోయినప్పుడు, అతడు నన్ను అడిగే మొదటి ప్రశ్న, సమస్య ఏమిటి? (పరిశీలన). సమస్యకు కారాణం ఏమిటో తెలుసుకొనుటకు నేనిచ్చే జవాబు కోసంకెదురుచూస్తాడు (వివరణ). ఆ తరువాత సమస్యకు పరిష్కారం కోసం పూనుకుంటాడు (అన్వయము).

నేను ఎవరికైనా పాస్టరుగా సలహా ఇచ్చేటప్పుడు కూడా ఇదే విధానాన్ని పాటిస్తాను. అసలు సమస్య ఏమిటో మొదట కనుగొనేంతవరకు ప్రయత్నిస్తాను (పరిశీలన). తరువాత సమస్యను అర్థంచేసుకుంటాను (వివరణ). ఆ తరువాతే నేను సలహాలిస్తాను (అన్వయము). ఎల్లప్పుడు ఈ మూడు మొట్లు ఉండాలి. అదీ కూడా క్రమంగా ఉండాలి.

లోతుగా అధ్యయనం చేయుటకు ప్రశ్నలను అడగాలి. పరిశీలించాక, తరువాత వివరణ కోరాకే అన్వయం చేయాలి.

గుర్తుంచుకొనుము, నీవు ఇప్పుడు ప్రశ్నలను అడుగుతున్నావు, జవాబులు తరువాత వస్తాయి. ఇప్పటికిప్పుడే జవాబులకై తొందరపడి దృష్టిని కోల్పోవద్దు. పంక్తుల ముఖ్య అర్థాన్ని చదువుము. ప్రజల స్థానంలో నిన్ను నీవు ఉంచుకొనుము, వారు ఎలాంటి సందేహాలను వ్యక్తం చేస్తారో పసిగట్టుము. అలాగే ఆ లేఖన భాగాన్ని వ్రాసిన రచయిత నీతో పాటు కూర్చోని ఉంటే నీవు అతనిని ఏమని ప్రశ్నిస్తావో ఆలోచించుము.

వార్త పత్రికలో వార్తలు వ్రాసేవారు ఆరు ముఖ్య ప్రశ్నలను అడిగి జవాబులను రాబట్టేలా శిక్షణ పొందుతారు.

ఎవరు? ఏమిటి? ఎక్కడా? ఎప్పుడు? ఎందుకు? ఎలాగు? బైబిలు అధ్యయనంలో కూడా ఇవి ముఖ్యమైనవి. ఈ క్రింద కొన్ని ఉదాహారణలు ఇస్తున్నాం.

**ఎవరు** వ్రాశారు? అందులో నిమగ్నమై ఉన్నాడా?

**ఎవరికి** వ్రాయబడింది?

**ఏమి** జరుగుచున్నది?

**దేని** గురించి లేఖన భాగం చెబుతుంది?

ముఖ్య అలోచన ఏది?

స్వరం, లేఖన భాగం వరవడి,

--------- పదం యొక్క అర్థం ఏమిటి?

ఇవి ముఖ్య సంఘటనలా?

ముఖ్య పదాలు ? వాటి ప్రాధాన్యతలు?

**ఎక్కడి** నుండి వ్రాయబడింది? **ఎవరికి** వ్రాయబడింది?

ఈ సంఘటనలు **ఎప్పుడు** జరిగాయి?

జరిగిన సమయం యొక్క ప్రాధాన్యత?

బైబిలులో ఇది **ఎందుకు** వ్రాయబడింది?

ఇవి జరిగాయా? ఇవి **ఎలాగు** జరిగాయి?

బైబిలు మిగతా విషయలతో ఇది ఏకీభవిస్తుందా?

నీవు ఈ విధంగా చేస్తుండగా, ఇలాంటి ప్రశ్నల వలె చాలా మట్టుకు ఉన్నాయని నీవు కనుగొంటావు. కొన్నింటిని దేవుడు మనకు తెలియపరచ లేదు గనుక వాటికి జవాబివ్వడం అసాధ్యం. కొన్ని సార్లు ప్రశ్నలను అడగడం మొదలుపెడితే మరిన్ని ప్రశ్నలు తలెత్తుతాయి. నీ బైబిలు అధ్యయనం అంతటితో మరో మెట్టుకు వెళ్తున్నప్పుడు కూడా, ప్రశ్నలను గురించే ఆలోచిస్తూ ఉంటారు. ఆ ప్రశ్నలనన్నింటిని వ్రాసిపెట్టుకోవాలి. వాస్తవానికి ఒక ప్రశ్నకు జవాబివ్వగానే, ఆ జవాబే మరిన్ని ప్రశ్నలను లేవనెత్తుతుంది.

ఈ మెట్టునుండి మరో మెట్టుకు త్వరపడి వెళ్లకుము ఈ మెట్టు సరైన అవగాహన కలిసి ఉంటేనే మరో మెట్టులో లాభం పొందుతాం. జవాబు పొందక ముందే ప్రశ్నలను అడగాలి. ప్రశ్నిస్తూ జవాబులు పొందతూ బైబిల్ లేఖన భాగాన్ని

అర్థం చేసుకోలేక పోతే నీవు సరిగ్గా అన్వయించుకోలేవు.

**అభ్యాసము:** కీర్తన 1ని అధ్యయనం చేయుటకు కొంత సమయాన్ని గడుపుము. నీవు జవాబులు పొందాలనుకున్న విషయాలకు ప్రశ్నలను వ్రాసికొనుము. బైబిలు అధ్యయాన్ని త్వరత్వరగా ముగించుట కంటె బైబిలు అధ్యయనాన్ని సరిగ్గా చేయడం ముఖ్యం. నీకు ఏలాగు ఉందో తెలుసుకొని సరైన చికిత్స నిమిత్తం డాక్టర్‌ను కంగారు పెట్టవు కదా! అదేవిధంగా బైబిలు అధ్యయనం చేసెటప్పుడు కూడా నెమ్మదిగా వెళ్లుము. పైన కొన్ని ప్రశ్నల ఉదాహారణలు ఇచ్చాను. వాటిని నీవు వ్రాసిపెట్టుకొనుము. గాని వాటికి తోడు మరికొన్ని ప్రశ్నలను అడుగుము. ఉదాహరణకు యూదుల కీర్తనల గ్రంథంలో మొదటి కీర్తనగా ఉండుటకు దీనినే ఎందుకు ఎన్నుకున్నారు? దేనిని మరచిపోకూడదు. "ధన్యుడు" అనే మాటకు అర్థం ఏమిటి? 15 లేదా 20 ప్రశ్నలను వ్రాసిపెట్టుకొనుము.

## 4. భాగాలను గమనించుము

మొత్తం భాగాన్ని పరిశీలించాక, ప్రశ్నించడం ఆరంభంచుము ప్రశ్నలను వ్రాసుకుంటూ ఉండుము, ఆగకూడదు. తరువాత లేఖన భాగాన్ని చిన్న చిన్న భాగాలుగా విభజించుము. నీవు భోజనం చేసెటప్పుడు ఆహారాన్ని మొత్తం ఒకే సారి నోటిలో కుక్కవు గదా! ముద్దలు ముద్దలుగా చేసికొని నోట్లో పెట్టుకుంటాం నీవు అధ్యయనం చేస్తున్న భాగాన్ని కూడా చిన్న చిన్న భాగాలుగ విభజించుము.

నీవు అధ్యయనం చేస్తున్న లేఖన భాగాన్ని పెద్ద పెద్ద విభాగాలుగా విభజించుము. ఈ విభాగాలను చిన్న చిన్న భాగాలుగా చేయవచ్చును. దీనినే సంక్షిప్త పరచుట అంటారు. ఈ సంక్షప్త వివరణ మార్పులు చేర్పులతో మెరుగౌతు ఉంటుంది గాని ఇది ఆరంభం మాత్రమే ముగింపు కాదు. శీర్షికను ఇచ్చుచు పేర్లు పెట్టుటకు ఈ విధానం ఉపయుక్తంగా ఉంటుంది. వివిధ భాగాల మధ్య వున్న సంబంధన్ని ఇది సూచిస్తూ, విషయ ప్రవాహాన్ని మన ఆలోచనకు అందిస్తుంది. నీ పరిశీలనకు ఇది మెరుగులు దిద్దుతుంది. పంక్తుల మధ్య అర్థాన్ని గ్రహింపజేస్తుంది. ప్రశ్నల పట్టికను మరచి పోకూడదు సుమా!

నేను పనిచేసే టేబుల్ మీద అనేక కాగితాలు ఉంటాయి. అవసరమైనప్పుడు ఒక్కటి దొరకదు. కాబట్టి విషయాన్ని బట్టి దానికి సంబంధించిన కాగితాలను ఒక్కచోట చేర్చి చుట్టలో కట్టి వాటి మీద పేరు వ్రాస్తాను. అలా చేస్తే నాకవసరమైనప్పుడు వెదుక్కోవడం సులభం. బైబిలు అధ్యయనం విషయంలో కూడా ఇది నిజం. అనేక వచనాలు, అనేక మైన ప్రశ్నలుంటాయి. లేఖన భాగాన్ని చిన్న చిన్న భాగాలుగా విభజిస్తే, ఒక్కొక్క భాగాన్ని విపులంగా అధ్యయనం చేయుటకు తేలికగా ఉంటుంది. సత్యం వాటి ద్వారా ఏ విధంగా తేటతెల్ల మౌతుందో మనం గ్రహించగలము.

నీవు బైబిలును ఇతరులకు బోధించాలను కుంటే బైబిలు అధ్యయనం నీవు ముందు ఈ విధంగా చేయాలి? దేవుని వాక్యన్ని కొంచెం కొంచెం వారికి అందించగలవు. ఒకే సారి నోటి నిండా కుక్కకూడదు. అది పని చేయదు మొత్తం అధ్యయాన్ని అధ్యయనం చేసేటప్పుడు పెద్ద భాగాన్ని చిన్న చిన్న విభాగాలుగా విభజించడం ఎంతో సహాకారిగా ఉంటుందని తెలుసుకుంటావు.

ఒక వ్యక్తి తన ఇంటిని మార్చుటకు ముందు వస్తువులనన్నింటిని ఏ విధంగానైతే మూటకట్టుకుంటాడో అలాగే వంట గది సామాగ్రిని ఒక చోట, పడక గది సామాగ్రిని ఇంకోచోట మూట కడతాడు కదా! బోధించుటకు ఒక భాగాన్ని ఎన్నుకొని సంక్షిప్త వివరణ వ్రాసుకోవడంలో వున్న ప్రాధాన్యతను నేనే వివరించలేను. **“దేవుని వాక్యాన్ని ఏ విధంగా ప్రకటించాలి**” అనే నా గ్రంథంలో అనేక విషయాలను వివరించాను.

నీవు ప్రశ్నలను వ్రాసుకోవడం మరచి పోకూడదు. జవాబులను వ్రాయుటకు ఇది సమయం కాదు. జవాబులు దొరుకుతు ఉంటాయి గాని అప్పుడే వాటిని వ్రాసుకోకూడదు.

**అభ్యాసము:** కీర్తన 1 సంక్షిప్త వివరణను నీవు వ్రాసిపెట్టుకొని ఉండవచ్చును ఇప్పుడు ఒక సారి చూడుము. కీర్తన 1 ని ఎన్ని భాగాలుగా విభజించావు 2 లేదా 3 వాస్తవానికి 2 లేదా 3 భాగాలుగా విభజించ వచ్చును దేవుడు నీకు ఏమి చూపిస్తున్నాడో, నీవు ఏ విధంగా చూస్తున్నావో దాని మీద ఆధారపడి ఉంటుంది. బైబిలు అధ్యయంలోని కొన్ని భాగాలలో ఇది సరైనది, ఇది సరైనది కాదు అని చెప్ప జాలము. ప్రతి వారు తమకు తోచినంతగా విభజించుకోవచ్చును. నీవు కీర్తన 1ని ఎన్ని భాగాలుగా విభజించావు? ఏ ఏ వచనాలను వాటితో చేర్చావో ఒక్క సారి చూడుము.

## 5. వివరాలను గమనించుము

దేవుడు నీ కంచంలో వడ్డించబడిన భోజనాన్ని చిన్న చిన్న ముద్దలుగా చేశాడు కాబట్టి ప్రతి ముద్దను బాగా నమిలి మ్రింగేలా జాగ్రత్తపడుము. నోటినిండా ముద్దను కుక్కవద్దు, నమలడం ఇబ్బందికరంగా ఉంటుంది. సంక్షిప్త వివరణ వలన కలిగే ప్రయోజనం ఇది. ప్రతి భాగాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయుటకు చిన్న చిన్న భాగాలుగా విభజించాల్సి ఉంటుంది.

ఇప్పుడు ప్రతి చిన్న భాగాన్ని పరిశీలనగా చూడుము. ఇక్కడ నీకు సహాయ పడుటకు కొన్ని సూచనలను ఇవ్వనివ్వండి. మొదటిసారిగా ఆ లేఖన భాగాన్ని చూస్తున్నట్లుగా ఆ భాగాన్ని చూడుము. నీవు ఇంతకు ముందెన్నడు బైబిలును చదువలేదన్నట్లుగా లేదా లేఖనాలపట్ల ఎలాంటి అవగాహన లేని పసిపిల్లాడిలా భావించుకొనుము. ఇలా చేయుట ద్వారా తాజాగా ఆరంభించుటకు దోహద పడుతుంది. లేఖన భాగాన్ని మించి ఆలోచించకుండా ఉండగలవు లేదా క్రొత్త విశ్వాసుల గుంపుకు నీవు ఈ లేఖన భాగాన్ని బోధస్తున్నావని అనుకొనుము. వారు నిన్నే ప్రశ్నలను అడుగుతారు. ఆ ప్రశ్నలు నీ అధ్యయనానికి తాజాతనాన్ని తీసుకొని వస్తాయి. తాజాతనాన్ని తెచ్చే మరో విధానం నీ స్వంత మాటల్లో లేఖన

భాగాన్ని వ్రాసుకొనుము. ఇది నీకు ఎంతో సహాయకరంగా ఉంటుంది ఎందుకంటే ఈ భాగాన్ని గురించి నీకు ఏమి తెలియదో చూపిస్తుంది. అయితే గుర్తుంచుకొనుము, నీకు ఏమి లెలియదో నీవు కనుగొనేంతవరకు (ఆ ప్రశ్నలను వ్రాసిపెట్టుకొనుము) వాటి కోసం నీవు జవాబులను కనుక్కోలేవు. నీ ప్రశ్నలనన్నింటికి జవాబు దొరకక పోవచ్చును అలాగు ఎవరికి దొరకవు. అయితే, నీ అధ్యయనం కొనసాగుతూ ఉండగా, నీవు దేవుని వాక్యాన్ని నేర్చుకొనుచుండగా వాటిలో చాలా మట్టుకు జవాబులు పొందగలవు.

ఒకవేళ ఇది నీకు క్రొత్తవైతే ఓపికతో ఉండుము. ఒక పసిపాప తినుటకు నేర్చుకొనునట్లు, పాప మొదటి సారిగా సరిగ్గా నోట్లోకి అన్నం ముద్ధను పెట్టుకోలేదు, ఎవ్వరం కూడా అలా చేయలేము అయితే – ప్రయత్నించడం మానవద్దు. రోజుకు కనీసం కొన్ని నిమిషాల పాటైనా అధ్యయనానికి పూనుకొనుము, ఫలితాలు చూసి నీవే విస్తుపోతావు. బైబిలు అధ్యయనం అనేది నైపుణ్యంగల పని వంటచేయడం, వ్యవసాయం చేయడంలో నీవు మొదలు పెట్టాక చాలకాలం తరువాత నైపుణ్యాన్ని సంపాదించుకోగలము. నీవు బైబిలు అధ్యయన నైపుణ్యాన్ని అభివృద్ధి చేసికొనుచుండగా, నీవు త్వరితంగా, ప్రభావవంతంగా అధ్యయనం చేయగలవు. ప్రస్తుతానికి, బైబిలు అధ్యయనానికి మొదటి ప్రాధాన్యతనివ్వాలి.

ఆలాగు నీవు చేస్తూ నుండగా, ప్రశ్నలను వ్రాసుకుంటూ ఉండాలి, మరచిపోవద్దు – సంక్షిప్త వివరణను మార్పులు చేర్పులు చేయుటకు వెనుకంజ వేయవద్దు. ఆ లేఖన భాగాన్ని చక్కగా అర్థంచేసుకొనుటకు సారంశాన్ని కనుగొనుటకు నీవు ప్రయాసపడుచున్నావు.

ఈ క్రింద ఇవ్వబడిన నియమాలను గమనించుము :

**1. పోలికలు :** ఒక ఆలోచనను మరో ఆలోచనతో పోల్చి చెప్పడం ద్వారా వర్ణించుటకు ప్రయత్నిస్తాము. అలాంటి పోలికలను లేఖన భాగంలో ఉన్నాయో లేవో లేఖన భాగాన్ని గమనించుము. "వలె", "నట్లు" కీర్తన 42:1.

**2. భిన్నత్వం :** వ్యతిరేక పదాలు, అర్థాలు పోలికలకంటే ఎక్కువగా భిన్నత్వాలను మన మనసులు గ్రహించగల్గుతాయి.

"గాని, అయినా, అయినప్పటికీ, కాకపోతే, అంతకంటే ఎక్కువ" లాంటి మాటలను గమనించుము. మార్కు 6:22-23.

**3. మళ్లీ మళ్లీ చెప్పడం -** ఒక విషయాన్ని నొక్కి చెప్పటం ద్వారా వివరించడం, అలాంటి నొక్కి చెప్పే పదాలను, పదజాలాలను గమనించుము. ఎఫెసీ. 6:11-14.

**4. హేతు బద్ధత :** మనం వ్రాసినా, మాట్లాడినా ఆజ్ఞాపిస్తాము, సలహాలిస్తాము లేదా హెచ్చరిస్తాము వాటికి తగిన కారణాలను, ఉద్దేశాలను, ఋజువులను లేదా ఫలితాలను కూడా చూపుతాము. అలాంటి హెచ్చరికలను జాగ్రత్తగా గమనించుము. ఎందుకంటే అవి ఎంతో ప్రాముఖ్యమైనది. కారణం ప్రభావం యొక్క సంబంధాన్ని గమనించుము. రచయిత ఒక స్థితిని వర్ణించి, దానికి కారణాన్ని ఇస్తాడు. "ఎందుకంటే" (కారణం లేదా ఫలితం), "అందువలన" (సారాంశం, ముగింపు) "ఒకవేళ" (చర్యకు పురికోల్పే స్థితి).

**5. సాధారణంగా చెప్పుట :** విషయాలను క్రమంగా వ్రాసుకోవడం ప్రాముఖ్యమైన విషయం. కొన్నిసార్లు రచయిత ఒక సామాన్య విషయాన్ని చెప్పి దానికి వివరణ నిస్తాడు (ఉదాహారణలతో) లేదా కొన్ని సార్లు ఆలోచనల పరంపరను ఇది సామాన్య ప్రకటనగా సారాంశీకరిస్తాడు.

**6. ఆలోచనలలో పురోగతి :** పట్టికలో పొందుపరచిన అంశాలను గమనించి, అందులోని అంశాలు ఏవిధంగా పురోగతి చెందాయో గమనించుము.

**7. ప్రశ్నలు :** ఒక సమస్యను పరిష్కారం లేదా సారంశం సవాలు కొరకు రచయిత ప్రశ్నలను వాడవచ్చును.

**8. వ్యాకరణ నిదర్శనం -** క్రియాపదాలు, విభక్తాలు, సంధులు మున్నగు వ్యాకరణ సంబంధిత విషయాలను గమనించుము. దేవుడు ప్రతి పదాన్ని, కాలాన్ని ఒక కారణం తోనే ఎంపిక చేశాడు. వ్యాకరణ పాఠాల నిమిత్తం నీ బైబిలును

వాడుకొనుము. “అయినప్పటికీ, అయినా “వలే” నిజంగా, ఆఖరికి, “ఇదిగో” మున్నగు పదాలను గమనించుము.

**9. కాలాన్ని గురించి చెప్పే మాటలు-** ఎప్పుడు, అప్పుడు, అప్పటి వరకు, ఉండగా, దీని తరువాత వెంటనే లాంటి మాటలు కాల క్రమాన్ని వివరిస్తాయి. విషయాలు సంభవించిన క్రమం ముఖ్యమైనది. తేనే టీగలు, సీతాకోక చిలుకలు రెండు కూడా పుప్పడి రేణువుల మీద ఆధారపడి జీవిస్తాయి. అయితే సీతాకోక చిలుక కేవలం పువ్వు పై భాగంలోని రసాన్ని మాత్రమే పీల్చి ఎగిరిపోతుంది గాని తేనే టీగ లోపలినుండి జుర్రుకుటుంది. శీతాకాలం రాగానే సీతాకోక చిలుక చనిపోతుంది గాని తేనే టీగలు చనిపోకుండా తమ ఆహారాన్ని సమకూర్చుకుంటుంది. మనం కూడా తేనే టీగల వలె ఉండాలి. దేవుని వాక్యాన్ని లోతుగా అధ్యయనం చేయాలి. నెమ్మదిగా మొదలు పెట్టి కొనసాగించాలి. ఆయన వాక్యాన్ని జాగ్రత్తగా చదివే వారికే దేవుని శ్రేష్టమైన గనులు దక్కుతాయి. పైకి సీతాకోక చిలుకల వలె వాలి ఎగిరిపోతే ఏమి దొరకదు.

**అభ్యాసము 1** కీర్తన అధ్యయనాన్ని కొనసాగించుము. ప్రతి పదం, పదజాలము, వచనాన్ని గమనించుము. దానికంటె ముందు ఆలోచించిన విషయాన్ని చూడుము నీవు చూస్తున్న భాగాన్ని పూర్తిగా గ్రహించేంత వరకు ముందుకు వెళ్లకుము.

**అభ్యాసము -2** నీవు ఎలా పరిశీలించాలో నేర్చుకున్నావు గనుక, మరో లేఖన భాగాన్ని చూద్దాం. ఇప్పుడు తేలికగా ముగించగలవు. మార్కు 5:1-13- అనేకసార్లు చదువుము. 20-25వరకు ప్రశ్నలను వ్రాసుకొనుము. తరువాత వివరణకు

వెళ్ళుము.

# రెండవ మెట్టు : వివరణ

ఇంత వరకు మనం బైబిల్ అధ్యాయనంలో మొదటి మెట్టు పరిశీలన అనే అంశాన్ని గురించి మాట్లుడుకున్నాం. ఇది చాలా ప్రాముఖ్యమైన మెట్టు గనుక చాలా కచ్చితంగా చేయాలి. ఇది భవనానికి పునాది లాంటిది. నీవు పునాది విషయంలో తొందరపడితే, మొత్తం భవంతి మీద ప్రభావం చూపుతుంది. అలాగే బైబిల్ అధ్యాయనంతో కూడా పరిశీలన ఎంత చక్కగా జరిగితే వివరణ అధ్యాయనం అంత చక్కగా ఉంటుంది.

సరే, ఇప్పుడైతే మనం మరో మెట్టు వివరణకు వద్దాం. నీవు ఇంతకు ముందు వ్రాసుకున్నా ప్రశ్నలకు జవాబులు దొరుకుతాయి. ప్రశ్నల పట్టికలోకి మరికొన్ని ప్రశ్నలు వచ్చి చేరుతాయనుకోండి, సంక్షిప్త వివరణ మారుతూనే ఉంటుంది, ప్రశ్నలను అడిగి పరీక్షలను చేయించిన డాక్టర్ వలే నీవు ఇప్పుడు ఉన్నావు. ఇప్పుడు పరీక్షల ఫలితాలు అర్థాన్ని గ్రహించగల్గుతావు.

వివరణ ఎప్పుడు మొదలు పెట్టారో ఎలాగు నీవు ఎరుగ గలవు? ప్రశ్నలను అడుగుతూ, సంక్షిప్త వివరణ వ్రాసుకుంటూ, మరింత వివరాలకోసం వెదకుతూ పరిశీలన పనిని పూర్తిచేశానని నీకు అనిపించినప్పుడు వివరణ ప్రక్రియ మొదలౌతుంది. పరిశీలిస్తున్నప్పుడే వివరణకు వెళ్లవద్దు, తానే అప్పుడు వివరణ మెట్టులో ఉండి అన్వయానికి వెళ్లుటకు త్వరపడకూడదు ఈ లేఖన భాగం ఏ విధంగా అన్వయించబడుతుందనేది తరువాత వస్తుంది. దానిని గురించి ఇప్పుడే ఆలోచించకూడదు. వివరణ పూర్తి అయ్యేదాక ఓపికతో కనిపెట్టుకొని యుండుము.

నా చిన్నతనంలో నేను నా సహోదరీ కేక్‌లను తయారు చేయుటకు బెర్రీ పండ్లను ఏరుకునే వారము. మా అమ్మ వాటితో కేకులను తయారు చేసి ఇచ్చేదాక, త్వరగా తినాలనే ఆత్రుత నన్ను తొందరపడేలా చేసేది. ఆ తరువాత కాలంలో అందుకు నేనెంతో విచారించాను. బెర్రీపండ్లను అలాగే తినడం కంటే వాటితో ఏదైనా తినుబండారాన్ని చేసుకొని తినడం శ్రేష్టం. బైబిలు అధ్యయనంలో కూడా,

నీవు నేర్చుకున్న ప్రతి దానిని జీవితంలో అన్వయించుకోవాలనుకోవడం సహజమే గాని ఓపిక పట్టాలి. లేఖన భాగం యొక్క పూర్తి పాఠం నీకు తేటతెల్లమైయ్యాక అన్వయించుకుంటే అది ఇంకా బాగుంటుంది.

పరిశీలనలో, లేఖన భాగం రచయిత నీ ఎదుటే కూర్చొని ఉన్నాడనుకోవాలని ముందుగానే చెప్పాను. అట్లాగైతే నీవు అతన్ని ఏ ప్రశ్నలు అడుగుతావు? ఇప్పుడు వివరణ సమయంలో అప్పటి శ్రోతల స్థానంలో నిన్ను నీవు ఉంచుకొనుము. వారు ఆ లేఖన భాగాన్ని ఏ విధంగా అర్థం చేసుకొని ఉంటారు? దాని భావం ఏమై ఉంటుందని భావించారు? వివరణ కోసం ఇది చాలా ప్రాముఖ్యం.

**1. నీ పనిని వ్యవస్థీకృతం చేయుము, భద్రపరచుకోనుము:** డాక్టర్ నిన్ను పరీక్షించాక, ఆయన పరిశీలించిన దానిని వ్రాసిపెట్టుకుంటాడు. ఏదైన నిర్ణయానికి వచ్చుటకు ఇది అవసరం, అంతేగాకుండా భవిష్యత్‌లో రెఫరెన్స్‌కోసం కూడా అవసరమే. న్యాయవాది విషయంలోను, నేర పరిశోధకుని విషయంలో ఇది నిజము. సమాచారాన్నంత మనం జ్ఞాపకం పెట్టుకోలేము కాబట్టి ఒక పేపరుమీద లేదా కంప్యూటర్‌లో నమోదు చేసుకొని భద్రపరచుకోవాలి.

రెండు విధాలుగా ఈ పని చేయవచ్చును. చేవ్రాతతో వ్రాసుకోవచ్చును లేదా పేపర్ మధ్య భాగంలో టైప్ చేయవచ్చును. ఇరువైపుల నోట్స్‌ను వ్రాసుకోవచ్చును. కంప్యూటర్‌లో అయితే వచనాలను 'కట్', చేసి పేస్ట్ చేసుకోవచ్చును తరువాత ప్రింట్ తీసుకోవచ్చును. నా దగ్గర 30 ఏండ్ల క్రితం ఉన్న నోట్స్‌కూడా ఉన్నవి. ఇప్పటికి వాటిని వాడుతునే ఉన్నాను. మరో విధానం టైప్ చేస్తున్నప్పుడు వాటిపై వ్రాస్తూనే ఉండడం.

మరోవిధానం టైపు చేస్తున్నప్పుడు పంక్తి పంక్తికి మధ్య ఎక్కువ ఖాళీ స్థలాన్ని వదలడం. వివిధ రకాలైన రంగులను వాడితే మంచిది. కథలకు ఆకు

పచ్చ, ముఖ్య తలంపులకు ఎరుపు, అదే విషయాన్ని చెప్పే బైబిలు వచనాలకు నీలిరంగు వాడితే మాంచిది. ముఖ్య పదాలను గుర్తించుటకు క్రింద గీత గీయుము. అయితే నీ నోట్స్ బాగా ఉండేలా చూసుకొనుము.

కంప్యూటర్‌లో ఉంచుకోగల్గితే నీ నోట్స్‌ను మరీ మంచిది. టైప్ చేయవచ్చును, కాపీ, పేస్ట్ చేయవచ్చును, మధ్యలో ఎక్కువ ఖాళీ స్థలాన్ని వదలవచ్చును

నీ నోట్స్ ఏ విధంగా వ్యవస్థీకరిస్తావో నీ ఇష్టం అయితే అవి నీకు భవిష్యత్‌లో ఉపయోగపడాలి. కొందరు బైబిలులో వ్రాస్తుకుంటారు గాని ఇది అందరికి సాధ్యపడదు, అందుకు ప్రత్యేకమైన బైబిలు కావల్సి ఉంటుంది, పంక్తుల మధ్య, ఇరువైపులా ఖాళీ ఉండాలి.

**అభ్యాసము:** మార్కు 5:1–3, ను అధ్యయనం చేస్తున్నావు గనుక, నోట్స్‌ను పేపరు మీద గాని, కంప్యూటర్ లో గాని వ్రాసుకుందాం. నోట్స్‌ను నమోదు చేయుటకు పైన ఉదాహరించిన విధానాలను వాడుతూ ఈ పనిచేయుము.

**2. సందర్భోచితంగా సమస్తాన్ని ఉంచుము:** బైబిలు అధ్యయనం చేసేటప్పుడు మనం నేర్చుకోవలసిన అతి ముఖ్యమైన ప్రశ్నలు సమస్తాన్ని సందర్భోచితంగా ఉంచాలి. చెప్పబడే విషయాన్ని అర్థం చేసుకొనుటకు అది లంగరు వలె పని చేస్తుంది. సందర్భం లేకుండే పదం లేదా వచనం ఏదైనా ఏ అర్థంతోనైనా ఉపయోగించవచ్చును. సందర్భాన్ని దృష్టిలో పెట్టుకుంటే అర్థాన్ని తేలికగా గ్రహించవచ్చును, సమయం, స్థలం యొక్క సంబంధాన్ని సందర్భం ఇస్తుంది.

ఎగిరే విమానంలోంచి  ఒక విలువైన పరికరం జారి క్రిందవున్న పొదలో పడిపోయింది. పైలెట్ సమీపంలో విమానాన్ని దించి ఆ పరికరం కోసం పొదల్లో వెదకసాగెను. తన కిట్‌ను తీసివేసి ఆ పొదమీద పరచి మళ్లీ ఆ పొలంపైన విమానాన్ని నడిపించాడు. తన కోటకు దగ్గరలో ఎటువైపున ఆ పరికరం ఉందో గుర్తుంచేందుకు ఇది వీలు కలిగిస్తుంది. తరువాత పై నుండి పరికరాన్ని చూసి, అది కోటకు ఎటువైపున పడివుందో తెలుసుకొని, విమానాన్ని దించి, తాను దిగి ఆ పొదల్లో పడి ఉన్న విలువైన పరికరాన్ని కనుక్కోగలిగాడు. బైబిలు అధ్యయనం కూడా అలాంటిదే. సందర్భం మనకొక గుర్తును ఇస్తుంది, పోల్చుకునేందుకు లంగరు వలె అది పని చేస్తుంది.

సినిమాహాల్‌లో సినిమా చూస్తున్నావనుకొనుము. జరుగుచున్న సంఘటను ఎక్కడ జరుగుచున్నదో తెలియజేసే సందర్భం ఏదీ లేదనుకొనుము, ఆ సినిమాను అర్థం చేసుకోవడం ఎంత కష్టమో ఊహించుకొనుము. సందర్భం తేలియకపోతే సంఘటనలకు గల సంబంధం అర్థంకాక జుట్టు పీక్కోవలసి వస్తుంది.

**ఏ) లేఖన భాగం సందర్భం :** బైబిలులోని ఏ వచనం, లేఖన భాగం ఒంటరిగా ఉండదు. సందర్భాన్ని బట్టి దానిని చూడాలి. నీవు నీ గదిలోకి వెళ్లీ చూడాలి. అక్కడనే స్నేహితులు మాట్లాడుకుంటున్నారనుకొనుము, నీవు వారి యొద్దకు వెళ్లి వారు ఏమి మాట్లాడుకుంటున్నారో తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తావు. వారి మాటల్లో ఏదో ఒక పదమో లేక ఒక వచనమో వింటే వారు మాట్లాడుకుంటున్నది ఏమిటో గుర్తించడం కష్టం కదా! అలాగే బైబిలు లేఖన భాగాన్ని గ్రహించాలంటే, దానికి ముందు, వెనుక జరిగిన సంఘటనలను చూడాలి. వివరంగా తెలుసుకోవలసిన అవసరం లేదు. మనం అధ్యయనం చేస్తున్న లేఖన భాగం ముందు రచయిత ఏమి చెప్పాడో చూడాలి. ఉదా: యెషయా 53:5 ఇలాగు చెబుతుంది – ఆయన పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది, చాలా మంది ఈ భాగాన్ని శారీరక స్వస్థతకు అన్వయిస్తారు గాని దానికి ముందున్న

వచనంను చదివితే అది ఉద్యేగపరమైన, ఆధ్యాత్మిక స్వస్థత గురించినదని చూపిస్తుంది.

మరో ముఖ్యమైన విషయం, ఆ అధ్యాయం లేదా గ్రంథం ఏమి చెబుతుందో కూడా చూడాలి. “నేను అనుదినం చనిపోతున్నాను” అని 1 కొరింథి 15:31లో పౌలు చెబుతున్నాడు – ఆ ఒక్క వచనాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకుంటే అధ్యాత్మికంగా ప్రతిరోజు తనకు తాను చనిపోతున్నాడనే భావన కలుగుతుంది. అయితే లేఖన భాగం యొక్క సందర్భాన్ని గమనిస్తే శారీరక మరణాన్ని సూచిస్తుంది. (4–8, 12–17, 20–23, 35–42, 56–57 వచనాలను చూడండి).

మరొక ఉదాహారణ ప్రకటన గ్రంథం 3:20, యేసు తలుపు నొద్ద నిలువబడి తడుతున్నాడు అనే విషయాన్ని చదువుతాం. రక్షణను వారికి అందించుటకు యేసు ప్రజల యొద్దకు వస్తున్నాడనే అర్థాన్నిస్తుంది. అయితే సందర్భాన్ని గమనిస్తే, ఆయనకు వ్యతిరేకంగా వెళ్లిన వారిని గురించి ఆ విధంగా వ్రాయబడిందని సందర్భం సూచిస్తుంది. ఆయన కోసం జీవించుటకు సంఘం తన అంకిత భావాన్ని నిరూపించుకోవాలని ఆయన కోరుతున్నాడు. యోహాను 6:1–5లో యేసు ఫిలిప్పుతో ఇంత మందికి ఆహారము ఎక్కడినుండి తీసుకొని రాగలము? అని అనెను. ఫిలిప్పు ఆ ప్రాంతానికి చెందినవాడు గనుక ఆహారం దొరికే స్థలం అతనికి తెలుసుననే ఉద్దేశంతోనో లేదా ఎలాంటి వత్తిడికి గురికాకుండా నెమ్మది ఉన్నందువల్లనో అడిగి ఉండొచ్చని కొందరి భావన. అయితే 6వ వచనాన్ని మనం చదివినట్లయితే మనకు జవాబు దొరుకును.

మరో ఉదాహారణ యోహాను 16:7. ఇందులో, పరలోకానికి ఆరోహణమైయ్యాక ‘సహాయకుని’ పింపిస్తానని యేసు చెప్పెను. ఆ సహాయకుడు ఎవరో అని మనం ఊహించవచ్చును లేదా యోహాను 14:26లో చూస్తే ఆ సహాయకుడు పరిశుద్ధాత్ముడు అని ప్రభువే సెలవిచ్చెను.

నీవు ఒక వీధిలో నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు ఒక కాగితపు ముక్క నీకు కనబడింది, ఒక ఉత్తరం యొక్క మధ్యభాగం అది, ముందు భాగం, వెనుక భాగం లేదు, ఎవరికి వ్రాయబడిందో, ఎవరు వ్రాశారో నాకు తెలియదు. ఈ మధ్యకాలంలో వ్రాయబడిందా లేదా చాలా రోజుల క్రితంలో వ్రాయబడిందా తెలియదు, ఎక్కడి నుండి వ్రాయబడిందో తెలియదు. అందులో వ్రాయబడిన అంశాన్ని కచ్చితంగా తెలుసుకోవాలంటే ఇవన్నీయు ప్రాముఖ్యమే. అయితే దొరికిన సగం ముక్కతో మొత్తాన్ని తెలుసుకోగలను అనుకోవడం మూర్ఖత్వము. బైబిలు అధ్యయనం విషయంలోను ఇది సత్యము.

**అభ్యాసము :** మార్కు 5:1–13 సందర్భాన్ని చూడుము. ఇప్పటివరకు మార్కు దేనిని గురించి వ్రాస్తున్నాడు? దీనికంటె ముందు కథ ఏమిటి? దీని తరువాత ఏమి జరిగింది? మార్కు సువార్తను గురించి, దానిని వ్రాసిన మార్కు గురించి నీకేమి తెలుసు? మార్కు సువార్తను గురించి తెలుసుకోవాలంటే బైబిలు అధ్యయన గ్రంథాలను లేదా నేను వ్రాసిన "బైబిలు సంక్షిప్త వివరణ" అనే గ్రంథాన్ని వాడుకొనుము. మార్కు సువార్త ప్రవాహంలోకి మార్కు 5:1–13 ఎలాగు సరిపోతుంది?

**బి. భౌగోళిక సందర్భం :** అధ్యయనం చేస్తున్న లేఖన భాగం ఏ భౌగోళిక స్థలాన్ని గురించి చెబుతుందని పరిశీలించాలి. జరుగుచున్నదానిని తెలుసుకొనుటకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. నీ దగ్గర ఒక పాత పుస్తకం ఉందనుకొనుము, అందులో డైరీకి సంబంధంచిన కొన్ని పేజీలు ఉన్నాయనుకొనుము, అందులోని మాటలు ఏ దేశంలో వ్రాయబడినవో తెలుసుకోవడం ముఖ్యం. భౌగోళిక సందర్భం లేకుండా గ్రహించడం కష్టం. మత్త. 19:1–9 మంచి ఉదాహారణ, ఇక్కడ మత నాయకులు విడాకులను గురించి యేసుకు సవాలు విసురుతారు. ఈ మాటలను యేసు నేటి క్రైస్తవులను గురించిన మాట్లాడుచున్నడాని కొందరు నేడు వివరిస్తారు

గాని అది సత్యదూరం. ఈ మనుష్యులలో ఈ అంశాన్ని గురించి ఎందుకు ముందే యేసు చర్చించాడని మనం చూస్తాము (మత్త 5:27-32). అలాంటప్పుడు మరొక సారి ఎందుకు యేసును వారు తిరిగి ప్రశ్నిస్తున్నారు? వారికి తెలియదని కాదు, జవాబు తెలిసినప్పటికి మరల అడగడం దేనికి? ఎందుకనగా హేరోదు అంతిపాస్ పరిపాలన క్రింద ఉన్న భూభాగంలోకి యేసు ప్రవేశించాడు, ఈ మధ్యకాలంలోనే హేరోదు బాప్తీస్మమిచ్చు యోహానును శిరశ్ఛేదనం చేయించాడు. ఎందుకంటే మరొకని భార్యను చేర్చుకోవడం తప్పని హేరోదును అతడు మందలించాడు గనుక. యేసును బట్టి ఆసూయపడతూ ఈ మతనాయకులు ఏలాగోఅలాగు హేరేదుచే యేసుకు మరో శిక్ష విధింపజేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఒకవేళ యేసు విడాకులకు విరుద్ధంగా మాట్లాడితే హేరోదు ఆ మాటను విని యేసును బంధించవచ్చును, కాబట్టి విడాకుల మీద యేసు మాటలను వివరించేటప్పుడు వీటన్నింటిని దృష్టిలో పెట్టుకోవాలి.

**అభ్యాసము :** యేసు గలిలయా సముద్రాన్ని దాటిన స్థలాన్ని గుర్తించుటకు మ్యాపును చూడుము (మార్కు 5:1). యేసు ఎక్కడికి వెళ్లాడో చూడుము. ఈ లేఖన భాగాన్ని అర్థం చేసికొనుటకు ఇది ఎలాగు ఉపయోగపడుతుంది? గలిలయా సముద్రంలో తుఫాను, అలలు ఎలాగు ఎదురయ్యాయి? దోనే ఎలాంటి అపాయకరమైన పరిస్థితులో ఉందో తెలుసుకొనుటకు సమాచారంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది?

**సి. చారిత్రక సందర్భం:** ప్రజలు, స్థలాలు, సంఘటనలు, గుంపులు, కాలం ప్రయాణాలు మున్నగు విషయాలను చరిత్ర వివరిస్తుంది. ఆదికాండం నుండి రూతు, మత్తయి నుండి అపోస్తలుల కార్యాల వరకు చరిత్రను వివరిస్తారు. నేడు మనకు చరిత్ర పుస్తకాలు, నవలలు, ఆత్మకథలు ఎన్నో ఉన్నాయి, ఎవరు, ఎక్కడ, ఎప్పుడు, ఎందుకు, ఏమిటి? ఏలాగు? లాంటి ప్రశ్నలు చారిత్రక సందర్భాన్ని అర్థం చేసికొనుటకు సహాయపడతాయి.

ఇందులో నిమగ్నమైంది **ఎవరు**? ఇది **ఎలాగు** జరిగినది?

చరిత్రలో ఇది **ఎప్పుడు** జరిగింది? **ఏ ప్రాంతంలో** జరిగింది

**ఏం** జరిగింది? ఆ కాలంలో జీవన విధానం ఎలాగుండేది?

కాని **ఎలా** జరిగింది? వారి మీద ఇది ఎలాంటి ప్రభావాన్ని కలిగించింది?

ఇది **ఎందుకు** జరిగింది? ఇది **ఎందుకు** మనకోసం నమోదు చేయబడింది?

బైబిలు నిఘంటువు లేదా బైబిలు చేతి పుస్తకం లాంటవి వాడుతూ చారిత్రక సందర్భాన్ని అర్థంచేసుకోగలవు. **"బైబిలు సంక్షిప్త వివరణ"** కూడా ఈ విషయంలో ఎంతో ఉపయోగపడగలదు. నీ ఆహారాన్ని నీవే నమిలి మ్రింగుము. నీ అధ్యయనాన్ని నీవే స్వంతంగా చేసికొనుము. వాటి మీదనే ఆధారపడకుము. నీవు సందర్భానికి శ్రద్ధచూపిస్తే నీవు ఇంతకు ముందే వ్రాసి పెట్టకున్న ప్రశ్నలకు జవాబు దొరుకునని గ్రహించగలవు. అయితే వాటితోపాటే మరిన్ని క్రొత్త ప్రశ్నలు తలెత్తుతాయి. వాటిని కూడా వ్రాసిపెట్టుకొనుము.

**అభ్యాసము :** యేసు జీవితంలో 5:1-13 ఎలాగు సరిపోతుంది? ఆయన పరిచర్య ప్రారంభంలోనా? లేదా మధ్యలోనా? లేదా ఆఖరులోనా? అది ఎలాంటి తేడాను తెస్తుంది? తన శిష్యులకు శిక్షణ ఇచ్చుటకు ఈ భాగాన్ని యేసు ఏ విధంగా వాడుకున్నాడు? వారి శిక్షణ పొందుతున్న ఈ కాలంలో ఆయన ఏమి బోధించాలని ప్రయత్నం చేస్తున్నాడు?

**డి. సాంస్కృతిక సందర్భం:** బైబిలులోని సంఘటనల సంస్కృతిక నేపథ్యాన్ని అర్థం చేసికొనుటవలన వివరణకు ఎంతో సహాయకారిగా ఉంటుంది ఉదా: యేసు పేతురుతో ఇలా అన్నాడు – "మరియు నీవు పేతురువు, ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవు నేను నీతో చెప్పుచున్నాను" (మత్తయి 16:18). ద్వారములు ఏ విధంగా నిలువనేరవు? మధ్య పాశ్చ్య దేశంలో పట్టణపు ద్వారం యొద్ద అధికారంలో వున్న వారు నిర్ణయాలు చేసేవారు. ఆ విధంగా, "ద్వారాలు" "అధికారానికి' పర్యాయపదంగా వాడబడతాయి. ఈ చిన్న సంస్కృతిక సమాచారంలో పైన చెప్పబడిన భాగాన్ని అర్థం చేసుకోవచ్చును. సాతాను అధికారం, బలం యేసును ఓడించలేవు అని గ్రహించవచ్చును. కొరింథీ సంఘంలో స్త్రీలు వాడే ముసుగు యొక్క సంస్కృతిక పాత్రను మనం అర్థం చేసుకుంటే నేడు ఆ భాగాన్ని కచ్చితంగా వివరించుటకు సహాయపడుతుంది పౌలు – స్త్రీలు సంఘంలో మౌనంగా ఉండవలెను (1 కొరింథీ 14) అని చెబుతుంటే ఆ కాలంలో స్త్రీలు పురుషులకు దూరంగా కూర్చోనేవారు, భర్తకు ఏమైనా చెప్పాలంటే గట్టిగా అరవాల్సి వచ్చేది అప్పుడు ఆరాధన కార్యక్రమానికి అవరోధం కలిగేది అందుకే మౌనంగా ఉండాలి అని పౌలు చెప్పెను. ఇంటికెళ్లాక మాట్లాడుకోవచ్చును అనే భావనతో.

ఇలాంటి వాటిని అర్థం చేసికొనుటకు బైబిలు నిఘంటువులు, చేతిపుస్తకాలు, వ్యాఖ్యానాలు లేదా నేను వ్రాసిన "బైబిలు సంక్షిప్త వివరణ" గ్రంథాలు ఎంతో సహాయకరంగా ఉంటాయి. ఇవి లేకుండా కూడా నీవు ఇంకా ఎన్నో విషయాలను నేర్చుకోగలవు. ఆ కాలంలోని ప్రజల జీవన విధానం ఎలాగుండేదో అలోచించుము. నెమ్మదిగా, క్షుణ్ణంగా, శ్రద్ధతో చదువుము.

**అభ్యాసము:** యేసు కాలంలో జీవన విధానం ఎలాగుండేదో నీవు చదివి మార్కు 5:1-13 ఆ సంస్కృతిలో ఏ విధంగా ఇమిడిపోతుందో ఆలోచించుము. నీకు తెలియనిది అప్పటి పాఠకులు ఏమి తెలుసుకొని ఉండేవారు, దయ్యం పట్టడం అంటే వారి దృష్టిలో అర్థం మేమై ఉంటుంది? దయ్యము పట్టనవారికి యూదా మతనాయకులు, ఏ విధంగా సహాయపడుటకు ప్రయత్నించేవారు.

# 3. ముఖ్యమైన తలంపు

పరిశీలనలో రచయిత నీ ఎదురుగా కూర్చుని ఉన్నాడని, అతనిని నీవు ప్రశ్నలనడుగ వచ్చునని అనుకొనుము. అప్పుడు ఏమడగాలను కుంటావు? వివరణ సమయంలో మనం అప్పటి పాఠకుని స్థానంలో కూర్చోని వారు ఈ లేఖన భాగాన్ని ఏ విధంగా అర్థం చేసుకున్నారో గమనించాలి. మొదట లేఖన భాగం యొక్క సందర్భాన్ని, బైబిలులోని భౌగోళికంగా చరిత్రలో, సంస్కృతిలో అప్పటి పాఠకులు ఈ విషయాలను తమరు తామే ఎరిగి ఉంటారు. ఎందుకనగా వారు ఆ కాలంలో జీవించారు. ఇప్పుడు మనం వారున్న స్థానంలోకి వెళ్ళాలి. వారు బాగుగా రచయితను కూడా వ్యక్తి గతంగా ఎరిగి ఉండవచ్చును. కాబట్టి ఆయన ఎందుకు వ్రాశాడో వారికి తెలుసు. ఈ భాగాన్ని నమోదు చేయుటలో ఉద్దేశము దానిని ద్వారా పాఠకులకు ఏమి చెప్పాలనుకున్నాడో సరైన వివరణ కావాలంటే ఈ విధంగా ఆలోచించాలి. రచయిత యొక్క ముఖ్య ఉద్దేశాన్ని నీవు గ్రహించినప్పుడు, ఆ పునాది మీద మొత్తం విషయాన్ని నిర్మించవచ్చును.

ఈ విధానంలో ముఖ్య ఆలోచన ఏమిటో తెలుసుకోవడమే వివరణలో ముఖ్యమైన మెట్టు. వారమంతా తన సందేశంలో సంఘం గుర్తుంచుకోవాలని కాపరి కోరుకునే విషయం ఇది. సంక్షిప్త వివరణలో నీవు చేసేది కూడా ఇదే. నిరీక్షణ ముఖ్యమై ఆలోచనకు సారాంశం కావాలి. సంక్షిప్త వివరణలోని ప్రతి భాగం ముఖ్యమైన ఆలోచనతో నేరుగా సంబంధం కలిగి ఉండాలి. బోధించుటకు ఇది చాలా అత్యవసరం, బైబిలు వివరణకు ఇది ఎంతో సహాయకారిగా ఉంటుంది.

ఈ ముఖ్య భాగంలో నీవు విన్న బైబిలు సందేశం లేదా బైబిలు అన్వయనాన్ని ఒక్కసారి గుర్తుచేసుకొనుము, దానిలోని సారాన్ని ఒకటి, రెండు వాక్యాలలో సారాంశీకరించ గల్గి ఉండాలి. ఇప్పుడు నిన్ను తికమక పెట్టే దానిని గురించి ఆలోచించు, ముఖ్య ఆలోచనను వ్రాసిపెట్టుకొనుము. నీవు బోధిస్తున్నప్పుడు,

ఇతరులతో మాట్లాడుచున్నప్పుడు ముఖ్య ఆలోచన గురించి మరచిపోకూడదు. ముఖ్య ఆలోచనకే కట్టబడి ఉండుము. దానికి ఏమి కలుపకూడదు. మంచి టీచరుగా పేరు తెచ్చే అంశాలు ఇవి. మంచి సందేశకుడు ఎల్లప్పుడు ముఖ్యమైన ఆలోచనను కలిగి ఉంటాడు. రచయిత మనస్సు అర్థంచేసుకొనుటకు ప్రయత్నించుము, ముఖ్య ఆలోచనను గుర్తించగలిగితే సరైన వివరణ ఇవ్వడం తేలికౌతుంది. **"దేవుని వాక్యాన్ని ఏ విధంగా ప్రకటించాలి"** అనే గ్రంథంలో దీనిని గురించిన పూర్తి సమాచారం పొందుపరచడం జరిగింది.

గుర్తుంచుకొనుము, ఈ భాగాన్ని వ్రాసిన వ్యక్తి మనస్సులో ఏముందో నీవు గ్రహించగల్గితే, ప్రార్థన ద్వారా ఆ సంబంధాన్ని కొనిసాగించుము. ముఖ్య ఆలోచనను కనిపెట్టేదాక బైబిలు, అధ్యయనంలో ముందుకు సాగకుము. ఎందుకనగా బైబిలు అధ్యయనానికి ఇది పునాది, దీనిమీదనే నీవు నీ వివరణను తయారు చేసుకోగలవు.

**అభ్యాసము :** మార్కు సువార్త అప్పటి పాలకుల స్థానంలో నిన్ను నీవు ఉంచుకొనుము వారు గ్రహించిన మార్కు చెబుతున్న ముఖ్య ఆలోచన ఏమిటి? ఆయన వారికి పందులను ఎలాగు చంపాలో చెబుతున్నాడా? లేదా పడవలో షికారు ఎలాగు చెయ్యాలో చెబుతున్నడా? వ్రాయుటకు అవి కారణాలు కావు? అయితే అసలు కారణాలు ఏమి? అతని ముఖ్య మైన ఆలోచన ఏమిటి? దానిని వ్రాసి పెట్టుకొనుము. నీ ఆధ్యయనం కొనసాగుతూ ఉండగా బహుశా నీవు దానిని మార్చుకోవాలసి వచ్చును గాని ఇప్పుడు దానిని అర్థం చేసుకోవడం ముఖ్యం.

# 4. వాఙ్మయ రకాలు

మనం అన్ని రచనలను ఒకే రీతిగా చదువము. సైన్స్, లెక్కల పుస్తకాలను జాగ్రత్తగా చదువుతాము, నెమ్మదిగా, అధ్యయనం చేస్తాము. వార్తా పత్రికలను తిరిగేస్తాము, ముఖ్య వార్తలను చూస్తాము. ప్రాణస్నేహితుని నుండి ఉత్తరం వస్తే ఎంతో ఆనందంగా ఒక్కఒక్క పదాన్ని అర్థం చేసుకుంటూ చదువుతాము. ఒకవేళ అది లఘుకథ అయితే, ఒకేసారి చదివేస్తాం వివిధ రకాలు రచనలను వివిధ రీతుల్లో చదువుతాం.

సంగీతం విషయంలో కూడా ఇంతే. వివిధరకాల సంగీత ప్రక్రియలను భిన్నమైన రీతిలో పాడుతూ ఆస్వాదిస్తాం. గ్రామీణ ప్రాంతంలో పాడే పాటలు, పాప్ మ్యూజిక్, శాస్త్రీయ సంగీతం, కర్నాటక సంగీతం, పాశ్చాత్య సంగీతం, ఇలాగు ఎన్నో రకాల సంగీత ప్రక్రియలు ఉన్నాయి. వాటిని వినేటప్పుడు కూడా భిన్నంగా వింటాం.

"నేను నేలనుండి లేవగానే ఒక ఆజానాభాహుడైన పురుగులా మారిపోవాలని నేననుకున్నాను" అనే వాక్యాంలో మొదలై పుస్తకాన్ని నీవు తెరచి చదివితే, అది సైన్స్ పుస్తకమెతే ఒక రకమైన అర్థాన్నిస్తుంది. లేదా కల్పనాకథ అయితే ఒక రకమైన అర్థాన్నిస్తుంది. మనం చదివే రచన ఏ రకమైనదో దాని బట్టి మన గ్రహింపు ఉంటుంది.

బైబిలులో అనేక రకాల రచనలు ఉన్నవి వాటిన్నింటిని వివరణ కోసం ఒకే రకమైన సూత్రం అన్వయింపబడుతుంది. గాని అవి వివిధ రాకలైనవి గనుక కొన్ని వివరణ సూత్రాలను పాటించాల్సి వస్తుంది. అవేవనగా;

**చరిత్ర**: కథలు, సంఘటనలు, ప్రజల గుంపులు. బైబిలులో ఆదికాండం నుండి రూతు వరకు సువార్తలు, అపొస్తులుల కార్యాలు చరిత్ర గ్రంథాలు. వివరిస్తాయి. ఆ విధాంగానే చదవాలి వివరించాలి.

**బోధ:** ఆలోచనలను మనస్సుకు చేరవేయడం. యేసు బోధలు, పౌలు పత్రికలు, మరియు బైబిలులోని మిగతా భాగలు మనకు బోధిస్తాయి. శిక్షణ ఇస్తాయి. మనకు విషయాలను తెలియజేస్తాయి.

**పద్యాకావ్యం:** పద్యం ఉద్వేగాలను, అనుభూతులను మనకు చేరవేస్తాయి. యోబు కీర్తనలు, పరమగీతము, ప్రసంగి, ప్రవచనాల భాగంలో అధిక భాగాలు హెబ్రీ పద్యకావ్యశైలిలో వ్రాయబడినవి. అందుకే సరైన రీతిలో వివరణ, గ్రహించాలి.

**ఉపమానాలు:** సత్యాన్ని విశదీకరించుటకు లఘుకథలు ఈ రకమైన రచనలకు యేసు చెప్పిన ఉపమానాలు చక్కటి ఉదాహరణలు.

**ప్రవచనం:** భవిష్యత్‌ను గురించిన మాటలు అని వ్రాయబడినప్పుడు అవి ప్రవచనాలు. దానియేలు, యెహెజ్కేలు, మత్తయి 25-26 అధ్యాయాలు ఇంకా నెరవేరని ప్రవచనాలు. ఇంకా అవి మనకు భవిష్యత్‌లో జరిగేవే.

ఏ రకమైన రచనో తెలుసుకోవడం మనకు అవసరం ఉదా: చాలా రోజులుగా పండితుల అభిప్రాయ ఏమంటే పరమగీతం యేసు మరియు సంఘాన్ని గురించినదని. యేసు మనలను ఏ విధంగా ప్రేమిస్తున్నాడో వివరించే సాదృశ్యరూపకం అని. అయితే పాతనిబంధన సంఘన్ని గురించి కాదు, ఇశ్రాయేలును గురించి పరమగీతం పద్యకావ్యం, ప్రేమకథ, సొలోమోను అతని వధువు షూలమ్మీతీలను గురించినది.

**ఎ. చరిత్ర :** ప్రజలు, స్థలాలు, సంఘటనలు, గుంపులను గురించిన సమాచారాన్ని ఇచ్చే బైబిలులోని భాగాలను చరిత్ర అంటాం. ఆదికాండం నుండి రూతు గ్రంథం వరకు మరియు మత్తయి నుండి అపొస్తులుల గ్రంథం వరకు చాలా మట్టుకు చరిత్ర గ్రంథాలు నేడు మనకు చరిత్రను సంబంధించిన గ్రంథాలు, నవలలు, ఆత్మకథలు ఎన్నోఉన్నాయి.

ఇంతకు ముందు, ఏదైనా ఒక లేఖన భాగాన్ని కచ్చితంగా వివరించుటకు

చారిత్రక సందర్భాన్ని అర్థం చేసుకోవడంలోని ప్రాధాన్యతను గురించి మాట్లడుకున్నాం. అన్ని లేఖన భాగాలు విషయాలలో ఇది వాస్తవమే గాని చరిత్ర విషయలలో మరింత వాస్తవం.

వేరే దేశంలో వున్న ఒకవ్యక్తి నుండి నీకు ఒక ఉత్తరం వచ్చిందనుకోండి దానిని సరిగ్గా అర్థంచేసుకోవాంటే దానిని ఎవరు వ్రాశారు, ఎప్పుడు వ్రాశారు, ఎక్కడినుండి వ్రాశారు, అనే విషయాలను తెలుసుకోవాలి. కొద్ది రోజుల క్రితం ప్రక్కన ఉన్న దేశంలో నుండి వ్రాయబడిందా లేదా అనేక సంత్సరాల క్రితం బ్రిటన్ నుండి వ్రాయబడిందా అని తెలుసుకుంటే వివరణలో ఎంతో తేడా కలగుజేస్తుంది. ఆ ఉత్తరాన్ని సరిగ్గా వివరించాలంటే ఈ వివరాలన్నియు ఎంతో అవసరం.

ఈ గ్రంథాన్ని చదివాక, పనిని పూర్తి చేశాక, బైబిలును ఏ విధంగా అధ్యయనం చేయాలో తెలుసుకంటావు. ఈ గ్రంథాన్ని అధ్యయనాన్ని సారాంశంగా ఇక్కడ ఇస్తున్నాను. ఒక్కొక్క మెట్టును జ్ఞాపకం చేసికొని వాడుకొనుటకు ఇది ఉపకరిస్తుంది.

బైబిలు చరిత్రను గురించి నిజంగా అర్థం చేసుకోవాలంటే సమయం తీసుకోవాలి. ఎందుకంటే భిన్నమైన సంస్కృతి సాంప్రదాయాలు, చరిత్ర సంఘటనలు దానిలో ఉన్నాయి. ఈ పాఠాలు మనకు మార్గదర్శకం జేస్తాయి, ప్రోత్సాహిస్తాయి, మాదిరిని ఇస్తాయి. సత్యాలను సమకుర్చుతాయి. అవసరం ఉన్నప్పుడు వాడుకునేలా దోహదంచేస్తాయి.

ఎవరు? ఏమిటి? ఎప్పుడు? ఎందుకు? ఎక్కడ? ఎలాగు? లాంటి ప్రశ్నలు చారిత్రక సందర్భాన్ని అర్థం చేసుకొనుటకు దోహదం చేస్తాయి.

ఎవరు దీనిలో నిమగ్నమై ఉన్నారు?

చరిత్రలో ఇది ఎప్పుడు జరిగింది? అది ఎక్కడ జరిగింది?

అప్పట్లో జీవితం ఎలాగుండేది?

ఇది ఎలా జరిగింది?

ఇది వారిని ఎలాగు ప్రభావితం చేసింది?

అసలు ఇది ఎందుకు జరిగింది?

ఈ సమాచారం మనకెందుకివ్వబడింది?

బైబిలు నిఘంటవు లేదా బైబిలు చేతి పుస్తకం లాంటివి వాడుట వలన మనకు సహాయకరంగా ఉండును. బైబిలు వ్యాఖ్యానాలను లేదా బైబిలులోని క్రింద ఇవ్వబడిన వివరణలను వాడుకో వచ్చును. నేను వ్రాసిన **"బైబిలు సంక్షిప్త వివరణ"** కూడా ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

అయితే వాటి మీదనే నీవు ఆధారపడి ఉండకుము. నీ స్వంత బైబిలు అధ్యయనాన్ని కొనసాగించుము. నీ స్వంత ఆహారాన్ని నీవే నమిలి మ్రింగాలి!

నీవు ఒక దేశ ఒక సంఘటనను, వ్యక్తిని, గుంపును, స్థలాన్ని లేదా ఒక కాలాన్ని గురించి అధ్యయనం చూస్తూఉంటే, ఆ అంశాన్ని గురించి తెలియ జేప్పే భాగాలన్నియు నీకు అవసరమౌతాయి.

**అభ్యాసము:** చారిత్రక సందర్భం గురించి మాట్లాడినప్పుడు కొంత అభ్యాసం చేసి ఉంటావు. మార్కు 5:1-13ను మరోసారి చదివి ఎవరు, ఎప్పుడు, ఎందుకు, ఎక్కడ, ఏమిటి అనే ప్రశ్నలకు జవాబిచ్చుటకు ప్రయత్నించుము. కొన్ని కష్టతరం కావచ్చును కాని వాటిని గురించి ఆలోచించి, నీవు చేయగలిగినంత కృషి చేయుము.

**బి) బోధ:** బోధ అనగా ఒక వ్యక్తి నుండి మరో వ్యక్తికి ఆలోచనను చేరవేయడం. యేసు బోధ పౌలు పత్రికలు, పాతనిబంధన ప్రవక్తల బోధ మున్నగున్నవి ఇందులో ఇమిడి ఉన్నాయి. అధ్యయన గ్రంథాలు, సందేశాలు, ఉపన్యాసాలు మున్నగున్నవి ఆయన వాక్యంలో ఉన్నవి. దేవుని సత్యాన్ని మానవునికి నేరుగా చేరవేసే సమాచారం వ్యవస్థ ఇది.

బోధి వివరణలో గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన అంశం – ఆ ముఖ్యంశలోని ముఖ్య ఆలోచనను కనుగొనుట. సంక్షిప్త వివరణ శీర్షికను ఇచ్చేటప్పుడు మనం ఇదే పద్ధతిని వాడుతాం. శీర్షిక మంచి ఆలోచనను సారాంశీకరించాలి. ఇది ఎంతో సహాయకంగా ఉంటుంది. బైబిలులోని వివిధ రచనలకు ఎంతో ముఖ్యం – అయితే బోధ విభాగాలకు ఇది మరింత ముఖ్యం.

**అభ్యాసము:** మార్కు 5:1–13 లోని ముఖ్యఆలోచను నీవు ఇంతకు ముందే వ్రాసి పెట్టుకున్నావు గనుక ఒక సారి దానిని చదువుము. ఏదైనా మార్పులు చేర్పులు చేయాలా? మార్పు చేయాలనుకుంటే వెంటనే చేయుము.

**సి) పద్య కావ్యం:** కొన్ని సార్లు ఆకలిగొని, బలహీనతలో ఉన్నప్పుడు, త్వరగా శక్తినిచ్చే ఆహారం మనకు అవసరమౌతుంది. అది తేలికగా జీర్ణమై వెంటనే బలాన్ని చేకూర్చి మనం చేయవలసిన పనిని చేయుటకు దోహదపడాలి. అధ్యాత్మకంగా కూడా అంతే, దేవుడు పద్య కావ్యం ద్వారా మనకు అలాంటి పోషణను అనుగ్రహించాడు.

పద్యకావ్యం తేలికగా అర్థమౌతుంది అంతేగాక త్వరగా ఆధ్యాత్మక బలాన్ని చేకూర్చుతుంది. గ్రహించి, అన్వయించుకొనుటకు పనికొచ్చి అతి తేలికైన బైబిలు రచన రూపం ఇది. మన హృదయాలతో మాట్లాడే గుణం ఉంటుంది. మనకు

అవసరమైయ్యే ఆధ్యాత్మిక శక్తిని అది అందిస్తుంది. పద్యకావ్యంలో యోబు కీర్తనలు సామెతలు ప్రసంగి మరియు పరమగీతము లాంటి గ్రంథాలు చేర్చబడినవి ఎంతో కొంత పద్యకావ్యం లేకుండా బైబిలులో ఏ గ్రంథం లేదు. పాతనిబంధన ప్రవక్తలు చెప్పిన దానిలో చాలా మట్టుకు పద్యకావ్యం రూపంలోనే చెప్పబడింది.

పద్యకావ్యాలలో అతి ముఖ్యమైన లక్షణం లయ. శబ్దవాక్కులతో ఉంటుంది గాని హెబ్రీభాషలో, పాత నిబంధన భాష విషయంలో ఇది నిజం కాదు శబ్ద భావంతో కూడిన లయ ఉండే వేరే భాషలోకి అనువదించినప్పుడు ఆ లయ తప్పిపోయేది. దేవునికీ విషయం తెలుసును గనుక శబ్దంలో కాకుండా హెబ్రీ భాషలో లయ ఆలోచనలతోను, తలంపులలోను  స్పష్టంగా ఉండేలా శ్రద్ధ తీసుకున్నాడు, ఆ విధంగా పద్యాకావ్యం ఏ భాషలోనికి తర్జుమా చేయబడిన దాని మాధుర్యం మారదు, అర్థం మారదు.

మొదటి పంక్తికి రెండవ పంక్తికి ఉన్న సంబంధం లయను అందిస్తుంది. రెండవ పంక్తి మొదటి పంక్తిని కొనిసాగింపు లేదా దాని మీదే నిర్మించబడుతుంది. లేదా మొదటి పంక్తికి రెండవ పంక్తి విరుద్ధమైనదా అనే విషయాలను గమనించుము. అలాగు చేస్తే బైబిలు పద్యకావ్యాన్ని అర్థం చేసుకోవడం తేలికౌతుంది.

కొన్నిసార్లు మొదటిపంక్తి తిరిగి చెప్పబడుతుంది. అదే మాటలతో (కీర్త 93:3), కొన్ని సార్లు అదే తలంపును మాటల మార్పుతో నొక్కి చెప్పడం జరుగుతుంది (కీర్త 24:1), కొన్ని సార్లు మొదటి పంక్తి విధానమే కొనసాగుతుంది మూడవ పంక్తిలో కూడా పునరుశ్చరించబడుతుంది. రెండవ పంక్తి నాలుగువ పంక్తిలో తిరిగి చెప్పబడుతుంది (కీర్త 103:11-12). ఒక విషయాన్ని నొక్కి చెప్పడానికి జరుగుతూ ఉంటుంది. పద్యకావ్యంలో కూడా ఇదే జరుగుతుంది.

మరో రకంలో మొదటి పంక్తికంటే రెండవ పంక్తి ఎక్కువగా చెబుతుంది. తలంపును పూర్తిచేస్తుంది, విశాలపరుస్తుంది (కీర్త 29:1). మొదటి పంక్తిలో చెప్పబడిన దానిని రెండవ పంక్తి వివరించి పూర్తి చేస్తుంది (కీర్త19:7-9).

అదనంగా, మొదటి పంక్తికి ఉన్నదానినే రెండవ పంక్తి చెప్పడం జరుగుతోంది. పరస్పరం ఖండించడం కాదు గాని, సత్యం స్పష్టంగా చెప్పుటకు కీర్తనలు 1:6) అందలో వున్న సూత్రన్ని భిన్నంగా స్పష్టం చేస్తుంది. సామెతలు గ్రంథంలో ఇలాంటి ప్రక్రియ ఉంది – గర్వం దీనత్వానికి వ్యతిరేకంగా వాడబడింది. భక్తి భక్తిహీనతకు వ్యతిరేకంగా చెప్పబడింది.

ఈ విధంగా సరళమైన రచన శైలీలను గ్రహించుట ద్వారా పద్యకావ్యాలను బాగా ఆస్వాదించగలం. వివరణ సూత్రలను మనం అర్థం చేసుకుంటే బైబిల్ తనకు తానే వివరించుకుంటుంది. మొదటిలో కొంచెం తికమక పెట్టినా, అలాగే ముందుకు కోనసాగుతూ ఉంటే, అది మన బైబిలు అధ్యయనానికి సహాయకరంగా ఉంటుంది.

**అభ్యాసము:** ఆరంభించుటకు, మనం ఇంత వరకు మాట్లాడుకున్న దానిని ఒకసారి మననం చేసుకొనుటకు ఈ క్రింది వచనాలను చూచి, అవి ఏ రకమైన రచనలో కనుగొనుము. రెండవ పంక్తి మొదటి పంక్తికి ఎలాంటి సంబంధాన్ని కలిగి ఉంది? రెండవసారి తిరిగి చెప్పబడుతుందా? ఏదైనా కలుపబడిందా? లేదా వ్యతిరేకతగా చెప్పబడిందా? ఈ ప్రశ్నలు ఈ క్రింది వచనలను అర్థం చేసుకొనుటకు ఎలాగో సహాయపడగలవు? కీర్తనలు 37:9; కీర్తనలు 19:2; కీర్తనలు 2:6

నీవు అధ్యయనం చేస్తున్న కీర్తన 1కి వీటిని అన్వయించండి. ఈ వచనాలలో ఎలాంటి లయ ప్రక్రియ అనుసరించబడింది?

కీర్తన 1:1------------------------------------

1:2 ----------------------------------------

1:5--------------------------------------

1:6 -----------------------------------------

బైబిలు పద్యకావ్యాన్ని అర్థం చేసుకొనుటకు తెలుసుకోవలసిన మరో ముఖ్య విషయం. ముఖ్య ఆలోచనను పసిగట్టడం. బోధ ప్రక్రియను గురించి మాట్లాడేటప్పుడు ముఖ్య ఆలోచన ప్రాముఖ్యతను గురించి తెలుసుకొన్నాం అయితే ఇక్కడా కూడా ఇది ముఖ్యమే. ఉదాహరణకు కీర్తనల గ్రంథం, హెబ్రీ కీర్తనల గ్రంథం మనకు నేడు ఉన్నట్లే వారికి భిన్నమైన పాటలు కలవు. కీర్తనలలో ముఖ్యమైన రకాలను ఈ క్రింద చూడండి:

స్తుతి, కృతజ్ఞతార్పణ కీర్తనలు దేవుడేమై వున్నాడో, ఆయన మనకేమి చేస్తాడో వివరించే కీర్తనలు ఇవి. ఇందులో కొన్ని వ్యక్తిగతమైనవి ఒక వ్యక్తి జీవితంలో దేవుడు జేసిన దానికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకు వ్రాసినవి (కీర్తనలు 8,9,11,15,19,). మరికొన్ని కీర్తనలు మొత్తం జాతి దేవుని ప్రశంసిస్తూ చేసే స్తుతులు (33,36) మరికొన్ని కీర్తనలు ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వ్రాసినవి కావు గాని, దుఃఖాన్న విచారాన్ని నష్టాన్ని వ్యక్తం చేస్తూ వ్రాసినవి. వ్యక్తి కష్టనష్టాలు గుండా వెళ్తున్నప్పుడు వ్రాసినవి. కొన్ని దేవుని సహాయాన్ని కోరుతూ వ్రాసినవి కొన్ని (కీర్తనలు 3,4,5,7,10,13,14,17,22). మరిన్ని విడుదల కోసం మొత్తం జాతి దేవుని వైపు తిరుగుతున్నప్పుడు వ్రాసినవి (12) కొన్ని దేవుని సహాయాన్ని కోరేవి మరికొన్ని దేవుని యెదుట పాపాన్ని ఒప్పుకొనేవి (కీర్తనలు 6,32)

ఇబ్బందికరమైన పరిస్థితిని ఎదుర్కోంటున్నప్పుడు శత్రువులను శపించుమని వారికి తీర్పుతీర్చుమని కీర్తన కారుడు దేవుని అడిగే కీర్తనలు, తన బిడ్డలను కాపాడుతానని వాగ్ధానం చేసిన విధంగా (కీర్తనలు 7,35,55,58,59,79,109,137), దేవుని పట్ల రచయితకున్న నమ్మకాన్ని నొక్కి చెప్పే కీర్తనలు కొన్ని (కీర్తనలు 11,16).

ప్రజలకు బైబిల్ సత్యాలను బోధించుటకు కూడా కీర్తనలు వాడబడతాయి వాటిలో ఎక్కువ భాగం రాబోయే మెస్సీయాను గురించిన ప్రవచనాలు (కీర్తనలు

22,53) అలాగే మరికొన్ని కీర్తనలు క్రీస్తు రెండవ రాకడ, రాబోయే ఆయన పాలనను గురించి చెబుతాయి (కీర్తనలు 2,20,21), మరికొన్ని కీర్తనలు యూదులకు తమ చరిత్రను జ్ఞాపకం చేసేవి (78,105,106).

ఆఖరు రకమైన కీర్తనలు, గుంపులుగా సుదూరప్రాంతాలకు ప్రయాణమై

వెళ్లుచున్నప్పుడు పాడుకునేవి, యేరూషలేమును దర్శించుకునేటప్పుడు, సంవత్సరానికి అనేక సార్లు వారు దర్శించుకోవాల్సి ఉంటుంది. మరికొన్ని సందర్భాలలో వారు చెరపట్టుబడి కొనిపోబడుచున్నప్పుడు పాడుకునే కీర్తనలు (కీర్తనలు 120,134)

**అభ్యాసము:** ఇంకా బాగా అర్థంచేసుకొనుటకు నీకు సహాయపడు నిమిత్తం ఈ క్రింది కీర్తనలను చదువుటకు కొన్ని నిముషాల సమయాన్ని తీసుకొనుము అవి ఎలాంటి కీర్తనలో వాటి ముఖ్య ఆలోచన స్తుతియో లేదా దుఃఖమో శత్రువులకు తీర్పు తీర్చుమని అడిగేవో లేదా బోధనో మున్నగు విషయాలను గమనించుము. కీర్తనను అర్థం చేసుకొనుటకు సహాయబడే విషయాలు ఇవి. కొంత మేరకు అభ్యాసముచేస్తే ఇది ఎంతో తేలికగాను సహాయకారి గాను ఉంటాయి.

కీర్తనలు 23

కీర్తనలు 139

కీర్తనలు 25

పద్య కావ్యాన్ని అర్థం చేసుకొనుటకు ఉపయోగపడే మరో రకమైన ప్రక్రియ **సాదృశ్య రూపకాన్ని** వాడుట. సాదృశ్య రూపక ప్రక్రియ అన్ని రకాల రచనలలో వాడబడినప్పటికీ పద్యకావ్యలలో సర్వసాధారణల సాదృశ్యరుపకం చదువరులను అట్టే కట్టి పడేస్తుంది. మంత్ర ముగ్దులను చేస్తుంది. ఇందులో జవాబులు ఇవ్వవలసిన అవసరం లేని ప్రశ్నలను అడగడం ప్రశ్న రూపకంలో వ్యాఖాన్నించి జవాబును

నొక్కిచెప్పడం. “వలె” లాంటి పదాలను వాడి పోలికలను చెప్పడం జరుగుతుంది కొన్ని సార్లు అందరికి తెలిసిన దానిని మరి కొన్ని సార్లు వాడతారు. ముఖ్య విషయాన్ని నొక్కి చెప్పటకు అతిశయోక్తిగా చెప్పడం జరుగుతుంది ఒక వస్తువు గుణలక్షణాలను, వ్యక్తుల గుణలక్షణాలతో వర్ణించడం జరుగుతుంది. ప్రతి భాషలోను సాదృశ్య రూపకం వాడుక ఉంటుంది. యూదులు సాదృశ్యరూపకాలను ఏ విధంగా వాడారో తెలుసుకుంటే బైబిలను వివరించుటకు మరి విశేషంగా పద్య కావ్యాన్ని, వాడుటకు సహాయకరంగా ఉంటుంది.

**అభ్యాసము:** కీర్తన 1లో 3,4 వచనాలో సాతృశ్య రూపక ప్రక్రియ కనబడు తుంది అదేమీటో గుర్తించగలవా? అది ఏ సత్యాన్ని మనకు అందిస్తుంది? ఈ విషయాన్ని అర్థం చేసుకోవడం వలన ఆ వచనాన్ని మరింత వివరంగా గ్రహించుటకు ఎలాగు దోహదం చేస్తుంది?

కీర్తనలను గురించి మరియు బైబలు లోని పద్యకావ్యాన్ని గురించి మరింత సమాచారం కోసం నేను వ్రాసిన “బైబిలు సంక్షిప్త వివరణ” అనే గ్రంథాన్ని చదవండి.

**డి. ఉపమానాలు:** సత్యాన్ని వివరించుటకు వాడే కథలనే ఉపమానాలు అంటారు. యేసు తాను చెప్పే సత్యాలను స్పష్టంగా మనం గ్రహించుటకు తన బోధలో ఊపమానాలను అధికంగా వాడాడు. పాతనిబంధనలో కూడా ఉపమానాల ద్వారా బోధించిన సందర్భాలు ఉన్నాయి. బైబిలును అధ్యయనం చేయడంలో వాడే అనేకమైన నైపుణ్యాలు ఉపమానాలలో ఉన్నవి. నీ చరిత్రకు సంబంధించిన ప్రశ్నలు ఎవరు, ఎప్పుడు, ఎక్కడా, ఏమిటి, ఎలాగు ఎందుకు లాంటి ప్రశ్నలకు సరైన జవాబులు కచ్చితంగా ఉండాలి. ఆ కాలంలో ప్రజలు ఏ విధంగా జీవించారు వారి ఆచారవ్యవహారాలు, వారి అభిరుచులను తెలియ చెప్పు స్థలం కూడా చాలా ప్రాముఖ్యం.

యేసు చెప్పిన ఉపమానాలను కచ్చితంగా వివరించుటకు యేసు వాటిని వాడడంలోని ఉద్దేశ్యాన్ని గుర్తుంచుకోవాలి. విశ్వాసులు సత్యాన్ని గ్రహించేలా వారికి బయలు పరచడం, గేలిచేయబడకుండ సత్యాన్ని అవిశ్వాసులకు మరగుపరచుట (మత్త 13:10-17). ఉపమానం యొక్క ముఖ్య ఆలోచన ఏమిటో కనుగొనుము. ఉపమానం ఒకే ఒక ముఖ్య ఆధ్యాత్మక సత్యన్ని బోధిస్తుంది గనుక ముఖ్య ఆలోచన వెలుగులో ఉపమానాన్ని వివరించాలి. కాబట్టి ఉపమానంలోకి ముఖ్య ఆలోచనకు మించి ఎక్కువగా జోడించకూడదు.

ఉదాహరణకు, అన్యాయస్థుడైన న్యాయమూర్తిని పట్టువిడువకుండా గోజాడి తనకు కావలసింది పొందుకుంది అని చెప్పే ఒక ఉపమానాన్ని యేసు చెప్పెను (లూకా 18:1-8). ప్రార్థనలో పట్టుదల ఉండాలని యేసు బోధిస్తున్నాడని లేదా మనం ఆయనను గోజాడాలని యేసు చెప్పడం లేదు. ఉపమానం ఒకే ఒక సత్యాన్ని చెబుతుంది. ఈ విషయాన్ని తప్పక గుర్తుపెట్టుకోవలెను. సందర్భమే ఉపమానాన్ని చక్కగా వివరిస్తుంది. సందర్భం ఏమిటి? శ్రోతలు ఎవరు? దాని ప్రభావం ఏమిటి? ఉపమానాలు సిద్ధాంతాలను విశదీకరిస్తాయి గాని దానిని స్థిరపరచవు.

**అభ్యాసము:** మత్తయి 13:1-9 మొట్ట మొదటి సారిగా చదువుచున్నట్లు చదువుము. దాని అర్థాన్ని నీవు అనుకున్నట్లుగా భావించకుము అది పూర్తిగా సరైనది కాకపోవచ్చును ఉపమానం ద్వారా యేసు చెప్పాలనుకున్న ముఖ్య తలంపు ఏమిటని నీకు అనిపిస్తుంది?

ఇప్పుడు మత్తయి 13:10-23 చదువుము, తన ముఖ్య తలంపు ఏమని యేసు చెప్పుచున్నాడు! నీవు వ్రాసుకున్నది ఆయన చెప్పేది ఒక్కటేనా?

మరోసారి ప్రయత్నించుము. మత్త 13:21-30 నీవు ఏ విధంగా వివరిస్తావో వ్రాసి పెట్టుకొనుము. తరువాత మత్త13:36-43లో యేసు ఏమి చెప్పుచున్నాడో చూడుము. నీవు ఏ విధంగా చేశావు?

**ఈ) ప్రవచనం :** బైబిలు వ్రాయబడినప్పుడు పావు భాగం ప్రవచనమే. ఇప్పటికే బైబిలోని చాలా మట్టుకు నెరవేరాయి. ఇంకా నెరవేరాల్సినవి కొన్ని ఉన్నాయి. మత్తయి 24-25 మరియు ప్రవచన గ్రంథం భవిష్యత్‌లో నెరవేరాల్సి ఉంది అలాగే దానియేలు, యెహెజ్కేలు లోని కొన్ని భాగాలు నెరవేరాల్సి ఉంది.

ఇక్కడ కూడా ప్రవచనాన్ని వివరించుటకు కొన్ని సూత్రాలు ఉన్నవి అక్షరార్థంగా ప్రవచాన్ని వివరించడం వ్యాకరణ, భాష నియమాలు వర్తిస్తాయి. ఉన్నదానికంటే కఠినంగా వివరించుటకు ప్రయత్నించకూడదు. ఆ భాగాన్ని మొట్టమొదటిగా చదివిన వారి స్థానంలో నిన్ను నీవు ఉంచుకొని చదవాలి. వారు దానిని ఏ విధంగా అర్థం చేసుకున్నారు? దానిలోని ముఖ్య తలంపు ఏమిటి? బైబిలును వివరించుటకు అదే సరైన విధానం. ప్రవచనం ఒక రకంగా బోధించడమే కాబట్టి ఒక లేఖన భాగాన్ని బోధిసున్నట్లుగానే ప్రవచన భాగాన్ని కూడా వివరించాలి.

ఇతర ప్రవచనాలతో సమన్వయంతో వివరించుము. ఆ ప్రవచనం వివరణ బైబిల్ వివరణకు సరిపోయే విధంగా వివరించాలి. క్రొత్త ఆలోచనకు, వివరణకు పూనుకోవద్దు.

తరచుగా ఒక ప్రవచనం ఒకే రకమైన సంఘటనలను పేర్కొంటుంది. ఉదాహారణకు పాతనిబంధన ప్రవక్తలు యేసు మొదటి, రెండవ రాకడలను గురించి ఒకే ప్రవచనంలో చెబుతారు. ప్రవచనాలయొక్క ఉద్దేశం క్రీస్తు మీద దృష్టిని కేంద్రీకరించి ఆయనకే మహిమనుచెల్లించుట. ఆయన శక్తితో నీవు పని చేస్తే ఆయన నీ ద్వారా క్రీస్తును మహిమ పరుస్తాడు.

సంకేతాలు వివరించుట కష్టం. బైబిల్ వ్రాయబడిన కాలలో యూదులకు సంకేతాలు గుర్తులు ఎంతో ప్రయోజనకరమైనవి కావచ్చును గాని నేడు అవి అంతగా వాడుకలో లేవు. బైబిలును బైబిలే వివరించనిమ్ము. ఇంగిత జ్ఞానాన్ని వాడుకొనుము. సంకేతాలను వివరించేటప్పుడు రచయిత దానిలో చూపిన ముఖ్య సారాంశమును వెదుకుము. బైబిల్ వివిధ ప్రాంతాలను వాడినట్లే గుర్తులు కూడా

వాడబడినవి. అర్థం స్పష్టంగా తెలియకపోతే వదిలివేయుము. నీ వివరణ బైబిల్ మిగతా భాగాలలో ఆమోదం పొందితే చాలు.

మరింత సమాచారం కోసం రెవ.డా.జెర్రి స్కోయర్ వ్రాసిన **"బైబిలు ప్రవచనం"** అనే గ్రంథాన్ని చదువుము.

**అభ్యాసము:** గుర్తించుకొనుము లేఖన భాగాన్ని చదవకముందు నడిపింపుకై దేవుని ప్రార్థించుము తరువాత ముందు పరిశీలన ప్రశ్నలను వ్రాసుకొనుము లేఖన భాగాన్ని వివరించుటకు మొదలు పెడుతూ ఉండగా బైబిలులో ఏ సందర్భంలో అది చెప్పబడిందో గమనించుము. భౌగోళిక స్థలం, చరిత్ర, సంస్కృతి వాటినన్నింటిని పరిగణలోకి తీసికొనుము. ముఖ్య తలంపు సంక్షిప్త వివరణ వ్రాసి పెట్టుకొనుటకు ప్రయత్నించుము.

కాబట్టి నీవు ఇంతకు ముందే ఇదంతా చేశావు అని అనుకుంటారు - ఇది ప్రవచనం గనుక ఏ విధంగా వివరించాలో చూద్దాం.

1థెస్స 4:13-18 చదువుము. మాటలను వాటి సహజ అర్థాలతో తీసుకుంటే నీవు ఆ భాగాన్ని చదువుచున్న మొదటి వ్యక్తివి అని భావిస్తే, నీవు ఏ విధంగా స్పందిస్తావు? ముఖ్య ఆలోచన ఏమిటి?

**యఫ్) సామెతలు:** ఒక సత్యాన్ని లేదా సూత్రాన్ని సరిగ్గా అర్థమైయ్యేలా బోధంచుటకు వాడబడే సాదృశ్య రూపకాలే సామెతలు.

సాధారణంగా, సామెతలు రెండు పంక్తులను కలిగి ఉంటాయి. మొదటి పంక్తిని విస్తరించేది లేదా పునరుశ్చరణ చేసేది లేదా భిన్నత్వాన్ని తెలియజేసేదై ఉంటుంది. సత్యాన్ని గురించి వివరించకుండానే సత్యాన్ని సూచిస్తుంది సామెత. సామెతలు కచ్చితమైన ఫలితం ఇచ్చే దేవుని కచ్చితమైన వాగ్దానాలు కావు గాని

ఆచరించదగిన జీవన సూత్రాలు. ఉదా: సామెతలు 22:6- "బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము, వాడు పెద్దవాడైనప్పుడు దానినుండి తొలగిపోడు" ఇది నిజమైన సూత్రం, అయితే ఎలాంటి వాగ్దానం ఇవ్వబడలేదు ఎందుకనగా పిల్లలు స్వీయ చిత్తాన్ని కల్గిఉంటారు గనుక వారు పెద్ద వారైనప్పుడు కొందరు యేసును తృణీకరిస్తారు. చిన్నప్పుడు నేర్చుకున్న దేవుని సంగతులను బట్టి పెద్దవారైనప్పుడు కూడా నడుచుకుంటారు అనే గ్యారంటి లేదు.

సామెతలను వివరించేటప్పుడు మొదటి సారి నీవు చదువుచున్నట్లు చదువుము. ముగింపుకు త్వరగా రావొద్దు. గాని ఎలాంటి సాదృశ్యాలను వాడుచున్నారో గమనించుము (తరువాత ఈ విషయమై మాట్లాడుకుందాం). దానికి ముందు, తరువాత వచనాల సందర్భాన్ని పరిగణలోకి తీసుకొనుము. నీవు అనుకున్నదే అర్థం అన్నట్లుగా వచనాన్ని భావించవద్దు. దేవుని వాక్కుకు నమ్మకంగా ఉండుము, ఉన్నదానికి కలుప కూడదు, తీసివేయకూడదు. అప్పటి అసలు పాఠకులు ఏ విధంగా అర్థం చేసుకున్నారో ఆ అర్థంతోనే వివరించాలి.

**అభ్యాసము :** సామెతలు 2:12-15 చూడుము. ఈ భాగాన్ని అర్థం చేసుకొనుటకు ప్రశ్నల పట్టికను ఏర్పాటు చేసుకొనుము. ఎవరు, ఏమిటి, ఎందుకు, ఎక్కడ, ఎలాగు అనే ప్రశ్నలకు జవాబులు వ్రాసుకొనుము. ముఖ్య ఆలోచన మరియు సూత్రం ఏమిటో గమనించుము?

## 5. వివరణయొక్క ప్రాధమిక సూత్రాలు

ఇంతవరకు మనం పరిశీలనను చూశాం – ప్రశ్నలను అడుగుతూ లేఖన భాగాన్ని లోతుగా పరిశీలించాం.

తరువాత వివరణను గురించి చర్చించాం. సందర్భం, భౌగోళికత, చరిత్ర, సంస్కృతి లాంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలని చూశాం. తరువాత ముఖ్య తలంపు కోసం చూడాలని చూశాం. తరువాత మనం అధ్యయనం చేస్తున్న లేఖన భాగం ఎలాంటి రకమైన రచనో చూడాలని చెప్పుకున్నాం. బైబిలును వివరించడం ఎలాగో అని మనం వెదకుతూ ఉండగా మరింత లోతుగా చూద్దాం.

**ఎ) నిర్మాణం, వ్యాకరణం:** స్కూల్‌లో చదివేటప్పుడు వ్యాకరణం యొక్క ప్రాధాన్యతను మనం నేర్చుకున్నాం. బైబిలు అధ్యయనం చేసేటప్పుడు కూడా వ్యాకరణాన్ని పరిగణలోకి తీసుకోవాలి. వ్యాకరణంలో కొన్ని ముఖ్య భాగాలు ఉన్నాయి; పదాల మధ్య సంబంధాన్ని, వాక్య నిర్మాణాన్ని వ్యాకరణం వివరిస్తుంది. సమాచారాన్ని ప్రసారం చేయడానికి ఇవన్నియు మౌళిక నిర్మాణ పరికరాలు.

వ్యాకరణంలో ముఖ్యమైన భాగాలు క్రియారూపకాల అర్థం – వాక్య భాగంలో క్రియా పదాలను గుర్తుంచుము – ప్రవక్తల ద్వారా దేవుడు వాగ్ధానం గురించి మాట్లాడుతూ – దేవుడు తన కుమారుడైన మన ప్రభువైన యేసుక్రీస్తు విషయమైన ఆ సువార్తను పరిశుద్ధ లేఖనములయందు తన ప్రవక్తల ద్వారా ముందు వాగ్దానం చేసెను. యేసుక్రీస్తు శరీరమును బట్టి దావీదు సంతానముగాను, మృతులలోనుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధ ఆత్మను బట్టి దేవుని కుమారునిగాను ప్రభావముతో నిరూపింపబడెను" (రోమా 1:34) అని పౌలు చెప్పుచున్నాడు. క్రీస్తును గురించిన ఒక క్రియా పదాన్ని పై లేఖన భాగంలో కనుగొనగలవా? "నిరూపింపబడెను" ఇలాంటి ముఖ్య పదాలను మనం చూసినప్పుడు, దాని మీద మిగతా విషయం అంత ఆధారపడి ఉంటుందని గ్రహించగల్గుతాము. అంతేగాక ముఖ్య ఆలోచన ఏమిటో కూడా తెలుసుకుంటాం.

**అభ్యాసము :** కీర్తన 1:1 చూడము –ఈ వచనంలో మూడు క్రియాపదాలు ఏమి? ఒకదానికొకటి అవి ఎలాంటి సంబంధాన్ని కలిగి ఉన్నాయి. వాటి మధ్యలో కొనసాగింపు ఉందా? ఉంటే ఎలాంటిది? ఈ వచనాన్ని అర్థం చేసుకొనుటకు అది ఎలాగు సహాయపడుతుంది.

మార్కు 5:6–7లో యేసును చూసినప్పుడు దయ్యము పట్టిన వాడు చేసిన మూడు క్రియాపదాలు వివరించబడింది. అవేవి? ఇవి జరుగుచున్నట్లు దృష్టీకరించుము.

ఈ వ్యక్తి గురించి అనేవి తెలియజేయుచున్నవి? విభక్త్యర్థ వాడుక – పైన "కొరకు' నుండి లాంటి వాక్య భాగాలను చిన్న విభక్తాలు కూడ వచనం యొక్క అర్థాన్ని ప్రభావితం చేయగలవు. ఉదా: రోమా 3:21–22 – ఇట్లుండగా ధర్మశాస్త్రమునకు వేరుగా దేవుని నీతి బయలుపడుచున్నది, దానికి ధర్మశాస్త్రమును ప్రవక్తలును సాక్ష్యమిచ్చుచున్నారు, అది యేసుక్రీస్తు నందలి విశ్వాసమూలమైనదై నమ్ము వారందరికి కలుగు దేవుని నీతియైయున్నది". ఇక్కడ "నమ్మువారందరికి" అనే మాటను గమనించండి. మనం నమ్మునప్పుడు క్రీస్తు యొక్క నీతి మనకు కలుగుతుంది, మన మీద నిలిచిఉంటుంది.

**పద సంబంధాలను గురించి తెలియజేసే కొన్ని పదాలు:**

"అ…కూడా" – పోలిక (విశదీకరణ) మొదటి పదభాగంలో వున్న అర్థాన్ని రెండవ పదభాగం వివరిస్తుంది.

"అయినప్పటికీ" – భేదం (వ్యతిరేకత) రెండవ పద భాగంలో వున్న భేదం మొదటి పదభాగం యొక్క అర్థాన్ని విశదీకరిస్తుంది.

"మరియు" – అదనపు సమాచారం (ఆలోచన పురోగతిని చూడుము)

"వలె" – పోలిక (విశదీకరణ) 2వ పద భాగంలోని పోలిక మొదటి పద భాగంలోని అర్థాన్ని విశదీకరిస్తుంది.

**"ఎందుకనగా"** – హేతుబద్ధమైన సంబంధాన్ని తెలియజేస్తుంది (కారణం ఉద్దేశం ఋజువు ఫలితం)

**"కాని"** – భిన్నత్నం (వ్యతిరేకత) – మొదటి పద భాగంలోని అర్థాన్ని రెండవ పదభాగంలోని భిన్నత్వం వివరిస్తుంది.

**ఆఖరుగా** – ధారావాహికంగా చివరిది 'ఎందుకనగా' – హేతుబద్ధమైన సంబంధాన్ని తెలియజేస్తుంది. (కారణం ఉద్దేశం ఋజువు ఫలితం)

**"అయినప్పటికీ** – మినహాయింపునిస్తుంది ఒకవేళ – హేతుబద్ధమైన సంబంధాన్ని తెలియజేస్తుంది (కారణం ఉద్దేశం ఋజువు ఫలితం)

**అందును బట్టి** – హేతుబద్దమైన సంబంధాన్ని తెలియజేస్తుంది (కారణం ఉద్దేశం ఋజువు ఫలితం)

**అలాగున** – పోలిక (విశదీకరణ) మొదటి పదభాగాంలోని అర్థాన్ని రెండవ పదభాగం వివరిస్తుంది.

**అంతకంటె ఎక్కువగా** – భిన్నత్వం (వ్యతిరేకత) మొదటి పదభాగపు అర్థాన్ని రెండవ పద భాగంలోని భిన్నత్వం వివరిస్తుంది.

**లేకపోతే** –భిన్నత్వం (వ్యతిరేకత) మొదటి పదభాగపు అర్థాన్ని రెండవ పద భాగంలోని భిన్నత్వం వివరిస్తుంది.

**కాబట్టి** – హేతుబద్ధమైన సంబంధం (కారణం ఉద్దేశం ఋజువు ఫలితం సారాంశం ఫలితం ముగింపు)

**నిజంగా** – అదనపు ప్రాముఖ్యత గలది గనుక – నొక్కి చెప్పడం.

**అయినప్పటికి** – భిన్నత్వం (వ్యతిరేకత) మొదటి పద భాగాన్ని రెండవ పదభాగంలోని భిన్నత్వం వివరిస్తుంది.

**అభ్యాసము:-** కీర్తన 1లో ఇలాంటివి అనేకం గలవు 2,4,5,6, వచనంలో నీవు ఏలాంటి వాటిని కనుగొనగలవు ? ప్రతి ఒక్కటి ఏమి చూపుతున్నాయి. ఆ వచనాన్ని అర్థం చేసుకొనుటకు అవి ఏ విధంగా సహాయ పడతాయి.

మార్కు 5:1-13లో 4, 8 వచనాలలో ఎందుకనగా 10 వచనంలో మనం చూడగలం. జరుగుచున్న విషయాన్ని అర్థం చేసుకొనుటకు అవి ఏ విధంగా సహాయపడగలవు? ఈ పదాలకు బదులు మరే పదాలను వాడగలవు?

**2) సాధారణ, అక్షరార్ధ వివరణ:** సాధారణ వివరణను అక్షరార్ధ వివరణ అని కూడా అంటాం. వ్రాయబడిన కాలానికి సంబంధించిన భాషను, పదాలను రచయిత వ్రాసిన ప్రకారం అర్థం చేసికొని వివరించాలి. రచయిత ఉద్దేశించినట్లుగా అప్పటి పాఠకులు అర్థం గ్రహించినట్లుగా వివరించడం. కచ్చితంగా వ్రాయబడిన వచనం యొక్క అర్థం ఏమిటి, వాడబడిన సాదృశ్యరూపకాలేమిటో గుర్తించడం. ఇది అంత తేలికైన పనికాదు ఎందుకంటే బైబిలు వేలాది సంవత్సరాల క్రితం వివిధ ప్రాంతాలలో సంస్కృతుల మధ్య వివిధ రచయితలచే వ్రాయబడింది. కాబట్టి ఒక లేఖన భాగాన్ని వివరించుటకు జాగ్రత్తగా పూనుకోవాలి అసలు పాఠకులు ఏ విధంగా అర్థం చేసుకున్నారో రచయిత ఉద్ధేశం ఏమిటో గుర్తుంచగలగాలి.

**1) ఇంకిత జ్ఞానాన్ని వాడాలి:** బైబిలు వివరణలో అది పెద్ద సమస్య ఏమిటంటే మనం అధ్యయనం చేయకుండానే దాని అర్థం తెలుసునని భావించడం. ఆ లేఖన భాగాన్ని మనం ఇంతకు ముందే చదివి ఉంటాం. అభిప్రాయాన్ని ఏర్పరచుకొని ఉంటాం. లేదా ఎవరో ఒకరు తమ ఆలోచనను పంచుకొనగా విని ఉంటాం. మనం అనుకున్నది, విన్నది సాధారణంగా తప్పుకాకపోవచ్చును గాని అక్కడితో ఆగిపోతే ఆ వచనంలోవున్న మరింత సమాచారాన్ని కోల్పోతాము.

కొన్ని సార్లు మనం అనుకున్నది సరైనది కాకపోవచ్చును. ఇందుకు ముందున్న అభిప్రాయలను ప్రక్కనపెట్టి తాజాగ అధ్యయనాన్ని మొదలు పెట్టాలి. మొట్ట మొదటి సారి చదువుచునప్పుడు ఎలాంటి అభిప్రాయలను పెట్టుకోకుండా అధ్యయనానికి పూనుకోవాలి. ఆ విధంగా ఆరంభం నుండి నీ ఆహారాన్ని నీవే నమిలి మ్రింగగల్గుతావు. ఇంకొకరి ఎంగిలిని, నమిలిన ఆహారాన్ని వారి నోట్లో నుండి తీసుకోకూడదు. లేఖన భాగాన్ని వివరించేటప్పుడు ఇంగిత జ్ఞానాన్ని వాడుము. అప్పుడు నీవు ఏది సాధరణ వివరణయో ఏదీ సాదృశ్యరూపకమో గుర్తుపట్టగల్గుతావు. “నీచేయి నిన్ను అభ్యంతరపరచిన యెడల దానిని నరికివేయుము (మత్త 5:30, 18–8 మార్కు9:43) అనే యేసు మాటను ఒక వ్యక్తి చదివి తన చేతిని పాపం చేయుటకు వాడినప్పుడు నరికేసుకున్నాడట. యేసు ఆ మాటలను ఈ అర్థంతో వాడలేదు. ఇంగిత జ్ఞానం ఆ విషయాన్ని మనకు తెలియజేస్తుంది. పాపాన్ని బట్టి తమ చేతిని నరుక్కొనిన ఒక్క సంఘటన కూడా బైబిలులో లేదు. వాస్తవంగా, బైబిలు చెబుతున్న దేమిటంటే క్షమాపణ పొందుటకు మనం మన పాపములను దేవుని ఎదుట ఒప్పుకోవాలి (1 యోహాను 1:9). మన దేహం పరిశుద్ధాత్మకు ఆలయం (1 కొరింథీ 6:19–20). కాబట్టి జాగ్రత్తగా చూసుకోవాలి. బైబిలు నిజానికి ఏమి చెబుతుందో చూడాలంటే ఇంగిత జ్ఞానాన్ని వాడాలి – బైబిలు మిగితా భాగంలో ఏముందో చూడాలి.

**అభ్యాసము:** లూకా 14:26 లో–“ఎవడైనను నా యొద్దకు వచ్చి తండ్రిని తల్లిని భార్యను పిల్లలను అన్నదమ్ములను అక్క చెల్లెండ్రను తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు” అనే యేసు మాటలు ఉన్నాయి. అయితే 1 యోహాను 4:20 – లో ఈలాగు వ్రాయబడింది – ఎవడైనను – నేను దేవుని ప్రేమించుచున్నాని చెప్పి, తన సహోదరిని ద్వేషించిన యెడల అతడు అబద్ధికుడగును. ఇంగిత జ్ఞానం ఏది సరైనదని చెబుతుంది? అప్పుడు లూకా 14:26లో యేసు ఏ ఉద్దేశంతో చెప్పి ఉంటాడు?

**2) మాటల సాధారణ అర్థాన్ని గ్రహించుట:** బైబిలు ఒక వాఙ్మయం, కాబట్టి మాటలను వాటి అక్షరార్థంతోనే తీసుకోవాలి. సాధారణ భావంతోనే పదాల అర్థాన్ని వివరించాలి. పాత నిబంధనను యేసు అర్థం చేసుకొనినది కూడ ఇలాగే. ఆయన లేఖనాన్ని సున్న, పొల్లులలో సహా (లూకా 4:14-30లో యెష. 61:1-2 ను ఉటంకించాడు) మరియు వర్ధమాన కాలాన్ని సూచించే విధంగా మాట్లాడెను (మత్తయి 22:23-33లో "నేను"). దీని అర్థం ఏదనగా మనం దాగివున్న అర్థం కోసం వెదకాల్సిన అవసరం లేదు. అన్ని చోట్ల మాటల అర్థానికి "అధ్యాత్మిక" రంగును పులుమకూడదు. మరో అతిగా చేసే పనేమిటంటే, రచయిత మనస్సులో ఉన్నది పోగొట్టుకునేలా కచ్చితమైన అర్థాన్ని పదానికి ఆపాదించవద్దు ఉదా: అమెరికాలో 'వేడి కుక్క' లను అనేకులు తింటారు. అక్షరార్థం ఏమిటి? 'వండిన కుక్కలు' అని అర్థం కాని సాధారణ భావం ఏదనగా అదొక ప్రఖ్యాతిగాంచిన వంటకం పేరు. వాస్తవంగా కుక్క మాంసం కాదు కాబట్టి అర్థాన్ని గ్రహించుటకు ఇంగిత జ్ఞానాన్ని వాడుము. సాదృశ్య రూపకంగా చెప్పే విషయాలను గురించి తరువాత మాట్లడుకుందాం. కాబట్టి బైబిలును నీ స్నేహితులనుండి వచ్చిన ఉత్తరంవలె చదువుము. మొదటి పాఠకుల స్థానంలో ఉండి బైబిలును చదువుము.

దేవుడు తన వాక్యాన్ని అనేక శతాబ్ధాల కాలంలో బయలు పరిచెను ఆయన చెప్పిన ప్రతిదీ సత్యమే అయితే వాటన్నిటిని ఒకేసారి ఆయన చెప్పలేదు. మోషేకు దేవుడు తన సత్యాలను బయలుపరచుకున్నప్పుడు ఆయనకు సమస్తం ముందే తెలుసుగాని అన్ని విషయాలను ఒకే సారి మోషేకు బయలుపరచాలనుకోలేదు. దానికి బదులుగా శతాబ్దాల అనంతరం ఆదనపు సత్యాలను కొన్నింటిని పౌలుకు, మరి కొన్నింటిని యోహానుకు, మరికొన్నింటిని మరికొందరికి బయలుపరచెను. తల్లిదండ్రులు తమపిల్లలకు అన్ని విషయాలను ఒకేసారి తెలియపరచరు గదా! వారు ఎదుగుచున్నకొద్ది బయలు పరుస్తుంటారు. బైబిలులో దేవుడు కూడా తన సత్యాలను అలాగే వెల్లడిపరచి ఉన్నాడు. అందుకే మనం ఆదికాండం నుండి ప్రకటన గ్రంథం వరకు చదివినప్పుడు దేవుని ధర్మశాస్త్రం

స్పష్టంగా తెలుస్తుంది. దేవుని గురించిన ప్రత్యక్షత మరియు ఆయన సత్యం స్పష్టంగా కాలం గతించిన కొద్ది ప్రస్ఫుటంగా తెలుస్తుంది. ఆదాము నుండి అబ్రాహాము నుండి మోషే దావీదు ఎజ్రా వారు దేవుడు బయలుపరచిన సత్యం లోతుగాను వివరంగాను కొనసాగుతుంది. తరువాత నూతన నిబంధన మరింతగా విస్తరింపజేస్తుంది. కాబట్టి పౌలు నిబంధనలో క్రొత్త నిబంధనలో వున్నట్టుగా లోతైన నిర్ధిష్టమైన బోధలు ఉంటాయనుకోవచ్చు. బైబిలను అధ్యయనం చేసేటప్పుడు ఈ విషయాన్ని జ్ఞాపకం పెట్టుకొనుము.

**3. సందర్భాన్ని బట్టి అర్థాని గ్రహించుట:** ఒక పదం దానికదే స్పష్టంగా లేకపోతే "వేడి కుక్కలు" వంటలా మనం తప్పగా అర్థం చేసుకునే వీలుంది. మొత్తం వచనాన్ని చదివి అర్థాన్ని గ్రహించుము అర్థాన్ని వచనంలో నుండి గ్రహించాలి గాని దానిలోనికి చేర్చవద్దు . మరోసారి రచయిత స్థానంలో నిన్నునీవు ఉంచుకొనుము, అతని మనసును పరీక్షించుము.

వచనాన్ని బట్టి పదం యొక్క అర్థాన్ని నీవు చెప్పలేక పోతే మొత్తం అధ్యాయాన్ని చూడుము. వచనం అధ్యాయం లేక గ్రంథం వెలుగులో ముఖ్య ఆలోచన ఏమిటో దానిని మనసులో పెట్టుకొనుము. అది ప్రతి పదాన్ని వివరించటకు సహాయపడుతుంది.

నీవు విన్న దాని ప్రకారం లేదా నీవు అనుకున్న దాని ప్రకారం ముగింపుకు రాకుము. మొదటి సారి చదువు చున్న సరిగ్గా ప్రతి పదాన్ని స్పష్టంగా, భావాన్ని గ్రహించే ఉద్దేశంలో చదువుము, వ్యాకరణ సూత్రాల ప్రకారం సహజ భావంలో బైబిలును వివరించుము. వ్యాకరణ సూత్రల ప్రకారం పదం యొక్క అర్థం వచనంలో ఉంటుంది. బైబిలులోని సందర్భాన్ని చూడుము. ఇదే పదం బైబిల్ ఇతర చోట్ల ఏ సందర్భాంలో ఏ భావంలో వాడబడిందో చూడుము. ఎందుకనగా నీవు అధ్యయనం చేస్తున్నది చెప్పేదానికి భిన్నంగా బైబిలు ఎన్నడు పరస్పర విరుద్ధ భావనను వ్యక్తం చేయదు.

తరచుగా, బైబిల్ మొదటి సారి ఒక పదాన్ని లేదా తలంపును చూచినట్లయితే, మిగతా చోట్ల అది ఎలాగు వాడబడిందో తెలుస్తుంది. దేవుడు మొదటి సారిగా ఆలోచనను, అర్థాన్ని లేఖనాలలోకి పరిచయం చేసినప్పుడు, అది స్పష్టంగా అర్థమయ్యే రీతిలోనే చేశాడు, అంతేగాక ఆ అర్థం మిగాత లేఖన భాగాలలో కొనసాగేలా అనుగ్రహించాడు.

**సి. వాక్యాలంకారము:** అన్ని రకాల సాహిత్యంలో వాక్యలంకారము ఉంటుంది. భాషకు అందాన్ని ఘుమఘుమలను అందించేది వాక్యాలంకారలే. అర్థవంతంగాను ఆస్వాదించే విషయాలను మరిపించేది ఇది ఆహారానికి మసాలాలు కలిసినట్లు మసాల ఉన్నా లేకున్నా ఆహారం విలువ ఒకేలా ఉంటుంది గాని సరైన మసాలా తగిన మోతాదులో కలిపితే ఆహారం  రుచికరంగాను, ఊరించేదిగా ఉంటుంది. దేవుడు రంగులు లేని లోకాన్ని సృష్టించగలడు, నలుపు తెలుపుల్లో జీవం ఉనికిలోకి రావడానికి రంగలను సృష్టించాల్సిన అవసరం లేదు. అయితే రంగులు సమస్తాన్ని సుందరం చేస్తాయి, ఆహ్లాదకరముగా మారుస్తాయి. దేవుని సత్యాన్ని ఇతరులకు అందించే భాషకు వాక్యాలంకారణము కూడా ఇలాంటిదీ. ఆ కాలంలో సంస్కృతి ఎలాగుండేదో తెలుసుకుంటే వివరణకు ఎంతో ఉపయెగకరంగా ఉంటుంది. బైబిలులో వాడబడే సాధారణ వాక్యలంకారణ ఏవనగా:

1) **అలంకార ప్రశ్నలు:** అలంకార శాస్త్రం కేవలం ఒక వాక్య చేయుటకు వాడబడే ప్రశ్నలు, జవాబును ఆశించిక, అలాంటి ప్రశ్నలను అలంకార ప్రశ్నలు అంటారు. రోమా 6:1లో అలాగైతే ఏమందుము కృప విస్తరింపవలెనని పాపమందునిలిచి యుందుమా? అనేది అలంకార ప్రశ్న పౌలుకు జవాబు తెలియక ఈ ప్రశ్నను అడుగుట లేదు గాని ఒక ప్రకటనచేయుటకు ఈ ప్రశ్నను అడుగుచున్నాడు. రోమా 3:1-9లో ఇలాంటి ప్రశ్నలనే ఆరింటిని ఆడుగుచున్నాడు తాను చెప్పదలచుకున్నదానిని ప్రభావబరితంగా నొక్కి చెప్పెదాన్ని స్పష్టంగా అర్థం అయ్యేలా చేయుటకు అలంకార ప్రశ్నలను అడుగుచున్నాడు.

**అభ్యాసము :** యాకోబు 2:14 లో 2 ప్రశ్నలు ఉన్నవి, అనేవి ? రచయిత జవాబులను కోరుతున్నాడా? లేదా కేవలం వాక్యాలు చేస్తున్నాడా? ఈ విధంగా ప్రశ్నలను అడగడంలో ప్రాధాన్యత ఏమి?

**రూపాలంకారం :** నమోదుచేయబడిన ప్రతి భాగంలో ఆధ్యాత్మిక సత్యాన్ని బోధించుటకు చెప్పే కథ యాత్రికుని ప్రయాణం ఒక రూపాలంకారం అదే మాదిరి

ఎఫెసీ 6:11-17 లో క్రైస్తవుడు ధరించవలసిన సర్వాంగ కవచము,

**అభ్యాసము:** గలతీ 4:22-26 విస్తరించబడిన రూపాలంకారం, పౌలు బోధలోని సత్యాన్ని విశదీకరించుటకు శారా, హాగరుల పోలికను వాడాడు . వీరిద్దరి మధ్య పోలికలేవి? ఈ విధంగా వివరించుటకు పౌలు ఈ పోలికను ఎందుకు ఎంచుకున్నాడనుకుంటున్నావు!

**ఉపమానం :** రెండు వస్తువులు లేదా జీవుల మధ్య వున్న పోలికలమీద ఆధారపడి చెప్పే అలంకారం. “నేనే ద్వారం” (యోహాను 10:7-9), ఒకదాని సత్యం మరొకదాని సత్యాన్ని దృవీకరిస్తుంది. ద్వారము గృహంలోకి ప్రవేశాన్ని ఏ విధంగా కలిగిస్తుందో అదే విధంగా యేసు దేవునియొద్దకు చేరుటకు ద్వారము అని చెప్పడం.

**అభ్యాసము:** లూకా 13:32లో యేసు హేరోదును నక్క అని సంబోధించాడు. దానికి అర్థం నాలుగు కాళ్ల మీద నడిచే చిన్న జంతువా హేరోదు? అలాకాక పోతే దానికి అర్థం ఏమి? హేరోదును నక్కతో పోల్చడంలో యేసు భావం ఏమిటి?

**పోలిక :** రూపాపలంకారంలో ఇది అతి చిన్నది అయినప్పటికి సర్వసాధారణమైనది. ఇది రెండు వస్తువుల మధ్యవున్న పోలికను తెలియజేస్తుంది. ఒక దాని విషయంలో సత్యమైనచో రెండవదాని విషయంలో కూడా సత్యమే. సాధారణంగా 'వలె';

' లా' పదాలు పోలికను సూచిస్తాయి. యోషయా 53:6 ఇలా చెప్పుచున్నది – మనమందరము గొఱ్ఱెలవలె త్రోవతప్పిపోతిమి. గొఱ్ఱెలు అమాయక జీవులు, నిస్సహాయమైనవి, తెలివిమాలినవి. అపాయాన్ని పసిగట్టలేవు, తమ్ముతాము కాపాడుకొన లేవు జాగ్రత్తగా కనిపెట్టకపోతే దారి తప్పి ప్రమాదాల పాలౌతాయి. యేసు లేకుండా మనంకూడా అంతే.

**అభ్యాసము:** కీర్తన 1లో 3,4 పోలికలు ఉన్నవి, అనేవి?

1థెస్స 5:2 లో పోలికలేని దేనిలో పోల్చబడింది? ఏ విషయం రాబట్ట బడింది?

సామెతలు 10:26 ఇక్కడ దేనితో పోల్చబడింది పోలిక విషయం ఏమిటి?

**వ్యక్తిత్వాన్ని ఆపాదించడం:** మనుష్యుల క్రియలను నిర్జీవ పదార్థాలకు ఆపాదించడం. " ఓ మరణమా, నీ ముల్లెక్కడ" (థెస్స 15:55)." మీ యెదుట పర్వతమయినా మెట్టలైనను సంగీత నాదము చేయును పొలములోని చెట్లన్నీయు చప్పట్లు కొట్టును."

**అభ్యాసము:** యెషయా 55:12– ఇందులో వ్యక్తిత్వాన్ని అపాదించే రెండు నిర్జీవ వస్తువులు ఉన్నవి, అవేవి? అవి వేటిని సూచిస్తున్నాయి? ఈ వివరణ చెప్పడం వలన ప్రయోజనమేమి?

రూపాలంకారం దేవుని సత్యాన్ని అర్థం చేసుకొనుటకు మరియు గుర్తు పెట్టుకొనుటకు తేలిక పరచును. "దేవుడు నా కాపరి" అంటే ఏమిటో మనకందరికి తెలుసు. ఇలాంటి రూపాలంకార వచనాలు ఎన్నో బైబిలులో ఉన్నాయి. బైబిలును

అధ్యయనం చేసేటప్పుడు అలాంటి రూపాలంకారలకై చూడుము. ఇతరులకు బోధించేటప్పుడు మరియు ప్రకటించేటప్పుడు వాటిని వాడుము. మన బోధను శ్రోతలు అర్థం చేసుకొనుటకు అవి మన సమాచారానికి రంగును మరియు మసాలా దినుసులను అందిస్తాయి.

**అభ్యాసము:** అభ్యాసము కొరకు కొన్ని వచనాలను చూడుము: సామెతలు 1:20 12:19; లూకా 13:32 18:1-7; 1కొరింథీ 4:8 యెష 55:9 12 రోమా 7:1-6 3:30; న్యాయాధిపతులు 12:7 హెబ్రీ 1:14, 10:20 ద్వితియో 1:28; గలతీ 1:10 5:1 4:14 21-31 1:18 18:25; సంఖ్య 21:6-9 మత్తయి13:3-8 24:42 5:13; ఆది 18:25 యోహాను 3:14 6:51-63.

## డి. సాదృశ్యాలు

" మోషేయు సమస్త ప్రవక్తలను మొదలు కొని లేఖనములన్నిటిలో తన్ను గూర్చిన వచనముల భావము వారికి తెలుపెను" (లాకా 24:27). అలాంటి బైబిలు అధ్యయనానికి వెళ్లివుంటే ఎంత గొప్పగా ఉండేది! తనను గురించి పాత నిబంధనలో చెప్పబడిన మాటలను యేసు వారికి వివరించెను . ఆదికాండం 3:15 నుండి పేర్కోనబడిన ప్రవచనాలనన్నింటిని గురించి మరియు రాబోయే మెస్సయాను గురించిన బోధనలనన్నింటిని వారికి వివరించెను. లేఖనాలలో కొన్ని మాత్రమే ఆయన వారికి వివరించెను. ఆ రోజున యేసు చరిత్రలో పంచుకున్న వాటిని నేడు మనము సాదృశ్యాలుగా పిలుస్తున్నాము.

పాతనిబంధనలోని వ్యక్తి లేదా వస్తువు లేదా సంఘట నూతన నిబంధనలో పూర్తిగా వివరించబడిన ఒక అధ్యాత్మకి సత్యన్ని తెలుయజేసేదే సాదృశ్యరూపకం భౌతిక సంఘటనలు వాస్తవాలే గాని ఆ రోజుల్లో ప్రజలకు వాస్తవ సంఘటన

భావనతో పాటు అప్పట్లో పూర్తిగా వ్యక్తం చేయబడని ఆధ్యాత్మిక సత్యం యొక్క దృశ్యాన్ని అది మోసికొని వస్తుంది.

వ్యక్తి లేదా సంఘటన లేదా వస్తువులకు ముందు నీవు చూసే నీడ లాంటిది సాదృశ్యరూపకం ఒక వ్యక్తి తన నీడను నీకు కనబరచక ముందు బిల్డింగ్ మూలన చుట్టి వున్న నీడ లాంటిది సాదృశ్యాలు.  నీడ అస్పష్టంగా ఉండుట వలన గుర్తుపట్టుట కష్టము కేవలం సులభముగా సంక్షిప్త వివరణ ఇస్తుంది. నీవు ఆవ్యక్తికి చూసినప్పుడు అన్ని విషయలను గురితంచగలవు సాదృశ్య రూపకం కూడా అలాంటిదే ఉదా: ఆది 3:15లో తన్ను గురించిన మొదటి ప్రవచనాన్ని గురించిన యేసు పేర్కొనక ముందు ఆదాము హవ్వలు పాపము చేశాక వారికి చర్మపు వస్త్రాలను తరువాత చేసి తొడిగించిన ఘటన సిలువలో తాను చేయబోయే బలియాగానికి సాదృశ్యంగా ఉందని వారికి వివరించారు. తాను చేసే పనుల ద్వారా మానవుడు. ఆకులతో చేయబడిన కచ్చడములతో పాపాన్ని కప్పలేడు, మానవుడు నిస్సహాయడు, అయితే కేవలం పాపాన్ని కప్పే వస్రాన్ని పొందుకుంటాడు. కేవలం నిర్ధోషమైన రక్తంలోనే పాపం కప్పివేయబడుతుంది వారు ధరించిన చర్మము జంతువులది అయితే అతడు దాని స్వకరించక పోతే ప్రయోజనం పొంద లేడు పాత నిబంధన బలి వ్యవస్థలో ఈ సాదృశ్యం కొనసాగించబడింది. ఈ వ్యవస్థను వాడినా వారు యేసు  సిలువ బలి మరణమును గురించి గ్రహించ లేదు వారు పరిశుద్ధిమైన దేవుని దయను బట్టి బ్రతుకుతున్నామని అనుకోలేదు వారి పాపము కొరకు నిర్ధోషమైన రక్తం చింధించిబడింది. వారికి తెలియని సంఘటనకు ముందు ఇది ఛాయ నీడ మాత్రమే, అంత స్పష్టమైనది కాదు గాని మౌలిక సత్యాన్ని మాత్రం తెలియపరుస్తుంది. పౌలు ప్రకారం యేసు ఆదాముకు సాదృశ్యముగా ఉన్నాడు. రోమా 5:14 బైబిల్ నిండా సాదృశ్యాలు ఉన్నవి నూతన నిబంధన సత్యాన్ని గ్రహించుటకు అవి మనకు సహాయపడతాయి.

పాస్టరు తన సందేశాన్ని వివరించుటకు కథలను ఎలాగు చెబుతాడో అలాగే దేవుడు సిద్ధాంతాలను మనకు తేటగా వివరించుటకు సాదృశ్యాలను వాడుతాడు. స్పష్టముగా మనం చూడ గల్గేలా తెరువబడిన కిటికీ లాంటివి సాదృశ్యాలు తనకు ఏమి జరింగించుతాడో విశదీకరించుటకు యేసు యోనాను సాదృశ్యంగా వాడెను. (చనిపోయి మూడవ రోజున లేపబడుట)

వాస్తవానికి, నూతన నిబంధనలోని అధ్యాత్మిక సత్యాలకు పాత నిబంధన ఒక సాదృశ్య రూపాకాన్నిస్తుంది. మానవుడు పాపభూయిష్టుడు (అదికాండం), లోకాధికారం క్రింద ఉన్నాడు (ఐగుప్తు) శరీరము (వారికివారే) అపవాది (ఫరో) కేవలం దేవుడు మాత్రమే విడుదల చేయగలడు, ఏ విధముగా రక్తం ద్వారా (పస్కా పండుగ) శక్తిచేత (ఎర్రసముద్రం పాలయైంది దేవుని సన్నిధిలో వారికి నూతన జీవం అనుగ్రహించబడింది. వారు పరిశుద్ధమైన విధేయతగల జీవనాన్ని గడపాల్సి ఉంది. అలా చేసినప్పుడు వారికి జయం, దీవెనలు కలుగుతాయి. అలా చేయనప్పుడు ఓటమి, దీవెనలు ఉండవు భౌతికంగా పాత నిబంధన కథ ఇది. మన జీవితాల ఆధ్యాత్మిక కథా రేఖ ఇది. పాత నిబంధన సాదృశ్యాన్ని అర్థంచేసికొనుటద్వారా మనం (పెద్దలు, పిల్లలు కూడా) నూతన నిబంధన సిద్ధాంతలను ప్రశంసించగలము.

ఆగస్టీన్ ఇలా అన్నాడు – "పాతలో క్రొత్తది దాగి ఉంది క్రొత్త దానిలో పాతది బయలు పరచబడినది" మనకు ఈ రెండు అవసరము, సంపూర్ణమైన, స్పష్టమైన దృశ్యంకోసం. ఈ రెండింటిని ఏకతాటి మీదికి తెచ్చుటకు సాదృశ్యాలు అవసరం. ఈ క్రింద ఇవ్వబడిన సాదృశ్యాల పట్టికను వాడుకొనుము. దేవుని నుండి ఈ అద్భుతమైన సత్యాలను అభివృద్ధి చేసికొనుచుండగా ఆయన ఆత్మ బయలపరచునట్లుగా దేవుని అడుగుము.

**సాదృశ్యరూపకాలు:**

**అహరోను :** యాజకునిగా క్రీస్తు - నిర్గ 28:1 లేవీ 8:12

**ఏబేలు :** వధింపబడిన గొర్రెలకాపరిగా క్రీస్తు - ఆది 4:2

**తుమ్మకర్ర**: క్రీస్తు మానవస్వభావం - నిర్గమ 26:15; యెష53:2

**ఆదాము** : క్రీస్తు రెండవ లేదా ఆఖరు ఆదాము, నూతన సృష్టికి అధినేత - రోమా5:14, 1కొరింథీ 15:22

**సౌందర్యము, బంధం:** ఇశ్రాయేలులో క్రీస్తు- జెకర్యా 11:7

**బెన్యామీను** - శ్రమనొందువాడు, విజేత - ఆది 35:18, 43:34

**పక్షులు:** మరణ పునరుత్థానంలో క్రీస్తు - లేవి 14:4

వధింపబడిన పక్షి - మరణంలో క్రీస్తు

సజీవమైనపక్షి- రక్తంలో ముంచబడిన, క్రీస్తు పునరుత్థానంలో

**రక్తము, బల్యర్పణ:** నిర్దోషమైన రక్తము దేవుని పరిశుద్ధను సంతృప్తి పరిచేది లేవి17:11

**దహనబలి:** లేవీ 1:3

ఎ) ఎద్దు : సేవకునిగా క్రీస్తు

బి) గొఱ్ఱె : మరణానికి క్రీస్తు సమర్పించుకొనుట

సి) మేక : పాపికి ప్రతిక్షేపణగా క్రీస్తు

డి) పిచ్చుక, పావురము - పేదవాని బలిగా క్రీస్తు

**ఆశ్రయపురాలు :** క్రీస్తులో తీర్పు నుండి ఆశ్రయం- సంఖ్య 35:15

**చర్మపు చొక్కాలు :** విశ్వాసి నీతి క్రీస్తు - ఆది 3:2; ప్రకటన 19:8

**వాగ్దాన భూమి గింజ:** క్రీస్తు పునరుత్థానం, మహిమపరచబడడం– యెషయా 5:11

**దావీదు :** గొర్రెలకాపరిగా, రాజుగా – 1దిన 17:7

**పండుగలు :** లేవి 23

ఎ) పస్కా : పాపం కొరకు క్రీస్తు మరణం

బి) పులియని రొట్టెలు క్రీస్తు పాపరహిత జీవితం

సి) ప్రథమఫలం – క్రీస్తు పునరుత్థానం

డి) పెంతుకొస్తు – యూదులను అన్యులను తనలో ఏకం చేసుకొనుటకు పరిశుద్ధాత్మను పంపించుట

ఈ) బూరల : యూదుల సమకూర్పు

యఫ్) ప్రాయశ్చిత్తం : ఇశ్రాయేలు క్రీస్తు వైపు మళ్ళుట

జి) ప్రత్యాక్షగుడారము – క్రీస్తు రాజ్యము

**సన్నపు నార వస్త్రము :** క్రీస్తు పాపరహితజీవితం నిర్గమ 26:1

**ద్వారము లేదా గవిని** : రక్షణ కొరకు క్రీస్తు ద్వారము

ఎ) మందసము ఆది 6:16

బి) ప్రత్యక్ష గుడారం నిర్గ 27:16 యోషయా 10:7

**మేకలు** – లేవి 16:5–10

ఎ) మేక బలి: దేనిని న్యాయాన్ని సంతృప్తి పరచే క్రీస్తు మరణం

బి) బలిమేక : క్రీస్తు మన పాపాన్ని భరించుట హెబ్రీ 9:26

**ఇస్సాకు** ఆది 21:3, 22:9, 24:1

ఎ) దేవుడు వాగ్దానం చేసినట్లుగా అద్భుత జననం

బి) మరణం అనుగుణంగా విధేయత

సి) పునరుత్థాన సాదృశ్యం హెబ్రీ 11 :19

డి) పిలువబడిన పెండ్లికుమార్తెయొక్క పెండ్లికుమారుడు.

**యోనా :** క్రీస్తుచనిపోయి, మూడవ దినమున లేపబడును మత్త 12:39

**యోసేపు :** పరిశుద్ధమైన సాదృశ్యరూపకంలో ఒకటి

ఎ) తండ్రి ప్రేమకు పాత్రుడు ఆది 37:3, మత్త 3:17

బి) సహోదరులచే ద్వేషింపబడెను ఆది 37:4; యోహాను 15:25

సి) ఉన్నతమైన విషయాలు తిరస్కరించబడెను. ఆది 27:8; మత్త 21:37-39

డి) సహోదరులే చంపేయాలని మాటు పన్నాగాలు ఆది 37:18 మత్త 26:34

ఈ) సహోదరులచే అప్పగింపబడెను ఆది 37:24 మత్త 27:35-32

యఫ్) అన్యురాలిని వివాహం చేసుకున్నాడు ఆది 41:4-41, అ.కా 15:14 ఎఫె 5:25-32

జి) సహోదరులచే సమాధానపడిన తరువాత హెచ్చింపబడెను ఆది 45:15; ద్వితి 30:1-10 రోమా 11:1,15, 25-26

**యెహోషువ :** గ్రీకు భాషలో యేసు, రక్షణకు కెప్టెన్ హెబ్రీ 2:10-11

**రక్తసంబంధమైన విమోచకుడు:** రూతు

ఎ) వ్యక్తి మరియు స్వాస్థ్యము లేవి 25:25-48 గలతీ 4:5

బి) రక్తసంబంధియై ఉండాలి - లేవి 25:48-49 రోమా 3:12-13, గలతీ 4:4 హెబ్రీ 2:14

సి) విమోచించగలవాడై ఉండాలి. రూతు 4:4-6, యెష. 10:11,18

డి) పూర్తి పైకము చెల్లించాలి లేవీ 25:27, గలతీ 13:13

**వెలుగు :** క్రీస్తు లోకానికి వెలుగు, ఆది. 1:10, 1యోహా 1:5

**మన్నా :** క్రీస్తు జీవాహారం, నిర్గ 16:35, యెహోషు 5:11, యోహా 6

**నైవేద్యము :** శ్రమలచే పరీక్షింపబడిన పరిపూర్ణ మానవుడు క్రీస్తు,

లేవీ 2:1

**మెల్కీసెదెకు:** క్రీస్తు రాజు, యాజకునిగా - ఆది 14:18, కీర్త 110:4, హెబ్రీ 6:28, 7:23-24

**మోషే :** క్రీస్తు మన విమోజకుడు ప్రవక్త - నిర్గమ 2:2

**నాజీరుచేయబడినవాడు:** దేవునికి ప్రతిష్టించబడినవాడు క్రీస్తు

సంఖ్యా 6:1

**సమాధానార్థబలి:** లేవి 3: కొలో. 1:20, ఎఫెసీ 32:14,17

**మందసం పెట్టెలో పరిరక్షణ:** క్రీస్తు విశ్వాసుల పట్ల శ్రద్ధ కలిగి

ఉంటాడు 2 పేతురు 2:5,7,9

**యాజకత్వం :** క్రీస్తులో విశ్వాసుల యాజకత్వం

**పొట్టేలు :** క్రీస్తు మన ప్రతిక్షేపణ బలి

ఆది 22:29, లేవీ. 16:3, హెబ్రీ. 10:5-10

ఎర్రని ఆవు దూడ - విశ్వాసి స్థానంలో క్రీస్తు బలికావడం, మరియు

శద్ధీకరణ, సంఖ్యా 19:2, 1యోహాను 1:7,9

**బండ :** పరిశుద్ధాత్మ క్రుమ్మరింపు నిమిత్తం క్రీస్తు కొట్టబడెను. నిర్గమ 16:6, సంఖ్యా 20:8, 1కొరి. 10:4, 1 పేతురు 2:8, మత్త 21:44

**అహరోను కర్ర :** పునరుతా&థనంలో క్రీస్తు - సంఖ్యా 17:8

ఇత్తడి సర్పము : క్రీస్తు మనకోసం పాపముగా చేయబడెను - సంఖ్యా 21:9, యోహాను 3:14

**పాపపరిహారార్థ బలి :** మన స్థానంలో క్రీస్తు - లేవీ 4:2, 2కొరి. 5:21

**ఇంపైన దహనబలి :** క్రీస్తు పరిపూర్ణత బలిగా అర్పించుట - లేవీ 1:9, 2 కొరి. 5:21

**ప్రత్యక్ష గుడారం :** నిర్గమ 25:9

ఎ) ఇత్తడి బలిపీఠం: బల్యర్పణ ద్వారా ప్రాయశ్చిత్తం - నిర్గ 27:1

బి) ఇత్తడి గంగాళము : ఆధ్యాత్మిక నూత్నీకరణ (పరిశుద్ధాత్మ ద్వారా) క్రీస్తు అపవిత్రత నుండి పవిత్రపరచును - నిర్గమ 30:18, యెష 13:2-10, ఎఫెసీ 5:25, 1 యోహా 1:9

సి) సముఖపు రొట్టెల బల్ల: క్రీస్తే జీవాహారము - నిర్గమ 25:30

డి) దీప స్తంభము : క్రీస్తే వెలుగు - నిర్గమ 5:31

ఈ) ధూపవేదిక : క్రీస్తే మన విజ్ఞాపన కర్త - లేవీ 30:1, యోహాను 17, హెబ్రీ 7:25, 13:15; ఆయన నామము లోనే మనం ప్రార్థించాలి -యోహా 14, ప్రక 5:8

యఫ్) నిబంధన మందసము : నిబంధన సంబంధం ద్వారా ప్రవేశం (మన నిబంధనయైన క్రీస్తు ద్వారా ప్రవేశం) నిర్గ 25:10

జి) కరుణాపీఠం : దేవునిచే అంగీకరించబడుట (క్రీస్తు ద్వారా) రోమా 3:25

**పాపపరిహారార్థ బలి:** పాప గాయానికి క్రీస్తు ప్రాయశ్చిత్తం చేశాడు - లేవీ 5:6, 7:1-7, కీర్తనలు 51:4

**గువ్వ :** క్రీస్తు నిర్దోషత్వం - హెబ్రీ 7, లేవీ 1:3,14

**ప్రత్యక్ష గుడారం తెర**: క్రీస్తు మానవ స్వభావం పరిపూర్ణం, మనకోసం మరణంలో నలుగగొట్టబడెను - నిర్గమ 26:31, మత్త 26:26, 27:50, హెబ్రీ 10:20

**అభ్యాసము :** యోహాను 3:15-16 - చదువుము, ఇక్కడ ఎలాంటి పోలికను చూస్తున్నావు? 'వలె' లాంటి పోలికి అంతేగాక సాదృశ్య రూపకం కూడ. ఎలాంటి సాదృశ్యము? అరణ్యంలో సర్పము యేసును గురించి చెబుతుంది (ఈ కథ గురించి నీకు తెలియకపోతే సంఖ్యాకాండం 21వ అధ్యాయాన్ని చదువుము)

## డి) అంకెలు (సంఖ్యలు)

సరైన రీతిలో చేస్తే అంకెలను గురించిన అధ్యయనం ఎంతో అర్థ వంతంగాను, అద్భుతంగాను ఉంటుంది. అయితే ఈ విషయంలో జనులు అతిగా చేస్తారు. కొందరు బైబిలులోని అంకెల సాదృశ్య అర్థాన్ని అసలు పట్టించుకోరు, మరికొందరు ప్రతి అంకెలోను సాదృశ్య అర్థాన్ని వెదకుటకు ప్రయత్నిస్తారు. అయితే మనకు సమతుల్యత అవసరము. అప్పటి పాఠకులు ఏ విధంగా అర్థంచేసుకున్నారో ఆ విధంగా మనం అంకెలను అర్థంచేసుకోవాలి.

బైబిలులో వాడబడిన అంకెలే అతి సామాన్యమైన వాడుక. ఇంత అని నిర్థిష్టంగా లెక్క చెప్పటకు (సంఖ్యాకాండంలో వలె) అయితే అనేక సదర్భాలలో అధ్యాత్మిక సత్యాలను వివరించుటకు అంకెలు వాడబడినవి. (ప్రకటన గ్రంథం వలె). పాత నిబంధన కాలంలో బబులోను, ఐగుప్తు మరియు ఇత ప్రదేశాలలో అంకెలను  తమ రచనలలో శాస్త్రులు వాడేవారు. హమ్మురాబి కాలంలో ఇది ఆరంభమైనప్పటికి, ఇప్పుడు అనేక సంస్కృతుల, ప్రతి తరంలో కూడా ఆ విధంగా రచనలను చేయుటకు వాడబడుచున్నవి.

బైబిలులో సంజ్ఞలను (గుర్తులను) గురించి అధ్యయనం చేయడం ఒక భాగం. వెలుగు (దేవుని సూచించుటకు) చీకటి (సాతాను, కీడును సూచించుటకు), రక్తం (పాప క్షమాపణకు), సిలువ (విమోచన మొత్తం ప్రక్రియకు) గుర్తుగా వాడడం మనకు సుపరిచతమే ఆధ్యాత్మిక సత్యాలను బోధించుటకు మనం రంగులను వాడుతాం (పాపానికి నలుపు రంగు, రక్తానికి ఎరుపు, నీలం మహిమకు గుర్తుగా వాడతాము.

సాదృశ్యాలవలె గుర్తులు కూడ అక్షరార్థం మరియు రూపక అర్థాన్ని కలిగి ఉంటాయి. అదే మాదిరి అంకెలు కూడాను. సాధారణంగా అంకెలు వాటి సంఖ్య విలువను పోగొట్టుకోవు, సాదృశ్యాలుగా మారినప్పుడు, వాస్తవంగా సంఖ్యా విలువతో పాటు సాదృశ్యక అర్థాన్ని రెండిటిని అవి కలిగి ఉంటాయి.

బైబిలులో పేర్కొనబడిన అంకెల సాదృశ్య అర్థాల సారాంశాన్ని క్రింద ఇస్తున్నాం:

**1. ఐక్యత :** ఒకటి దేవుని ఐక్యకతకు సాదృశ్యం (ద్వితి 6:4, జెకర్యా 14:9, మార్కు 12:32, యోహాను 10:30). దేవుడు ఒక్కడే అని తెలియజేస్తుంది. ఎఫెసీ 4:4–6లో 7 విశిష్ఠమైన ఒకట్లు ఉన్నవి.

**2. సమైక్యత:** ఐక్యతకు మరియు విభజనకు రెండు గర్తు. కటుంబ ఐక్యతకు స్త్రీ, పురుషులు ఇద్దరు ప్రామాణీకం (ఆది. 1:27, 20:20–24). జతలుజతలుగా నోవహు ఓడలోకి జంతువులు వెళ్లెను (ఆది. 7:9). ఒకరినొకరు తోడుగా ఇద్దరు కలిసి పనిచేయుట కద్దు. యెహోషువా మరియు కాలేబులు (యెహోషువ 2:1). యేసుప్రభువు శిష్యులు 12 మంది, 70 మంది ఇద్దరేసి చొప్పును పంపబడ్డారు (మార్కు 6:7, లూకా 10:1). అదనంగా, సీనాయి యొద్ద రెండు పలకలు, జంతువు బలి సాధారణంగా రెండేసి చొప్పున అర్పింపబడతాయి, సరైన న్యాయ విచారణకు ఇద్ధరు సాక్ష్యులు అవసరం. మహా శ్రమలకాలంలో ఇద్దరు సాక్ష్యమిస్తారు (ప్రకటన 11:3).

**3. దైవత్వము:** మూడును దైవిక అంకెగా పిలుస్తారు, ఎందుకనగా, పరిశుద్ధ వస్తువులను పిలిచేటప్పుడు మూడంకెలను తరుచుగా వాడతారు. త్రిత్వము (తండ్రి, కుమార, పరిశుధ్ధాత్మ). మూడవ దినము పరిపూర్ణతకు గుర్తు (నిర్గమ 19:11, హోషియా 6:2, లూకా 13:32, యోహాను 1:17, మత్తయి 12:40, 1 కొరింథీ 15:4. యేసు అంతరంగిక వలయంలో ముగ్గురు శిష్యులు ఉండేవారు (మత్త 26:37, మార్కు 9:2); మూడు గొప్ప పండుగలు. యేసు మూడు రకాల శోధనలను ఎదుర్కొనెను, పేతురు యేసును ఎరుగనని ముమ్మారు బొంకెను. “నీవు నన్ను ప్రేమింస్తున్నావా” అని యేసు పేతురును ముమ్మారు అడిగెను. యేసు మూడవ దినమున లేపబడెను. దేవుడు మూడవ ఆకాశమున ఉన్నాడు.

**4. భూసంబంధిత పరిపూర్ణత :** బైబిలులో పరిపూర్ణతకు గుర్తు చతురస్రం – నాలుగు భుజాలు. నాలుగు ఋతువులు, కంపాసుకు నాలుగు దిక్కులు, చంద్రునిలో

నాలుగు భాగాలు, నాలుగు భూతాలు (భూమి, ఆవిరి, నీరు, అగ్ని). నాలుగు ప్రపంచ శక్తులు (దానియేలు 2:7), 4 సువార్తలు.

'యావే' అనే దైవిక నామంలో హెబ్రీ భాషలో నాలుగు అక్షరాలు. దేవునికి సాదృశ్యంగా నాలుగు జీవులు (యెహె 1, ప్రకటన 4:6). ఏదేను తోటలో నుండి నాలుగు నదులు పారుచుండెను (ఆది. 2:10). నాలుగు పదులు నలభై, పరీక్ష సమయం. జలప్రళయం సమయంలో నలభై రేయింపగళ్లు వర్షం కురిసెను. మోషే 40 ఏండ్లు ఐగుప్తులో శిక్షణ పొందెను. 40 ఏండ్లు మిద్యాను అరణ్యంలో, మరో నలభై ఏండ్లు అరణ్యంలో యూదులతో గడిపెను. ధర్మశాస్త్రాన్ని పొందిన సమయంలో 40 రోజులు సీనాయి పర్వతం మీద మోషే గడిపెను. వేగుల వారు 40 రోజులు సంచరించిరి. ఇశ్రాయేలీయులు 40 సంవత్సరాలు అరణ్యంలో తిరిగారు, సౌలు, దావీదు, సొలోమోను 40 ఏండ్లు పాలించారు. గొల్యాతు ఇశ్రాయేలీయులను 40 రోజులు భయ బ్రాంతులకు గురిచేసెను. వినాశానికి ముందు నీనెవె 40 రోజులు గడువును పొందెను. ఏలీయా 40 రోజులు ఉపవాసముండెను. అరణ్యంలో యేసు 40 రోజులు ఉపవాసముండెను. యేసు పునరుత్థానం తరువాత నలభైరోజులకు అహోరణమయ్యెను. శిక్ష ఒకటి తక్కువ నలభై కొరడా దెబ్బలు.

4-40-400 ఏండ్లు బానిసలుగా ఉండిరి. మలాకీ నుండి క్రీస్తు వరకు 400 నిశ్శబ్ద సంవత్సరాలు.

**5. విభజన :** లేఖనాలలో 5 అంకె తరచుగా వాడబడలేదు. ఐదుగురు బుద్ధిగల కన్యకలు, ఐదుగురు బుద్ధిలేని కన్యకలు (మొత్తం 10 మంది), ఐదు రొట్టెలు, యేసు ఐదువేల మందికి భోజనం పెట్టెను. గొల్యాతుతో తలబడడానికి దావీదు ఐదు రాళ్లతో సిద్ధమాయెను. పంచేంద్రియాలు, మోషే వ్రాసిన పంచకాండాలు గలవు (ఆదికాండం నుండి ద్వితియోపదేశకాండము వరకు).

**6. మానవుడు (విఫలత):** 6వ అంకె మానవునికి గర్తు. దేవుడు లోకాన్ని ఆరు రోజుల్లో సృజించెను, ఆరవ రోజున మానవుని చేసెను. మానవుడు వారానికి ఆరు రోజులు పని చేయాల్సి ఉంది. దాసుడు విడుదల పొందుటకు ఆరు సంవత్సరాలు సేవ చేయాలి. భూమి ఆరు సంవత్సరాలు పంట పండాలి, ఏడవ సంవత్సరం బీడుగా ఉంచాలి. ఆరు రోజులు యూదులు ఎరికో కోట చుట్టూ ప్రదక్షణ చేసిరి, రోజుకోసారి చొప్పున. సొలోమోను సింహాసనం మీదికి ఎక్కాలంటే ఆరు మెట్లు ఎక్కాల్సి ఉండెను (1 రాజు 10:19). నెబుకద్నేజరు ప్రతిమ అరువది మూరల ఎత్తు, ఆరు  మూరల వెడల్పు. 7వ అంకె దేవుని పరిపూర్ణతకు గుర్తైతే 6వ అంకె అసంపూర్ణానికి, మానవునికి గుర్తు. ప్రకటన గ్రంథంలో మృగము యొక్క అంకె 666 (ప్రకటన 13:13-18). (6x10x10 ) +( 60x10) అని కూడా వ్రాయవచ్చును. మానవుని కీడుకు మూడు రెట్లు.

**7. పవిత్ర పరిపూర్ణత :** లేఖనాలలో, పవిత్ర సంఖ్యలలో ఏడుకు ఎంతో ప్రాధాన్యత ఉంది, ఇది పరిపూర్ణతకు నెరవేర్పుకు గుర్తు. 3+ 4 =7, అనగా దైవిక అంకె మరియా లోకం అంకెల కలయికతో ఏర్పడినది. బైబిలులో ఇతర అంకెల కంటె ఏడవ అంకె అతి తరచుగా వాడబడింది. దేవుడు ఏడవ రోజున విశ్రమించి, పరిశుద్ధపరచెను. యూదుల సబ్బాతుకు, సబ్బాతు సంవత్సరానికి ఇది విధానాన్ని ఏర్పరచెను (7x7). తరువాత జూబ్లి సంవత్సరం. నోవహు ఓడలోకి ప్రవేశించాక ఏడు రోజుల కృపాకాలం తరువాత వర్షం మొదలైయ్యెను. ఐగుప్తులో ఏడు సంవత్సరాల కరువు మరియు 7 సంవత్సరాల సమృద్ధి కలిగెను. ఇశ్రాయేలీయుల ఎరికో పట్టణం చుట్టు ఏడు మారులు ప్రదక్షణం చేశాక గోడలు కూలెను. యూదుల పండుగలు మరియు బలులలో తరచుగా 7 అంకెను వాడుతారు. ఏడు పండుగలు, దీపస్తంభం ఏడు కొమ్మలు. యాజకులుగా వారు ప్రతిష్టింపబడక ముందు ఆహరోను మరియు అతని కుమారులు ఏడు రోజులు ప్రత్యక్ష గుడారంలో నిలిచి ఉన్నారు. నయమాను యోర్దానులో ఏడు మారులు  మునిగెను. యేసు సిలువ మీద నుండి

ఏడు మాటలు పలికెను. ప్రకటన గ్రంథంలో ఏడు అంకె అనేక మారులు వాడబడెను. 7 విభాగాలుగా ప్రకటన గ్రంథం విభాగించబడెను. ప్రతి విభాగంలో ఏడు విషయాలు పేర్కొనబడినవి: ఏడు సంఘాలు, ఏడు పాత్రలు, ఏడు తీర్పులు, ఏడు ముద్రలు, 7 బూరలు, తీర్పులు 7 మున్నగున్నవి. మహా శ్రమల కాలం కూడ ఏడు సంవత్సరాలు, దానియేలు నుండి వెయ్యియేండ్ల పాలన వరకు ఇశ్రాయేలు చరిత్ర 70 (7x10)

7 ను 2చే విభాగిస్తే మూడున్నర, ఇది అసంపూర్ణతకు గుర్తు.

14,49,70 ఇవన్నియు 7 గుణాంకాలు (7x2,7x7, 7x10).

పస్కా పండుగ తరువాత 49వ రోజు పెంతకొస్తు పండుగ, సునాద సంవత్సరం 49 ఏండ్ల తరువాత. యేసు 70 మంది శిష్యులను పంపెను.

**8. నూతన ఆరంభం :** 8వ రోజు నూతన వారానికి ఆరంభం. యేసు 8వ రోజున అనగా వారంలో మొదటి రోజున తిరిగి లేచెను. ఓడలో ఎనిమిది మంది రక్షింపబడ్డారు. యేసు ఎనిమిదొవ దినమున సున్నతి పొందెను. దావీదు యెష్షయి 8వ కుమారుడు. ఇశ్రాయేలీయులు పండుగలు, బలులుకు ఎనిమిది అంకె తరువాత వాడబడుతుంది.

**10. మానవ సంపూర్ణత :** మానవునిక 10 వేళ్లు (కాలికి, చేతులకు) గలవు మానవుని సంపూర్ణతకు గుర్తు 10వ అంకె. 10 ఆజ్ఞలు; 10 మంది కన్యకలు, ఐగుప్తులో 10 తెగుళ్లు. 10 పరీక్ష సమయాన్ని కూడా సూచిస్తుంది. రోష్ హాసన్నా నుండి యోమ్ కిప్పూర్ వరకు 10 రోజులు ఆరోహణం నుండి పెంతుకొస్తు వరకు 10 రోజులు. 10x10x10= 1000 – వెయ్యేండ్ల పాలన కాలము.

**12. నిత్యత్వపు ఎంపిక :** దైవిక అంకె 3 మరియు లోకం అంకె 4రెండింటిని హెచ్చిస్తే వస్తుంది 12 (3x4=12). హెబ్రీ సంవత్సరం 12 మాసాలుగా విభజించ బడింది. ఒక దినము 12, 12 గంటలుగా విభజించబడింది, ఇశ్రాయేలుకు 12

మంది కుమారులు, 12 గోత్రాలు, 12 మంది అపొస్తలులు. యేసు 12వ ఏట దేవాలయాన్ని దర్శించెను. 12x120 =14400-మహాశ్రమల కాలంలో యూదులైన సువార్తికులు. అలాగే నూతన యెరూషలేము గోడ పొడవు.

**అభ్యాసము :** ఈ క్రింది లేఖన భాగాలను చదివి, అంకెలు అక్షరార్థంగా లేదా సాదృశ్యరూపకముగా చెప్పబడినవా? ప్రతి సంఖ్య యొక్క సాదృశ్య అర్థం మేమిటి? వచనం ఏమి చెబుతుందో అది ఎలా మనకు స్పష్టతను ఇస్తుంది?

ఆది. 2:2 :-----------------------------------

ఆది 7:2:-------------------------------------

ఆది 7:4:--------------------------------------

నిర్గమ 8:27 :----------------- నిర్గమ 20:1-17:--------

## 6. ఇతర వనరులు

అనేక మంది వరాలు గలిగిన బైబులు పండితులు అనేక సంవత్సరాలుగా గ్రంథాలను వ్రాసి, వెబ్‌సైట్లను పొందుపరిచారు. అవి మన బైబిలు అధ్యయనానికి ఎంతగానో ఉపకరిస్తాయి. అవి మనకు ఎంతో సమయాన్ని ఆదా చేయడంతో పాటు సత్ఫలితాలను ఇస్తాయి. కేవలం వాటిని ఎలాగు వినియోగించుకోవాలో తెలుసుకుంటే సరే. అయితే బైబిలు అధ్యయనానికి ప్రత్యామ్నాయం కాకూడదు. నీ పరిశీలను, వివరణ చేసుకోవాలి. నీ అహారాన్ని నీవే నమిలి మ్రింగాలి! నీ బైబిలు అధ్యయనానికి వీటిని వాడుకోవచ్చును గాని బైబిలు అధ్యయనాన్ని మాని వీటిమీద ఆధారపడకూడదు. బైబిలు అధ్యయనం కోసం సహాయపడే గ్రంథాలేవనగా, క్రాస్ రెఫరెన్స్, ఫుట్ నోట్స్‌గల బైబిలు, కన్‌కార్డెన్స్ బైబిలు, మ్యాపులు గల అట్లాసు, బైబిలు ఆచార వ్యవహారాలు గల బైబిలు, భౌగోళిక

చరిత్ర సంబధింత వివరాలుగల బైబిలు, **"బైబిలు సంక్షిప్త వివరణ"** అనే గ్రంథం.

నీకు కంప్యూటర్ ఉంటే నెట్‌లో బోలెడంత సమాచారం లభ్యమగును. నా వెబ్‌సైట్ ఇడియన్ క్రిస్టియన్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ అనే వెబ్‌సైట్‌లో నేను వ్రాసిన పుస్తకాలు అన్నీ ఉంటాయి, అంతే గాక వందలాది వ్యాసాలు ఉన్నాయి.

వెబ్‌సైట్ అన్ని ఉచితమే, అవి దేవుని వాక్యాన్ని నమ్మకంగా వివరిస్తాయి. నెట్‌లో వెదికతే చాలు అన్ని లభ్యమౌతాయి. గుర్తుంచుకొనుము, ఈ వనరులతో నీవు బైబిలు అధ్యయనాన్ని మొదలు పెట్టకూడదు గాని నీవు అధ్యయనం చేసి సంక్షిప్త వివరాలను ఏర్పాటు చేసుకున్నాక మరింత వివరణ, సమాచారం కోసమే వీటిని వాడాలి. మరి కొన్ని ముఖ్యమైన వెబ్‌సైట్లు:

WWW.Bible Study Tools.com
WWW.gty.org by John MacArthur
http://www.soniclight.com/constable/notes.htm by Dr.Tom Constable, a professor at Dallas Theological Seminary

## 7. లోతైన అధ్యయనం

బైబిలు అధ్యయనంలో ఎంతో ఎక్కువగా ఆస్వాదించేది వచనం పద అధ్యయనం, శీర్షిక అధ్యయనం, పాత్ర అధ్యయనం. అయితే, కన్‌కార్డెన్స్ నీ యొద్ద ఉంటే ఈ రకాల అధ్యయనాలను చేయడం తేలికౌతుంది.

**ఎ) పద అధ్యయనం :** కీలక పదం లేదా కఠినమైన లేదా తికమకపెట్టే లేదా ఆసక్తి కలిగించే పదం కనబడితే ఆ పదాన్ని అధ్యయనం చేయడం ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. మొదట సాధారణ సూత్రాలను పాటించి వివరించాలి. (సాధారణ అర్థంతో, సందర్భం, ఉద్దేశాన్ని దృష్టిలో పెట్టుకొని, దీనిని జాగ్రత్తగా క్షుణ్ణంగా చేయాలి. మిగతా వాటివలె, నీవు ఆఖరున పొందే ఫలం నీవు చేసిన కృషిని బట్టి ఉంటుంది.

సంపూర్ణమైన అధ్యయనం చేయుటకు ఈ మెట్టును దాటి వెళ్లాల్సి ఉంటుంది. ఎంతగా అధ్యయనం చేయగలవో, నీవు వాడే పరికరాల మీద ఆధారపడి ఉంటుంది. స్ట్రాంగ్స్ లేదా యంగ్స్ కన్‌కార్డెన్స్ బైబిలు ఉంటే పదానికి సంబంధించిన వివరాలు, దాని మూలాలకు సంబంధించిన వివరాలు పొందగలవు. 'వైన్స్ ఎక్సపోసిటరీ డిక్షనరీ ఆఫ్ న్యూ టెస్టమెంట్ వర్డ్స్' అనే గ్రంథం కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కొన్ని వ్యాఖ్యానాలు కూడా పద వివరణను ఎంతో చక్కగా చేస్తాయి (జాన్ మ్యాక్ ఆర్థర్), వ్యాఖ్యానాలు వాడడం ఒక ఊత కర్రలా మారే అవకాశం ఉంది బైబిలు అధ్యయనానికి ప్రత్యామ్నయంగా మారగలదు. వాటి మీద అధికంగా ఆధారపడకుము.

నీ యొద్ద మంచి కన్‌కార్డెన్స్ ఉంటే నీకు హెబ్రీ లేదా గ్రీకు భాషలు రావలసిన అవసరం లేదు. బైబిలు వాడబడిన ప్రతి పదాన్ని కూలంకుశంగా నీవు తెలుసుకోవచ్చును. మొట్ట మొదటి సారి పదం ఏ అర్థంలో వాడబడిందో చూస్తే మిగతా చోట్ల ఆ పదం వాడిన తీరును మనం అర్థం చేసుకోవచ్చును.

1. పద అధ్యయనం చేసేటప్పుడు చేయవలసిన మొదటి పని – నీవు అధ్యయనం చేస్తున్న పదం ఏఏ చోట్ల బైబిలులో వాడబడిందో వాటి **రెఫరెన్స్‌లకు వ్రాసుకోవాలి.** ఉదా : యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు (కీర్తన 1:2).

దివారాత్రులు ద్యానించడం అంటె ఏమిటి? 'ధ్యానించడం' అనే పదాన్ని కన్‌కార్డెన్స్ వెదికితే 14 సార్లు కనబడుతుంది. ఆది 24:63, యెహో. 1:8, కీర్తనలు 1:2, 63:6, 77:12, 119:15, 23, 48, 78, 148, 143:5, యెష 33:18, లూకా 21:14, 1 తిమో 4:15.

**2. సారాంశాన్ని వ్రాయుము** – ప్రతి వచనంలో ఆ పదం ఏ అర్థంతో వాడబడిందో వ్రాయుము. సందర్భాన్ని ఎల్లప్పుడు గుర్తుపెట్టుకోవాలి. ఆది 24:63 – తన భార్యను కలుసుకోకముందు ఇస్సాకు పొలములో ప్రార్థించుటకు వెళ్లెను.

యోహా 1:8 : దివారాత్రములు దానిని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్థిల్లచేసికొని చక్కగా ప్రవర్తించెదవు.

కీర్తన 1:2 – యెహోవా ధర్మ శాస్త్రము నందు ఆనందించి దివారాత్రములు దానిని ధ్యానించుము.

కీర్తన 63:4 – రాత్రిజాములయందు నిన్ను ధ్యానించినప్పుడు.

కీర్తన 77:12 – నీ కార్యములను నేను ధ్యానించుకొందును.

కీర్తన 119:15 – నీ ఆజ్ఞాలను నేను ధ్యానించెదను.

కీర్తన 119:23 – నీ కడ్డలను ధ్యానించెదను.

కీర్తన 119:48 – నీ ఆజ్ఞనలను, కట్టడలను ధ్యానించెదను

కీర్తన 119:78 – నీ విచ్చిన వాక్యమును నేను ధ్యానించనప్పుడు.

కీర్తన 143:5 – నీ క్రియలన్నింటిని ధ్యానించినప్పుడు యెషయా 33:18 నీ హృదయము భయంకరమైన వాటిని బట్టి ధ్యానించును

లూకా 21:14 – మీ మనస్సులో నిశ్చయించుకొనుడి.

1 తిమో 4:15 – ....వీటిని మనస్కరించుము వీటియందే సాధకము చేసికొనుము.

3. వచనాలను గ్రూపుగా చేయుము – నీ పదానికి సంబంధించిన శీర్షికగా వాడబడుటకు వచనాలను గ్రూపులుగా మార్చుము. ఆఖరుగా సారాంశాన్ని వ్రాయుము.

ధ్యానించుట – సాధారణంగా:

ఆది 24:63 – తన భార్యను కలుసుకోక ముందు ఇస్సాకు పొలంలో ధ్యానించెను.

లూకా 21:14 – జవాబివ్వక ముందు మనస్సులో

నిశ్చయించుకొనుము.

దేవుని లిఖిత వాక్యం పై ధ్యానించుము:

యెహోషువ 1:8 – బైబిలును దివారాత్రములు
ధ్యానించునట్లయితే అన్ని విషయాలలో వర్ధిలెదవు.

కీర్తన 1:2 – యెహోవా ధర్మశాస్త్రము నందు ఆనందించుచు, దాని
ధ్యానించుము.

కీర్తన 63:6 – రాత్రివేళ మెల్కొనినప్పుడు దేవుని ధ్యానించుము

కీర్తన 77:12 – దేవుని కార్యాలను ధ్యానించుము

కీర్తన 119:15 – దేవుని సూత్రాలను ధ్యానించు, గౌరవించుము

కీర్తన 119:23 – దేవుని శాసనాల మీద ధ్యానించుము.

కీర్తన 119:48 – దేవుని ఆజ్ఞలను ప్రేమించి ధ్యానించుము.

కీర్తన 119:78 – దేవుని కట్టడల మీద దృష్టిని నిలుపుము, స్వీయ
గర్వంమీదకాదు

కీర్తనలు 119:148 దేవుని వాక్కును రాత్రివేళ ధ్యానించుము.

కీర్తనలు 143:5 – దేవుని కార్యాలన్నింటి – దేవుని కార్యాన్నింటిని
జ్ఞాపకం చేసుకొని, ఆలోచించుము.

యెషయా 33:18 – భయం, ఉగ్రత మీద ధ్యానించుము.

లూకా 21:14 – జవాబివ్వకముందు ధ్యానించుము.

1తిమో 4:15 – పౌలు వ్రాసిన దాని మీద ధ్యానించుము, వాటిని
సంపూర్ణంగా అనుసరించే విధంగా

**దేవుని కార్యాల మీద ధ్యానించుము**

కీర్తనలు 77:12 - దేవుని కార్యాలమీద ధ్యానించుము

కీర్తన 143:5 - దేవుని కార్యాలన్నింటిని జ్ఞాపకం చేసుకొనుము, ధ్యానించుము.

**దేవుని మీదే ద్యానించుము**

కీర్తనలు 63:6- రాత్రివేళ మేల్కోనుము, దేవుని మీద ద్యానించుము.

**దేవుని మరియు ఆయన వాక్యాన్ని ద్యానించుట వలన కలిగే ప్రయోజనాలు**

యెహోషువ 1:8- దైవభక్తితో జీవించ గలము మరియు దేవుని వాక్యానికి విధేయత చూపగలం.

1 తిమోతి 4:15 - క్రీస్తులా మారుట చూసి ఇతరులు ప్రభావితం కాగలరు.

**భక్తిహీనమైన కార్యాలమీద ధ్యానించడం**

యెషయా 33:18 - భయము మరియు ఉగ్రవాదం మీద ద్యానించుట.

4. నీవు ఇప్పటి వరకు నేర్చుకున్న దానినుండి నీవు అధ్యయనం చేస్తున్న పదాన్ని నిర్వచించుము. సహాయం కోసం నిఘంటువును లేదా ఇతర వనరులను వాడుకోవచ్చును. ధ్యానించుట అనగా ఆలోచించుట, మననం చేయుట, ఒకదాని మీద మనస్సును లగ్నంచేయుట, జాగ్రత్తగా పరిశీలించుట.

**5. సారాంశాన్ని వ్రాయుము** - వాక్యాన్ని లేదా పదాన్ని నిర్వచించుము. ఉదా: బైబిలు వాక్యాన్ని ద్యానించడం అంటే లోతుగా ఆలోచించుట, ఒక దాని మీద మనస్సును నిలుపుట. జీవితంలో జరిగే వాటినిబట్టి సాధారణ ఆలోచన కావొచ్చును (ఆది 24:63). లేదా భక్తిహీనమైన ఆలోచనలు భయము మరియు ఉగ్రత కావొచ్చును (యెష. 33:18). గాని ధ్యానించడం అంటే సాధారణంగా దేవుని

వాక్యాన్ని ధ్యానించడం (యెహోషువ 1:8, కీర్త 1:2, 119:15, 23,48, 78, 148, 1 తిమో 4:15) మరియు దేవుని కార్యాలు (కీర్తన 77:12; 143:5). ధ్యానించినప్పుడు దేవుని వాక్యానికి విధేయత చూపగల్గుతాము, దైవభక్తిలో జీవించగల్గుతాము (యెహో 1:8, 1 తిమో 4:15).

ఇలాంటి అధ్యయన ఫలితాలను నీ స్వంత అధ్యయనానికి నీవు ఆలోచిస్తూ, ప్రార్థిస్తుండగా వాడుకోవచ్చును. దేవుని వాక్యాన్ని ధ్యానించడం నేర్చుకొనుచుండగా నీ జీవితానికి దానిని అన్వయించుకోగలవు. లేదా బైబిలు అధ్యయనానికి వాడుకోవచ్చును లేదా ధ్యానించడం మీద సందేశాన్ని వాడుకోవచ్చును. ఈ విషయం మీద దేవుని వాక్యంలో ఎంతో మంచి సమాచారం అందుబాటులోవుంది. దానిని కనుగొనుటకు, అధ్యయనం చేయుటకు, భద్రపరచుటకు అన్వయించుకొనుటకు ఇది మంచి విధానం.

**అభ్యాసము :** కీర్తన 1 లో “భక్తిహీనులు” అనే పదం నాలుగుసార్లు వాడబడింది. 1,4,5,6 వచనాలలో. ఈ విషయాన్ని అర్థం చేసుకొనుట చాలా ప్రాముఖ్యమైన విషయం. ఈ క్రింది వచనాలలో కూడా ఈ పదం వాడబడింది. యోబు 16:11, కీర్తన 3:7, 18:4, 73:12, సామెతలు 16:27, 19:28, రోమా 4:5, 5:6, 1 తిమోతి 1:9, 1 పేతురు 4:18, కీర్తన 1:5, 6 వచనాలలో ‘దుష్టుడు’ అనే మాటను వర్ణించుటకు భిన్నమైన పదాలు వాడారు. భక్తిహీనులు అనే పదాన్ని అర్థం చేసుకొనుటకు ఇది సహాయపడుతుంది.

పైన పేర్కొనబడిన ప్రతి వచనంలో ఈ పదం ఏ విధంగా వాడబడిందో మొదట చూడుము, తరువాత దానిని నిర్వచించి, అలాంటి పదాలను గ్రూపుగా చేర్చుము. తరువాత సారాంశాన్ని వ్రాయుము. బైబిలు అధ్యయనంలో ఇది ఒక చక్కటి అధ్యయనం, ఒక సందేశంగా దానిని వాడుకోవచ్చును.

**బి. శీర్షిక అధ్యయనం :** పద అధ్యయనం లాగే ఉంటుంది గాని మరిన్ని విషయాలు ఇందులో ఇమిడి ఉంటాయి. ఒక పదం కావొచ్చును లేదా అనేక పదాలు కావొచ్చును ఏది అయినను అదే మెట్టును వాడాల్సి ఉంటుంది.

1. మొదటి ఆ పదానికి సంబంధించిన అన్ని బైబిలు రెఫరెన్స్‌లను వ్రాసి పట్టుకొనుము. ఉదా: దేవుని గొప్పతనాన్ని గూర్చి అధ్యయనం చేయాలనుకుంటే దేవుని సార్వభౌమత్వాన్ని కూడా పరిగణలోకి తీసుకోవచ్చును. దేవుడు నియంత్రిస్తున్నాడు, దేవుడు సృష్టికర్త అనే విషయాలను కూడా అధ్యయనానికి తీసుకోవచ్చును. ఆయన ప్రజల పట్ల ప్రేమ, శ్రద్ధ మున్నగు అంశాలను కూడా చేర్చుకోవచ్చును. ఈ విషయంలో శీర్షిక పట్టిక నీకు అవసరం పడుతుంది. థామ్సన్ బైబిలు, స్ట్రాంగ్స్ కన్‌కార్డెన్స్, నేవ్స్ టాపికల్ ఇండెక్స్ ఇందుకు ఎంతగానో ఉపయోగపడతాయి.

2. తరువాత, నీవు అధ్యయనం చేస్తున్న శీర్షిక గురించి నీ లేఖన భాగం ఏమి చెబుతుందో సారాంశంగా వ్రాయుము.

3. అలాంటి అర్థాన్నిచ్చే పదాలను ఒక గ్రూపుగా వ్రాయుము.

4. నీవు ఏ శీర్షికను ఎంచుకున్నావో దానిని తేలికగా అర్థం చేసుకోగల్గుటకు ఆ పదాన్ని నిర్వచించుము.

5. చివరిగా, నీవు నేర్చుకున్న విషయాలను సారాంశంగా వ్రాయుము.

**అభ్యాసము** : గలతీ పత్రికలో విశ్వాసం గురించిన శీర్షిక మీద అధ్యయనం చేయుటకు ప్రయత్నించుము. ఎందుకనగా, విషయాన్ని పంచుకొనుటకు పౌలు ఎంతో నొక్కి చెబుతున్నాడు. మొట్టమొదటిగా, విశ్వాసం గురించి ప్రస్తావించిన వచనాలనన్నింటిని పట్టికగా పేర్కొనుము : 1:23, 2:7, 16,20,3:2, 5,6,7,8,9,11,14,22,23,24,25,26, 5:5, 6, 22, 6:10. ప్రతి రెఫరెన్స్, గ్రూపు వచనాలను వాడుతూ సారాంశాన్ని వ్రాయుము. విశ్వాసాన్ని నిర్వంచించుము. గలతీ పత్రికలో విశ్వాసం అంటే ఏమిటి? సారాంశ ప్రకటనను వ్రాయుము.

**సి. పాత్రల అధ్యయనం :** శీర్షిక అధ్యయనం చేసినట్లే పాత్ర అధ్యయనం కూడా చేయాలి అయితే ఇక్కడ ఒక ఆలోచనను గురించి గాక వ్యక్తిని గురించి. నా బైబిలు అధ్యయనంలో నాకు ఇష్టమైన రకం ఇది ఎందుకంటే, ఇతరుల జీవితాలను అధ్యయనం చేసినప్పుడు మనం ఎంతో నేర్చుకుంటాం. అంతేగాక బైబిలు అధ్యయనంలో లేదా సందేశాలలో బోధించుటకు తేలిక అవుతుంది.

1. ఆ వ్యక్తిని గురించి అన్ని రెఫరెన్స్‌లను ఒక చోట వ్రాసిపెట్టుకొనుము. బైబిలు కనకార్డెన్స్‌లో ఆ వ్యక్తి పేరును, అర్థాన్ని చూడుము.

2. తరువాత, నీవు ఏ వ్యక్తిని గురించి,అధ్యయనం చేస్తున్నవో ఆ వ్యక్తికి సంబంధించిన విషయాలన్నింటి ని సేకరించి సారాంశంగా వ్రాయుము.

3. తరువాత, ఆ వ్యక్తిని గురించి చెప్పే వచనాలను ఒక గ్రూపుగా వ్రాయుము. వాటన్నింటిని కాలాను క్రమంగా వ్రాయుము.

4. తరువాత నీవు అధ్యయనం చేస్తున్న వ్యక్తిని వర్ణించుము, అతడెలాంటివాడో, ఆసక్తిని రేకెత్తించే విధంగా వివరించుము.

5. చివరిగా, సారాంశాన్ని వ్రాయుము.

**అభ్యాసము –** అభ్యాసం కోసం మార్కు గ్రంథాన్ని చూద్దాం. అతడు ప్రముఖుడే గాని తరచుగా నిర్లక్ష్యానికి గురైయ్యాడు. అతని పేరు బైబిలులో ఎక్కడెక్కడ పేర్కొనబడిందో ఆ రెఫరెన్స్‌లను వ్రాయుము. అ.కా. 12:12, 25, 15:37, 39, కొలో. 4:10, 2 తిమో. 4:11, ఫిలేమో 24, 1 పేతురు 5:13.

ఈ రెఫరెన్స్‌లలో అతని గూర్చి ఏమి వ్రాయబడిందో మొదట సేకరించుము. తరువాత సంఘటనలన్నింటిని కాలాను క్రమంగా వ్రాయుము. తరువాత సారాంశాన్ని వ్రాయుము. అప్పుడు ఇది చక్కటి బైబిలు అధ్యయనం అవుతుంది. బైబిలు అధ్యయన కార్యక్రమంలో, సందేశాలను వాడుకోవచ్చును.

ఇంతవరకు మనం మొదటి మెట్టు పరిశీలన, రెండవ మెట్టు వివరణ వరకు చూశాం. వివరించేటప్పుడు కూడా మనం పరిశీలిస్తునే ఉన్నామనే విషయాన్ని గుర్తు చేసుకొనుము. ఈ ప్రక్రియ అంతటిలో ప్రశ్నలను వ్రాసుకుంటూనే ఉండాలి. అధ్యయనం చేసేటప్పుడు కూడా పరిశీలనను కొనసాగిస్తూనే ఉంటాం. నీవు వ్రాసి పెట్టుకున్న సంక్షిప్త వివరణను మెరుగుపరచుకుంటూనే ఉండుము. అలాగే నీవు అన్వయించేటప్పుడు కూడా నూతన ప్రశ్నలు తలెత్తుతూనే ఉంటాయి గనుక వివరణ ప్రక్రియ కూడా కొనసాగుతూనే ఉంటుంది. బైబిలు **మనకోసం** వ్రాయబడిందేనని **మనకు** వ్రాయబడలేదు అనే విషయాన్ని మరచిపోకూడదు. వేలాది సంవత్సరాల క్రితం భిన్న సంస్కృతి, కాలంలో అది వ్రాయబడింది. కాబట్టి దానిని అర్థం చేసుకోవాలంటే, మొదటి శ్రోతలు ఏ భావనతో అర్థం చేసుకున్నారో ఎరిగి వివరించాలి. అది వారికి వ్రాయబడింది, కాబట్టి వారికి అది ఏ అర్థాన్నిస్తుందో కనుక్కోవాలి. అలా చేశాకే మనకు అన్వయించుకోవాలి. దీనిని సరిగ్గా అర్థం చేసుకోకపోతే అన్వయం సరిగ్గా ఉండదు.

ఒక పాత పుస్తకంలో పాత ఉత్తరం ఒకటి నీకు కొరికితే, అది ఎవరు, ఎవరికి, ఎప్పుడు వ్రాయబడిందో తెలుసుకోవల్సిన అవసరం ఉంది (సంస్కృతి) నేపథ్యం) 600 సంవత్సరాల క్రితం, చైనాలోని ఒక చిన్నపాపకు వ్రాయబడితే లేదా గత ఏడాది ఆస్ట్రేలియాలో వ్రాయబడితే ఎంతో తేడాను కలిగిస్తుంది. దానికి దీనికి ఎంతో తేడా ఉంటుంది. కాబట్టి అన్వయం కూడా భిన్నంగా ఉంటుంది.

# మూడవ మెట్టు : అన్వయము

బైబిలు అధ్యయనంలో అన్వయం ఆఖరు మెట్టు. దేవుని వాక్యం అనే జీవాహారాన్ని నమిలిన తరువాత (పరిశీలన) జీర్ణంచేసుకున్నాక (వివరణ) తరువాత దానిని శరీరంలోని వివిధ భాగాలకు పంపించబడుతుంది. విటమినులు, లవణాలు, ఖనిజాలు కండరాలకు, ఇతర ఎముకలకు చేరుతాయి. అంతేగాక మరే ఇతర అవయవాలకు అవసరమున్న ఆ అవయవాలకు చేరుకునే వ్యవస్థ మన శరీరంలో ఉంది. అలాగే దేవుని వాక్యం కూడాను. దేవుని వాక్యాన్ని అధ్యయనం చేయుటలో ఉద్దేశమేమనగా మన జీవితంలో ఏఏ విషయాలలో అవసరముందో వాటికి దేవుని సత్యాలను అన్వయించుకొనుట.

ఆహారాన్ని జీర్ణంచేయుట, అన్వయించుట అలాగే బైబిలు సత్యాన్ని వాడుకొనుట క్రమంగా, నిరంతరం కొనసాగే ప్రక్రియ. నీవు భుజించిన ఆహారం ఎంతగా నీకు ఉపయోగపడుతుందో అది నీవు దానిని ఎంత బాగా నములుతున్నావో ఏ విధంగా జీర్ణించుకుంటావో దానిమీద ఆధారపడి ఉంటుంది. నమలకుండానే మ్రింగేసి అది నీ ఆరోగ్యానికి ఉపయోగపడాలని కోరుకోకూడదు. దురదృష్టవశాత్తు అనేకులు ఆ విధంగా చేస్తుంటారు బైబిలు అధ్యయనం విషయాలలో కూడాను ఒక లేఖన భాగాన్ని చదివి వెంటనే అన్వయించుకోవాలనుకుంటారు. వారు పరిశీలన, వివరణ అనే మెట్లను ఎక్కలేరు గనుక వారికి ఆ వాక్యం వలన ప్రయోజనం ఉండదు. మ్రింగిన తరువాత ఏమి జరిగినా అది నీ చేతిలో ఉండదు. నీ శరీరం దానిని వాడుకుంటుంది. అలాగే బైబిలు అధ్యయనంలో పరిశీలన, వివరణ మెట్లను ఎక్కకుండా అన్వయించుకుంటే కూడా నీ చేతిలో ఉండదు. కేవలం దేవుని ఆత్మ ద్వారానే వాక్యం నీలో పని చేయగలదు. దేవుడు మనకు ఏమి బోధిస్తున్నాడో దానికి లోబడుటకు మనం సిద్ధపడి ఉండాలి.

ఆ విధంగా అన్వయం చాలా చాలా ప్రాముఖ్యమైనది. పరిశీలన, వివరణల ఫలమే అన్వయం. దీనినుండే అధ్యాత్మిక ఆరోగ్యం మరియు బలం – భుజించుటలోని లక్ష్యం కూడా అదే గదా! అన్వయం ప్రజలకు జవాబిస్తుంది "నేనెలా స్పందించగలను?" "నేను నేర్చుకున్న దానిని ఏమిచేయగలను" బైబిలు అధ్యయనంలో పరిశీలన, వివరణ కాలంలో, నీవు దేవుని వాక్యాన్ని అధ్యయనం చేస్తావు. అన్వయం సమయంలో దేవుని వాక్యం నిన్ను అధ్యయనం చేస్తుంది! అన్వయ ప్రక్రియలో మనం సూత్రాల కోసం, సూచనలకోసం, ఆజ్ఞలకోసం చూస్తాం. ఇవి మన ప్రవర్తనపై ప్రభావం చూపి యేసు వలె మారుటకు దోహదం చేస్తాయి.

నీకు బాగా లేనప్పుడు డాక్టర్ దగ్గరకు వేళ్తే ఏమి జరుగుతుందో ఆలోచించుము. ఏమి పరిశీలించకుండా, పరీక్షించకుండా మందులు వ్రాసిస్తే, నీకేమనిపిస్తుంది? సంతృప్తిగా ఉంటుందా? ఎలాంటి రోగ నిర్ధారణ పరీక్షలు చేయకుండానే ఊహజనిత రోగ నిర్ధారణ చేసి మందులు ఇచ్చాడు అనుకుంటాం. అలాగే ఒక్కసారి లేఖన భాగాన్ని చదివి, అది మనకు ఏమిచేబుతుందో గ్రహించడం కష్టం, అది ఊహాజనితంగానే ఉంటుంది.

అలగే డాక్టర్ పరీక్షలు చేసి, నిర్ధారణకు రాకుండా, చికిత్స మొదలు పెట్టకుండ ఉన్నా అదితప్పే. డాక్టర్ దగ్గరకు వెళ్లడంలో ఉద్దేశం ఆరోగ్యాన్ని మెరుగుపరచుకొనుటకే గదా! బైబిలు అధ్యయనం యొక్క ఉద్దేశం కూడా మన జీవితంలో మెరుగుదల కల్పించుట కోసమే. బైబిలును గురించి సత్యాలను నేర్చుకుని, జీవితానికి అన్వయించుకోలేకపోతే దానివలన ప్రయోజనం ఏమి ఉండదు. మనం పరిశీలించాలి, వివరించాలి తరువాత అన్వయించుకోవాలి.

## 1. మంచి అన్వయాలను అభివృద్ధి చేసుకొనుట

ఒక లేఖన భాగానికి ఎప్పుడు ఒకే ఒక వివరణ ఉంటుంది. గ్రంథకర్త మొదటి గ్రహీతలకు ఏమి చెప్పాడు అన్నది ముఖ్యం. ఒక వ్యక్తికి ఒక విధంగా, ఇంకోవ్యక్తికి ఇంకో విధంగా వివరణ ఉండదు. తన పాఠకులకు రచయిత ఏమి చెప్పాలనుకున్నాడో అది ముఖ్యం. అందుకే రచయిత ముఖ్య తలంపును తెలుసుకోవడం ముఖ్యం. అయితే అనేక అన్వయాలు ఉంటాయి.

ఉదా: దేవుడు సార్వభౌముడై సమస్తాన్ని తన నియంత్రణలో ఉంచుకొన్నాడు అనే వివరణ చూద్దాం. ఇది ఒకే ఒక వివరణ. అయితే అన్వయం వివిధ వ్యక్తులు భిన్నంగా ఉండవచ్చును. ఒక వ్యక్తికి ఆదరణ కలుగవచ్చును, ఎందుకంటే తాను ఎదుర్కొంటున్న స్థితిగతులు దేవుని నియంత్రణలో ఉన్నాయి గనుక. మరొకరికి, వారు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల విషయాలలో వారు దేవునియందు నమ్మకం ఉంచవచ్చుననుకుంటారు. వృద్ధాప్యంలో ఏలాగుంటుందో అని చింతించే వ్యక్తికి ఆ మాట సమాధానాన్ని కలిగించవచ్చును. మన పిల్లలు దేవుని కాపుదల క్రింద ఉన్నారనే బరోసా తల్లిదండ్రులకు కలుగుతుంది. హింసలను ఎదుర్కొంటున్న సంఘానికి బలాన్ని చేకూర్చగలదు. ఒకేఒక వివరణ గాని అన్వయవాలు ఎన్నో చూశారా! అందుకే సరైన, కచ్చితమైన వివరణ చాలా ముఖ్యం ఆ తరువాతే అన్వయం.

కచ్చితమైన అన్వయం ఉండాలంటే, నీ వివరణ నమ్మకమైనదిగా ఉండాలి. దానిని రుద్దకూడదు, కల్పించకూడదు. నీ వివరణ, అన్వయం ఒకే లేఖన భాగానికి చెందినదై ఉండాలి. రచయిత ఉద్దేశానికి నీ వివరణ సర్వసమ్మతమైనదై ఉండాలి. అంతేగాక మిగతా బైబిలు భావనతో ఏకీభవించేదై ఉండాలి. బైబిలు పరస్పర విరుద్ధంగా మాట్లాడదు.

ఆఖరుగా, అది నిర్ధిష్టమైనదిగాను, కాలమానానికి తగినదై ఉండాలి.

“మంచి వ్యక్తిగా ఉండు? అనే సాధారణంగా చేప్పేదై ఉండకూడదు. మంచి వ్యక్తిగా ఉండుట అంటే ఏమిటి? “నా తోటివారు అసహనంతో వున్నప్పుడు కూడా సహనంతో వ్యవహరించడం మంచితనం” అనే విధంగా వివరించాలి.

బైబిలు అధ్యయనం చేసిన ప్రతిసారి మనం ప్రార్థించాలన్నది ఇందుకే. ప్రార్థనా దృక్పథాన్ని ఎప్పుడు కలిగి వుండాలి. మన వివరణలో అంతర్‌దృష్టిని ఇవ్వడంతో పాటు, అర్థాన్ని, అన్వయంలో వివేకాన్ని ఆయన ఆత్మ ద్వారా కల్గిస్తాడు. జ్ఞానము కోసం దేవుని అడుగుము – ఆయన ఇస్తానని వాగ్దనం చేశాడు (యాకోబు 1:5, యోహా. 14:26). నీతో మాట్లాడుచుండగా ఆయన ఆత్మ చెప్పువాటిని వినుటకు నేర్చుకొనుము.

వ్యవసాయ దారునిగా ఉండుటలోని ప్రయోజనాన్ని పొందడం ముఖ్యమైనది. అందరి కంటే ముందుగా తన కష్టం యొక్క ఫలాన్ని అనుభవించడం. బైబిలు అధ్యయనం చేయువారి విషయంలో కూడా ఇది నిజం (2 తిమో. 2:6). లేఖన భాగం ద్వారా దేవుడు నీతో ఏమి చెబుతున్నాడో వినుము. ఇది అన్వయం. నీవు లేఖన భాగాన్ని ఇతరులకు బోధిస్తున్నా లేదా ప్రకటిస్తూ ఉన్నా, ఆరంభించుటకు ఇది చక్కటి అన్వయము. దేవుడు దానిని నీకు వాస్తవంగా చేస్తూ ఉంటే, ఇతరులకు కూడా ఆయన వాస్తవం చేస్తాడు.

**అభ్యాసం :** కీర్తన 1లో నీ స్వంత జీవితానికి అన్వయించుకునే ఏ విషయములను దేవుడు నీకు చూపిస్తున్నాడు?

మార్కు 5:1–13 అధ్యయనం చేశావా? వ్యక్తిగతంగా, ఏ భాగం నీ వ్యక్తిగత జీవితానికి సరిగ్గా సరిపోతుంది! నీకు ఏది అన్వయించదగినదో ఆయన ఆత్మ ఏమి చెబుతున్నాడు!

## 2. అన్వయపు రకాలు

ఆచరణీయమైన అన్వయం చేసుకోవాలంటే మేధోమథనం జరగాలి. సాధ్యమైనంత సమాచారాన్ని సేకరించాలి. దేన్ని కూడా పనికిరాదని తీసిపారేయకూడదు, అంతేగాక అతి సూక్ష్మ వివరణను వెదకకూడదు. నీకు తోచినదంతా వ్రాసి పెట్టుకొనుము. ఆరంభంలో, పరిశీలనలో ఆరంభించి, ప్రతి ప్రశ్నకు జవాబుకోసం వెదకకుండా వ్రాసి పెట్టుకొనుము. తరువాత ఈ లేఖన భాగం నీకు ఏ విధంగా అన్వయించబడుతుందో వ్రాసి పెట్టుకొనుము తరువాత పనికిరాని వాటిని ఏరిపారేయ వచ్చును.

అన్వయంలో వేటిని చూడాలో నీకు ఒక ఆలోచన అందించుటకు, నీకు నీవే ఈ ప్రశ్నలను వేసికొనుము. ప్రతి లేఖన భాగంలో ఏదో ఒకటి దొరకాలి తప్పనిసరిగా అవి వెదుకుము. ఎందుకంటే అన్ని భాగాలలో అన్వయపు విషయాలు ఉండవు.

విధేయత చూపుటకు **ఆజ్ఞ** ఏదైనా ఉందా? ఉంటే, ఏమిటిది, నేడు అది నా జీవితానికి ఏ విధంగా అన్వయించబడుతుంది?

అనుసరించుటకు **మాదిరి** ఏదైనా ఉందా? ఉంటే, ఏమిటిది, నేడు అది నా జీవితానికి ఏ విధంగా అన్వయించబడుతుంది?

విని అనుకరించుటకు **సవాలు** ఏదైనా ఉందా? ఉంటే, ఏమిటిది, నేడు అది నా జీవితానికి ఏ విధంగా అన్వయించబడుతుంది?

వదులుకోవాలసిన **పాపం** ఏదైనా ఉందా ?ఉంటే, ఏమిటిది, నేడు అది నా జీవితానికి ఏ విధంగా అన్వయించబడుతుంది?

నేర్చుకోవలసిన **బోధ** ఏదైనా ఉందా ?ఉంటే, ఏమిటిది, నేడు అది నా జీవితానికి ఏ విధంగా అన్వయించబడుతుంది?

తీసుకోవలసిన **చర్య** ఏదైనా ఉందా? ఉంటే, ఏమిటిది, నేడు అది నా జీవితానికి ఏ విధంగా అన్వయించబడుతుంది?

ప్రార్థించాల్సిన **అంశం** ఏదైనా ఉందా? ఉంటే, ఏమిటిది, నేడు అది నా జీవితానికి ఏ విధంగా అన్వయించబడుతుంది?

పొందుకోవలసిన **వాగ్దానం** ఏదైనా ఉందా ? ఉంటే, ఏమిటిది, నేడు అది నా జీవితానికి ఏ విధంగా అన్వయించబడుతుంది?

**అభ్యాసం:** కీర్తన 1 జాగ్రత్తగా అధ్యయనం చేసి పైన పేర్కొన ప్రశ్నలలో ఏది అన్వయానికి సరిపోతుందో చూడుము. ఈ లేఖన భాగం నుండి అన్వయ విషయాలను వ్రాయుము. ఆలాగే మార్కు 5:1–13 విషయంలో కూడా చేయుము.

## 3. విధేయత చూపుటకే నేర్చుకొనుట

క్రైస్తవులు ఎదుర్కొంటున్న ఒక సమస్య ఏమిటంటే దేవుని గురించిన ఎంతో జ్ఞానం వారికుంటుంది గాని ఆలోచనతో కూడిన అనుభవం ఉండదు. బైబిలు అధ్యయనం యొక్క లక్ష్యం విధేయత. మంచి విద్యార్థి ఎవరనగా, బైబిలు అధ్యయనం ద్వారా నేర్చుకున్న సూత్రాలను అనుదిన జీవితంలో క్రమంగా అన్వయించుకునేవాడు. బైబిలు సత్యాలను మనం క్రమంగా అన్వయించుకోలేకపోతే, దేవుడు అంతర్ జ్ఞానాన్ని ఇవ్వడం మానేస్తాడు. విధేయత చూపని వానికి ఆయన ఎందుకు బోధిస్తాడు? తిరస్కరించే వారికి లోతైన సత్యాలను ఆయన ఎందుకు బయలుపరుస్తాడు?

నీ స్వంత బలాలను, బలహీనతలను నీవు ఎంత భాగా తెలుసుకుంటే, లేఖన భాగం నీతో మాట్లాడే విషయాలకు అంత సున్నితంగా ఉంటావు. అప్పుడు నీవు అధ్యయనం చేస్తుండగా, నీకు నీవే ఈ విధంగా చెప్పుకుంటావు. “అవును,

నాలో ఈ సమస్య ఉందనిపిస్తుంది” అలాగు చేయకపోతే, ఇతరులను దృష్టిలో పెట్టుకొని, వారికోసం అన్వయించిన దగినదని చెబుతూ నీకు నీవు అన్వయించుకోలేకపోతావు. నీ బలం, బలహీనత ఏమిటో నీకు తెలుసా? నీ బైబిలు అధ్యయనం నోట్స్‌లో వాటిని వ్రాసి పెట్టుకుంటూ వెళ్లుము, నీవు అధ్యయనం చేస్తూ ఉండగా, ఇంతకు ముందు పట్టికను వ్రాయకపోతే దయచేసి ఇప్పుడే వ్రాయుము.

నీవు ఇతరులను మార్చుటకు ప్రయత్నం చేసే ముందు దేవుని వాక్యం నిన్ను మార్చేలా చేయుము!

నీవు బైబిలు అధ్యయనం చేసే ముందు ప్రార్థించినట్లుగా, అన్వయం విషయంలో కూడా ప్రార్థించుము. ఆయన వాక్యానికై, ఆయన బయలుపరచిన సత్యాలను ఇంకా నీకు బయలుపరుస్తూనే ఉండమని అడుగుతూ ఉండుము. నీకు చూపించబడిన సత్యాలను గుర్తుపెట్టుకొని అన్వయించుకుంటూ ఉండుము.

**అభ్యాసము :** కీర్త 1 నుండి దేవుడు నీకు బోధిస్తున్న వాటిని వ్రాసిపెట్టుకొనుము. అలాగే మార్కు 5:1-13. విధేయత చూపుటకు నీవు ఏమి చేయాల్సి ఉంది లేదా మానుకోవాల్సి ఉంది?

## 4. వాక్యాన్ని కంఠస్థం చేయుట

వాక్యాన్ని కంఠస్థం చేయుట బైబిలు అన్వయంలో మరో ముఖమైన సంగతి. ఈ కంఠస్థం చేసే పనిని మనమందరం చేయాలి. మన హృదయంలో దేవుని వాక్యాన్ని భద్రపరచుకుంటే, అది మనలను పాపం చేయకుండా కాపాడుతుంది (కీర్తన 119:11). నీవు ఒక వచనాన్ని కంఠస్థం చేస్తున్నావంటే దానిని ధ్యానిస్తున్నావని అర్థం, కీర్తన 1లో దేవుని వాక్యాన్ని దివారాత్రులు

ధ్యానించుట వలన కలిగే ప్రయోజనాలను చూశాం. అవి నీ హృదయంలో ఉన్నప్పుడు, నీకు సహాయపడు నిమిత్తం నీకు అవసరమైనప్పుడు పరిశుద్ధాత్మడు వాటిని నీకు జ్ఞాపకానికి తీసుకొని వస్తాడు – శోధనలో ఉన్నప్పుడు లేక ఇతరులతో నీవు పంచుకోవాలనుకున్నప్పుడు. దేవుడు తన వాక్యాన్ని నీవు తెలుసుకోవాలని కోరుచున్నాడు. ఈ జీవితంలో మనం నేర్చుకున్న దేవుని వాక్యం నిత్యత్వంలో కూడా మనతో ఉండిపోతుంది. నీవు ఈనాడు కంఠస్థం చేసింది నిరంతరం నీలో ఒక భాగమై ఉండిపోతుంది. కాబట్టి నీవు లేఖన భాగాన్ని అధ్యయనం చేస్తుండగా, ఒక వచనం నీతో మాట్లాడుతూ ఉంటే నీవు ఒక కాగితంపై దానిని వ్రాసికొని కంఠస్థం చేయుము. దీనికి కొంత శ్రమ, శ్రద్ధ అవసరం ఉంటుంది కాని దీనివలన నీకు ఎంతో మేలు జరుగుతుంది.

ప్రతి విశ్వాసి కంఠస్థం చేయవలసిన కొన్ని వచనాలు ఇక్కడ ఇస్తున్నాము.

యోహాను 3:16, 15:7, 16:24 ఫిలి. 4:6, ఎఫెసీ 2:8–9, 2 తిమో. 3:16–17

1 యోహాను 1:9, 5:11–12 రోమా 12:1, 1 కొరింథీ 10:13, కీర్తన 119:11, సామెతలు 3:5–6, 2 కొరింథీ 5:17.

**అభ్యాసము :** కీర్తన 1 లేదా మార్కు 5:1–13లో ఏదైన వచనం నీకు బాగా నచ్చిందా? నీవు గుర్తుపెట్టుకోవాలనుకునే ఏదైన ప్రత్యేకమైన సత్యం లేదా వాగ్దానం ఉందా? కంఠస్థం చేయుటకు ఏ వచనం బాగుంటుంది, మంచిది? వాటిని ఒక కాగితంపై వ్రాసుకొని కంఠస్థం చేయుము.

# ముగింపు

ఈ గ్రంథాన్ని ఇంతవరకు చదివారు గనుక బైబిలు అధ్యయనం ద్వారా ఎక్కువ లబ్ధి ఎలాగు పొందాలో నేర్చుకొని ఉన్నారు. అయితే మీరు ఆచరణలో పెట్టకపోతే దానివలన ప్రయోజనమేమి ఉండదు. ఏ నైపుణ్యాన్నైనా నేర్చుకువాలంటే, ఆచరణలో పెట్టాలంటే సమయం పడుతుంది. చిన్నవాడు నడకనేర్చుకునే సమయంలో అనేక మారులు క్రిందపడుతూ లేస్తూ ఉంటాడు. కారు నడుపుటకు నేర్చుకున్నప్పుడు లేదా కంప్యూటర్ నేర్చుకునేటప్పుడు మొదట్లో చాలా కష్టం అనిపిస్తుంది, అలాగు అభ్యాసం చేస్తూ ఉంటే ఓష్ ఇంతేనా అనిపిస్తుంది. బైబిలు అధ్యయనం విషయంలో కూడా ఇది నిజం. తేడా ఏమిటంటే బైబిలు అధ్యయనం ఎంతో అత్యవసరమైనది, ప్రతిఫలాన్నిచ్చేది. ఫలాలు నిత్యం నిలిచేది!

దేవుని వాక్యాన్ని అధ్యయనం చేయనీయకుండా ఆపుటకు సాతాను శత:విధాల ప్రయత్నం చేస్తాడు. ఎందుకంటే నీవు దేవుని వాక్యాన్ని నేర్చుకోవడం అతనికి ఇష్టం ఉండదు. ఎందుకంటే నీ జీవితంలో విజయం సాధించేలా దేవుని వాక్యం నీకు శక్తినిస్తుంది, అంతరాయాలు ఉండవచ్చును, దృష్టిని కేంద్రీకరించక పోవచ్చును, ఇతర విషయాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి రావొచ్చును – ఈలాగు దేవుని వాక్యాన్ని ధ్యానించకుండా అవాంతరాలు కలుగవచ్చును. వీటన్నింటిని బట్టి చూస్తే నీకు నీవు అధ్యాత్మికంగా పోషించుకొనుటకు బైబిలు అధ్యయనం

ఎంత అవశ్యకమో చూపిస్తుంది నీ శరీరం సరిగ్గా పనిచేయాలంటే సరైన పోషణ అవసరం  అదే మాదిరి  నీ ఆధ్యాత్మిక  ఆరోగ్యం కోసం దేవుని వాక్యంకూడా అంతే అవసరం (1 కొరింథీ 3:1–13; 1 పేతురు 2:2–3).

***1పేతురు 2:2–3–"క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై నిర్మలమైన వాక్యమను పాలవలన రక్షణ విషయంలో ఎదుగునిమిత్తము ఆ పాలను అపేక్షించుడి."***

నీవు ఈ గ్రంథాన్ని ముగించావని గమనించుము.  నీవు బైబిలు అధ్యయనం ద్వారా నేర్చుకున్న విషయాలను సందేశ రూపకంలో ఏ విధంగా వాడవచ్చునో తెలుసుకొనుటకు **'దేవుని వాక్యాన్ని ఏ విధంగా ప్రకటించాలి"** అనే జెర్రీస్మోయర్ గ్రంథాన్ని వాడుకోవచ్చును.